ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 273 పేజీలు : 10+4 వెల : 6.50

దశాబ్దాలుగా జరగని పనులు 9 యేళ్లలో చేశాం: ప్రధాని

అయోధ్యలో రాముడికి బంగారు సింహాసనం

5లో

# రాష్ట్రంలో ధరణి తీసేస్తే దళారుల రాజ్యమే



సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్



బుధవారం ఇల్లెందు ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు

## కాంగ్రెస్‌ను గెలిపించి కష్టాల్లో పడొద్దు

## 2 వేల కోట్ల నిధులతో గ్రామాల అభివృద్ధి

### వచ్చే మార్చి నుంచి రేషన్ కార్డుదారులకు రూ. 5 లక్షల బీమా

### సత్తుపల్లి, ఇల్లెందు ప్రజా ఆశీర్వాద సభల్లో సిఎం కెసిఆర్

**సత్తుపల్లి / ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని రద్దుచేస్తామని రాహుల్‌గాంధీ కూడా మాట్లాడుతున్నారని ధరణి లేకపోతే రాష్ట్ర రైతాంగం మళ్లీ దళారుల చేతుల్లో బలికావాల్సి ఒదేనని సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ≫2

# బిఆర్ఎస్ కాలం చెల్లు



కల్వకుర్తి విజయభేరి సభలో రాహుల్

## దొరల తెలంగాణ కాదు, ప్రజల తెలంగాణ తెస్తాం

## 'ధరణి'తో లాభం కెసిఆర్ కుటుంబానికే

## మోడీ, కెసిఆర్ ఒక్కటే.. వారికి ఎంఐఎం తోడు

## కాంగ్రెస్ రాగానే ఒబిసి గణన చేపడతాం

### కల్వకుర్తి, జడ్చర్ల విజయభేరి సభల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

**మహబూబ్‌నగర్ బ్యూరో /నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 1, ప్రభాతవార్త:** ధరణి పోర్టల్ తీసుకొచ్చి పేదలను నిలువునా దోచేస్తున్నారని, ధరణి పోర్టల్ వల్ల కేసీఆర్ కుటుంబమే బాగుపడిందని, 20లక్షల కుటుంబాలు నష్టపోయాయని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి, మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల నియోకవజకవర్గంలో నిర్వహించిన కంగ్రెస్ విజయభేరీ సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పోటీ దొరల తెలంగాణ ప్రజల తెలంగాణ మధ్య నడుస్తున్నదన్నారు. తెలంగాణ ప్రజల ≫2



బుధవారం కల్వకుర్తి విజయభేరి సభకు హాజరైన జనం

# జప్తు నగదు అభ్యర్థుల వ్యయంలోకి

## ఇసి కీలక నిర్ణయం

## రాష్ట్రంలో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్1:** తనిఖీల్లో పట్టుబడిన నగదు,కానుకలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. నగదు,కానుకల విలువను అభ్యర్థుల ఎన్నికల వ్యయంలో కలపాలని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. నామినేషన్ల ఖరారు తర్వాత ఆయా అభ్యర్థుల ఖాతాకు జమ చేయాలని సూచించింది. అక్రమ మద్యం,డ్రగ్స్ కట్టడికి ఆధునికంగా ఆలోచించాలని పేర్కొంది. మునుగోడు ఉప ఎన్నిక అనుభవాల నేపథ్యంలో గుర్తుల కేటాయింపు,బ్యాలెట్ పత్రాల ముద్రణ,ఎన్నికల నిర్వహణ, తనిఖీలు సహా ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి స్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం బుధవారంనాడు రాష్ట్ర అధికారులకు సూచించింది. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్లు నితీష్ వ్యాస్, ధర్మేంద్రశర్మ హైదరాబాద్‌లో ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఇతర అధికారులతో సమావేశమై ఏర్పాట్లు సన్నద్ధత గురించి ఆరా తీశారు. అంశాల ≫2

# నేడు మేడిగడ్డకు రాహుల్

## కుంగిన వంతెనను

## పరిశీలించనున్న కాంగ్రెస్ అగ్రనేత

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం లక్షలకోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వర ప్రాజెక్టుకు గుండెకాయలాంటి మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోయి ప్రాజెక్టు భవితవ్యం ప్రశ్నార్థకంగా మారగా నేడు గురువారం కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించటానికి రానున్నారు. తెలంగాణలో రాహుల్‌గాంధీ ఎన్నికల ప్రచారం జరుగుతుండటంతో గురువారం మంథని నియోజకవర్గంలోని భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టును రాహుల్‌గాంధీ సందర్శించనున్నారు. లక్షల కోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు 5సంవత్సరాల్లోనే కుంగిపోవటంతో ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు సాంకేతి ప్రమాణాలు ఏవిధంగా ఉన్నాయో బాహ్యప్రపంచానికి తెలిసింది. కాగా తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రాహుల్‌గాంధీ ప్రతి ఎన్నికల సభలో కాళేశ్వరం ప్రాజెక్టు దానిలో జరిగిన అవినీతి గురించి ప్రస్తావిస్తున్న రాహుల్‌గాంధీ నేరుగా గురువారం కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించటానికి రానుండటం సంచలనం ≫2




# పోటీలో లేను..

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ



**హైదరాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త:** ఈ సారి అసెంబ్లీ ఎన్నికలకు దూరంగా ఉంటున్నట్లు బిజెపి జాతీయ ఉపాధ్య క్షురాలు డికె అరుణ పేర్కొన్నారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. తాను అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయడం లేదని, తన గద్వాల నియోజకవర్గంలో బిసి అభ్యర్థికి అవకాశం ఇస్తామన్నారు. తమ పార్టీ బిసి ముఖ్యమంత్రి నినాదంతో ముందుకు పోతుందన్నారు. అందుకే తన స్థానంలో బిసి అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ≫2

# బిజెపి విజయం తథ్యం: ఈటల

**హైదరాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త:** తెలంగాణలో రాబోయే ఎన్నికలలో బిజెపి విజయం సాధించడం తథ్యం అని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. వ్యక్తులు అటూ ఇటూ మారుతూ ఉండోచ్చు కానీ ప్రజలు మాత్రం నిశ్చితాభిప్రాయంతో ఉన్నారన్నారు. ఎట్టి పరిస్థితల్లోనూ కెసిఆర్ మళ్లీ అధికారంలోకి రావద్ద, మళ్లీ కెసిఆర్ అధికారంలోకి వస్తే ప్రజలు బతికి బట్టకట్టరన్న అభిప్రాయంతో ఉన్నారన్నారు. అనేక సంవత్సరాలుగా అనేక విషయాల మీద అదరగొట్టిన కెసిఆర్ కాళేశ్వరం మీద సమాధానం చెప్పడం లేదన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల విషయంలో, ఉద్యోగాలు ఇచ్చే విషయంలో ఎల మోసం చేశారో కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందన్నారు. ఖచ్చితంగా తెలంగాణ ప్రజలు ఈ సారి ఆ పార్టీని కెసిఆర్ బంగాళాఖాతంలో ముంచుడు ఖాయం అన్నారు. చంద్రబాబునాయుడు బయటకు వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీని లేపే ప్రయత్నం చేసుకుంటూ ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ గత చరిత్ర అంతా కూడా కళ్ల ముందు ≫2

# బిజెపి తుది జాబితా నేడే!

## 26 స్థానాలు కోరిన జనసేన

## 10 సీట్లే ఇవ్వాలనుకుంటున్న కమలం పార్టీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్1:** తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో తలపడనున్న అభ్యర్థుల తుది జాబితాను గురువారం విడుదల చేయాలని బిజెపి అధిష్టానం నిర్ణయించింది. ఇప్పటికే రెండు విడతల్లో 53 స్థానాలకు పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. మిగతా స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక,మిత్రపక్షం జనసేనకు సీట్ల కేటాయింపుపై కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే నియోజకవర్గాల వారీగా ఆశావాహులు, వారి బలాబలాలు,సామాజిక సమీకరణాలపై ఓ నిర్ణయానికి వచ్చి నియోజకవర్గానికి రెండు,మూడు పేర్లతో ఒక జాబితాను రూపొందించారు. అయితే జనసేన 26 స్థానాలు కోరుతున్న విషయాన్ని బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఈ క్రమంలో తెలంగాణలో ఆ పార్టీ బలం ఆధారంగా... జనసేనకు 10 స్థానాల వరకు ఇవ్వాలని సూత్రప్రాయంగా ఓ నిర్ణయానికి బిజెపి నేతలు వచ్చారు. ఈ నేపథ్యంలో పార్టీ పార్లమెంటరీ బోరు బుధవారం సాయంత్రం సమావేశమై అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేసింది.

గురువారం ఉదయం తది జాబితాను విడుదల చేయనున్నారు. సుదీర్ఘ కసరత్తు అనంతరం,పాత,కొత్తల కలయికగా బిజెపి అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిసింది. ఇతర పార్టీల నుంచి తాజాగా కొంత మంది చేరిన నేపథ్యంలో వారిలో కొందరిని అభ్యర్థులుగా ఖరారు చేయవచ్చని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. జనసేన పార్టీ కోరుతున్న స్థానాలు జిహెచ్‌ఎంసీ,ఖమ్మం జిల్లాలో ఉన్నట్లు కమలం పార్టీ నేతలు తెలిపారు. ప్రధానంగా కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, మేడ్చల్, ఆశ్వారావుపేట, నాగర్‌కర్నూల్, ఖమ్మ, వైరా, కొత్తగూడెంతో పాటు మరో రెండు సెగ్మెంట్ల విషయంలో చర్చలు జరుగుతున్నాయని చెబుతున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆంధ్ర ప్రాంత ఓటర్లు పెద్ద సంఖ్యలో ఉన్న కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, ఎల్బీనగర్ వంటి స్థానాలను తమకే కేటాయించాలని జనసేన కోరుతుంది. ఆంధ్రప్రదేశ్‌తో సరిహద్దులు ఉన్న ఖమ్మం,నల్లగొండ జిల్లాల్లో మిగతా స్థానాలను కేటాయించే అవకాశం ఉంది. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఒక రోజు ముందే పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో సమావేశమయ్యారు. బిజెపి తెలంగాణ ఎలక్షన్స్ ఇన్‌చార్జ్ ప్రకాశ్ జవడేకర్, తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్ తరుణ్‌చుగ్,సునీల్ బన్సల్ తదితరులు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ రోజు కూడా మరోసారి కసరత్తు చేశారు. బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ తుది కసరత్తు నిర్వహిస్తోంది. తెలంగాణలోని 119 స్థానాలో రెండు విడతలుగా 53 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. మిగతా 66 స్థానాల్లో జనసేన ఇవ్వనున్న స్థానాలను మినహాయించి అభ్యర్థులను ఎంపిక చేసేందుకు తెలంగాణ కోర్ కమిటీ నేతలు ప్రాథమిక జాబితాను సిద్దం చేశారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు బిజెపి హెడ్‌క్వార్టర్స్‌లో జేపీ నడ్డా అధ్యక్షతన బిజెపి సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ భేటీలో కేంద్ర మంత్రులు అమిత్‌షా,రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు కమిటీ సభ్యులుగా ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్,డాక్టర్ కె.లక్ష్మణ్ తదితరులు హాజరయ్యారు. నవంబర్ 25న రాజస్థాన్, నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రాల్లో పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఈ రెండు రాష్ట్రాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తి చేసి ప్రచారంపై దృష్టి పూర్తిగా కేంద్రీకరించాలని బిజెపి అధిష్ఠానం భావిస్తోంది.



బుధవారం హైదరాబాద్‌లో నివాసానికి వచ్చిన చంద్రబాబుకు దిష్టి తీస్తున్న భార్య భువనేశ్వరి

# హైదరాబాద్‌లో చంద్రబాబు

## పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికిన అభిమానులు

## ఎఐజి ఆసుపత్రిలో నేడు వైద్య పరీక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్1:** జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్న చంద్రబాబును ఏఐజీ వైద్యుల బృందం కలిసింది. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి,సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచన మేరకు గురువారం ఉదయం 10 గంటలకు చంద్రబాబు ఏఐజీ ఆసుపత్రికి వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయనకు అవసరమైన వైద్య పరీక్షలు చేయనున్నారు. 52 రోజులుగా రాజమహేంద్రవరం జైలులో ఉన్న చంద్రబాబు మంగళవారం విడుదలయ్యారు. రాజమహేంద్రవరం నుంచి జననీరాజనాల మధ్య బుధవారం ఉదయం ఉండవల్లిలోని నివాసానికి చేరుకున్నారు. సాయంత్రం గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ చేరుకున్నారు. ఆయనకు పూల వర్షం కురిపిస్తూ అభిమానులు ఘనస్వాగతం పలికారు. టిడిపి నాయకులు,ఐటీ ఉద్యోగులు భారీగా తరలివచ్చారు. జైబాబు,జైజై చంద్రబాబు అంటూ నినాదాలతో హోరెత్తించారు. నిజమైన లీడర్,లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన విజనరీ అంటూ విమానాశ్రయం ప్రాంతం దద్దరిల్లేలా నినాదాలు ≫2

# 'అన్నారం'లో 'బుంగ'లు!



అన్నారం పిల్లర్ల కింద ఏర్పడిన బుంగలు

## లక్షల కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టులో మరో 'లీకేజి'

### మూడు పిల్లర్ల కింద నుండి తొంగి చూసిన బుంగలు

### కిందకి పోతున్న బ్యారేజిలోని నీరు

**మంథని-ప్రభాతవార్త:** తెలంగాణప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా లక్షలకోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పనులు ఇంకా పూర్తిస్థాయిలో ముగింపుదశకు రాక ముందే ఒక్కొక్కటిగా సాంకేతిక లోపాలు బయటపడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయలాంటి మేడిగడ్డ ప్రాజెక్టులోని కొన్ని పిల్లర్లు కుంగిపోవటంతో బ్యారేజీలోని నీటికి కిందకు వదిలేసి కుంగిపోయిన పిల్లర్లను సాంకేతికంగా మరమ్మత్తులు చేసే పనిలో ప్రాజెక్టు ఇంజనీర్లు మునిగిపోయారు.ఇది జరిగి వారం రోజులు కూడ కాకముందే ఇదే ప్రాజెక్టు పరిధిలోని సరస్వతి (అన్నారం) బ్యారేజీలోని మూడుపిల్లర్ల కింది నుండి పెద్ద పెద్ద బుంగలు ఏర్పడటంతో బ్యారేజీలోని నీరు క్రమక్రమంగా కిందకు పోతున్నాయి. బుధవారం అన్నారం వద్ద కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన సరస్వతీ బ్యారేజీలో 38 నుండి 40 పిల్లర్ల మధ్య ప్రాజెక్టుకు బుంగ ఏర్పడటంతో వరదనీరు విడుదల అయ్యే ప్రాంతంలో అడుగు నుండి నీరు పైకి ఉబికి వస్తుంది. దీనితో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మూడు వరదగేట్ల కింది నుండి బుంగ ఏర్పడి ప్రాజెక్టులోని నీరు కిందదకు వెళ్లిపోతుండటంతో అధికారులు ≫7

# చర్లపల్లి జైలుకు 'కత్తి దాడి' రాజు

## సంచలనం కోసమే చేశానని వెల్లడి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లి ఎన్నికల ప్రచారంలో మెదక్ ఎంపి, బిఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేసిన హత్యాయత్నం కేసులో నిందితుడు ఘటని రాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీపీ ఎన్. శ్వేత తెలిపారు. సీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమె అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మిరుదొడ్డి మండలం పెద్దచెప్యాల గ్రామానికి చెందిన ఘటం రాజు(40) అనే నిందితుడు ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై ఈనెల 30న ఎన్నికల ప్రచారంలో భాగంగా సూరంపల్లిలో బాధిత కుటుంబీకులను పరామర్శించి బయటకు వచ్చి వాహనం ఎక్కుతుండగా మీమ్ముల్ని కలవడానికి వచ్చినని కత్తి తీసుకొని కుడి వైపు కడుపులో పొడిచి ≫2



ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో బుధవారం నిర్వహించిన రాజశ్యామల యాగంలో పూజలు నిర్వహిస్తున్న సిఎం కెసిఆర్ దంపతులు. చిత్రంలో శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామి

# రాజశ్యామల యాగంలో సిఎం కెసిఆర్

**మర్కుక్, నవంబర్ 1 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ మండల పరిధిలోని ఎర్రవల్లిలో గల తన వ్యవసాయ క్షేత్రంలో రాజశ్యామల యాగం చేపట్టారు. విశాఖ శ్రీ శారద పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానంద్రేదం స్వాముల ఆధ్వరనయంలో బుధవారం యగానికి అంకురార్పణ చేశారు. రాజశ్యామలా సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగంగా దీనికి నామకరణం చేశారు. తెలంగాణ రాష్ట్రాలతో పాటు కర్నాటక, తమిళనాడు, రాష్ట్రాల నుండి ప్రత్యేకంగా విచ్చేసిన పండితుల ఆధ్వర్యంలో ఈ యాగం కొనసాగుతుంది. బుధవారం ఉదయం గోపూజ నిర్వహించిన సిఎం కెసిఆర్ దంపతులు యాగశాల ప్రవేశం చేశారు. అనంతరం గణపతి పూజ, పుణ్యాహావచనం, పంచగవ్య ప్రాసన, అఖండ స్థాపన అనంతరం అగ్ని మథనం నిర్వహించారు. అనంతరం కెసిఆర్ దంపతులు పీఠాధిపతుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజశ్యామల అమ్మవారిని వనదుర్గ అవతారంలో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాగం నిర్విఘ్నంగా కొనసాగాలని ముక్కోటి దేవతలను ప్రార్థించారు. యాగంలో పాల్గొనే పండితులు, ఋత్విక్‌లకు కెసిఆర్ దంపతులు దీక్ష వస్త్రాలను స్వయంగా అందించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో ఈ యాగం తలపెట్టారని పీఠాధిపతులు స్వరూపనందేంద్రస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సంతోష్‌రావు, ఎంపి నామ నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి వేణుగోపాలచారి, ప్రభుత్వ సలహాదారులు అనురాగ్‌శర్మతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నేడు మేడిగడ్డకు రాహుల్

≫ రేపుతుంది. ఇదిలా ఉండగా తాజాగా బుధవారం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా అన్నారం సరస్వతీ బ్యారేజీకి సంబంధించిన మూడు పిల్లర్ల కింద బుంగ ఏర్పడి నీరు బయటకు పోవటంతో మరోసారి ప్రాజెక్టు డొల్లతనం బయటపడింది. బుధవారం సాయంత్రం మంథని కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు రాహూల్‌గాంధీ మేడిగడ్డ బ్యారేజ్ సందర్శనకు వస్తున్నట్లు సమాచారం రావటంతో హుటాహుటిన శ్రీధర్‌బాబు రాహూల్‌గాంధీ పర్యటనకు సంబంధించిన అనుమతులను తీసుకున్నారు. మేడిగడ్డ సందర్శనకు రాహూల్‌గాంధీ గురువారం వస్తే ఎన్నిల సమయంలో రాహూల్‌గాంధీ మంథని నియోజకవర్గానికి రావటం రెండవసారి అవుతుంది. కాగా ఎన్నికల సమయంలో పోలీసులు రాహూల్‌గాంధీ మేడిగడ్డ సందర్శనకు అనుమతి ఇస్తుందా లేదా వేచిచూడాలి.

**రోడ్డు మార్గంలో!**

**హైదరాబాద్, నవంబర్1,ప్రభాతవార్త:** అఖిలభారత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ గురువారం మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శనకు వెళ్లనున్నారు. అయితే మేడిగడ్డ వరకు హెలికాప్టర్‌లో వెళ్లాలని రాహుల్ భావించారు. అయితే హెలికాప్టర్ ద్వారా వెళ్లేందుకు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. దీంతో రాహుల్ రోడ్డు మార్గంలో మేడిగడ్డకు వెళ్ళడానికి నిర్ణయించుకున్నారు.కాగా, అంబట్‌పల్లి మార్గంలో ఆయన మేడగడ్డకు వెళ్లనున్నారు. ప్రభుత్వం ఎన్ని నిర్భందాలు పెట్టినా మేడిగడ్డకు వెళ్ళి తీరాలని రాహుల్ నిర్ణయించుకున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

## హైదరాబాద్‌లో చంద్రబాబు

≫ చేశారు. వుయ్ ఆర్ విత్ చంద్రబాబు, మేము సైతం బాబుకోసం, సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ ఐటీ ఉద్యోగులు గర్జన చేశారు. భారీ ఎత్తున అభిమానులు, కార్యకర్తలు వెంట రాగా బేగంపేట ఏయిర్ పోర్టు నుంచి కార్లు, బైకులు వాహనాల శ్రేణుల మధ్య ఊరేగింపుగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు.

## అభ్యర్థుల వ్యయంలోకి

≫ వారీగా ఇప్పటి వరకు చేసిన ఏర్పాట్లు, తీసుకున్న చర్యలను అధికారులు వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు,వస్తున్న ఫిర్యాదులు,వాటిపై తీసుకున్న చర్యలు తదితరాల గురించి ఆరా తీశారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చూసుకోవాలని, ఈసీ మార్గదర్శకాలను పూర్తి స్థాయిలో పాటించాలని సూచించారు. ఎన్‌ఫోర్స్ మెంట్ ఏజెన్సీస్ అధికారులతో విడిగా సమావేశమైన డిప్యూటీ ఎన్నికల కమిషనర్లు, తనిఖీలు,స్వాధీనాల గురించి తెలుసుకున్నారు. నిఘా పటిష్టంగా ఉండాలని,తనిఖీలు మరింత ముమ్మరంగా జరగాలని చెక్‌పోస్టుల నిర్వహణ సమర్థంగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్‌తో విడిగా సమావేశమైన ఈసీ అధికారులు... ఎన్నికల ఏర్పాట్లు,ప్రభుత్వం నుంచి అందాల్సిన సహకారం, శాంతిభద్రతల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు.

## ఎపి, తెలంగాణ ఐఎఎస్, ఐపిఎస్ కేటాయింపు పిటిషన్‌పై విచారణ 15కి వాయిదా

**హైదరాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త:** ఐఏఎస్, ఐపీఎస్ కేడర్ కేటాయింపు బ్యాచ్ పిటిషన్‌పై తెలంగాణా హైకోర్టులో విచారణ ఈ నెల 15 కి వాయిదాపడింది. డీజీపి అంజనీకుమార్‌తో పాటు మరి కొందరు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు అనుకూలంగా సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ (క్యాట్ ) ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ డీఓపీటీ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభినందకుమార్ షావిలి, జస్టిస్ అనిల్ కుమార్ జూకంటితో కూడిన ధర్మాసనం బుధవారం విచారించింది. ఈ సందర్భంగా డీఓపీటీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహామూర్తి వాదనలు వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం కౌంటర్లు దాఖలు చేయాలని అఃల భారత సర్వీస్ అధికారులు అంజనీకుమార్, ఎస్ఎస్ రావత్,రోనాల్డ్ రోస్ తదితర అధికారులను ఆదేశించింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:01/11/23

DAY - SINGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 725146
2nd Prize Rs.7000/- 20286
3rd Prize Rs.3500/-
04233 16247 44037 53716 65294
74595 77481 89170 95738 99121
4th Prize Rs.200/-
0914 2232 2577 2936 4297 5334 6053
7484 7491 7662
5th Prize Rs.100/-
0198 0632 0816 2182 2633 2867 5110
5368 5595 6568
6th Prize Rs.50/-
0005 1362 3002 4872 6488 7620 8863
0182 1496 3079 5220 6512 7649 9026
0368 1517 3327 5252 6537 7663 9148
0410 1626 3492 5301 6646 7920 9244
0416 1751 3665 5352 6716 8091 9263
0533 1814 3856 5400 6850 8176 9422
0630 1840 4118 5483 6888 8232 9689
0733 1997 4234 5496 7026 8369 9722
0855 2087 4248 5510 7034 8387 9792
0995 2100 4364 5868 7056 8444 9876
1013 2297 4384 6101 7179 8464
1065 2300 4441 6159 7199 8687
1104 2306 4623 6313 7233 8702
1114 2417 4664 6467 7246 8790
1220 2686 4835 6482 7256 8801

DAY - KUIL SERIES Dr No:211
1st Prize Rs.100000/- 886201
2nd Prize Rs.7000/- 06092
3rd Prize Rs.3500/-
10639 18377 31626 35266 41957
55633 60961 73079 76907 97505
4th Prize Rs.200/-
0193 1892 2529 2939 3086 3871 3881
7435 8123 9417
5th Prize Rs.100/-
0378 4483 4612 5198 6851 7018 7952
8099 8389 8464
6th Prize Rs.50/-
0065 2029 3379 4712 6127 7388 8787
0092 2259 3382 4745 6217 7474 8860
0185 2299 3475 4749 6264 7482 8913
0201 2408 3500 4767 6299 7743 8978
0349 2541 3512 4825 6367 7925 9250
0573 2556 3558 4897 6389 7931 9404
0589 2569 3590 4917 6391 7967 9695
0796 2691 3640 5237 6499 7970 9795
0951 2741 3828 5277 6695 8053 9903
1024 2778 3851 5582 7068 8122 9991
1523 2827 4187 5619 7091 8147
1571 3076 4225 5648 7289 8168
1620 3115 4281 5689 7293 8283
1641 3222 4307 5701 7386 8317
1821 3256 4451 5921 7387 8686

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:01/11/23

DAY - ROSA SERIES Dr No:211
1st Prize Rs.100000/- 225277
2nd Prize Rs.7000/- 47679
3rd Prize Rs.3500/-
01753 18220 23886 31470 41925
43015 59950 64090 78173 82723
4th Prize Rs.200/-
1270 1684 1987 2040 2297 2835 3953
6128 8121 9913
5th Prize Rs.100/-
1012 3077 4225 5062 5419 6748 7813
8229 8869 9606
6th Prize Rs.50/-
0083 1360 2688 4352 5904 7424 9354
0224 1473 2976 4356 6067 7526 9406
0338 1506 3360 4370 6213 7553 9540
0350 1597 3362 4413 6267 7692 9545
0476 1812 3487 4790 6438 7912 9557
0519 1831 3500 4941 6456 7971 9611
0596 1912 3731 5172 6495 8181 9621
0621 1954 3830 5219 6502 8446 9744
0751 1990 3917 5271 6540 8514 9976
0834 2032 4026 5550 6757 8905 9983
0882 2087 4059 5567 6854 8979
1010 2101 4154 5730 6899 9125
1186 2276 4176 5790 7053 9206
1222 2547 4231 5866 7059 9273
1317 2657 4326 5889 7289 9303

DAY - DEAR SERIES Dr No:211
1st Prize Rs.100000/- 763932
2nd Prize Rs.7000/- 33010
3rd Prize Rs.3500/-
14577 23841 28329 34560 62941
71982 88610 89494 96996 98181
4th Prize Rs.200/-
0114 0313 2916 3757 3822 4295 6313
6756 7475 9798
5th Prize Rs.100/-
2443 2662 3783 4721 4995 6443 6984
7399 8801 9204
6th Prize Rs.50/-
0007 1732 2799 4429 5605 7291 8623
0012 1738 2987 4486 5683 7333 8682
0046 1756 3058 4680 5847 7436 8687
0077 1789 3303 4690 5875 7494 8724
0207 1873 3500 4742 5959 7495 8795
0637 1903 3601 4790 6035 7622 9061
0822 1981 3608 4920 6046 7653 9081
0939 2083 3616 4997 6089 7980 9238
1067 2111 3621 5078 6107 8002 9357
1068 2284 3782 5149 6123 8041 9546
1103 2353 3903 5477 6430 8186
1264 2450 4134 5516 6549 8196
1484 2575 4262 5531 6591 8290
1678 2604 4290 5544 6703 8365
1708 2766 4420 5592 6939 8533

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:01/11/23

DAY - THANGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 555234
2nd Prize Rs.7000/- 52359
3rd Prize Rs.3500/-
07754 16731 36994 37678 46629
53042 62713 67533 72709 77915
4th Prize Rs.200/-
1918 2149 3701 6384 6562 7042 7642
9654 9759 9918
5th Prize Rs.100/-
0085 0458 1545 2803 7213 7956 8086
8603 9581 9664
6th Prize Rs.50/-
0140 1087 2674 3984 5603 7381 9479
0205 1243 2767 4092 5738 7451 9504
0253 1358 2778 4150 5749 7485 9509
0301 1468 2878 4571 5917 7681 9522
0389 1500 2940 4618 5922 7712 9657
0490 1520 3095 4649 6037 7887 9660
0556 1571 3212 4829 6172 8416 9679
0615 1728 3262 4988 6316 8538 9800
0709 1831 3297 5023 6498 8662 9861
0741 1851 3299 5053 6601 8706 9898
0744 1909 3336 5162 6636 8798
0790 1931 3521 5225 6720 9072
0836 2036 3659 5302 6931 9395
0856 2050 3782 5358 6993 9407
1016 2317 3849 5563 7173 9462

DAY - VAIRAM SERIES Dr No:70
1st Prize Rs.50000/- 371716
2nd Prize Rs.7000/- 84854
3rd Prize Rs.3500/-
05073 06741 17002 24762 44022
80565 83657 87514 96413 98247
4th Prize Rs.200/-
1749 2960 3212 5459 6857 7257 7926
8420 8658 9170
5th Prize Rs.100/-
0317 2626 2794 5706 5718 7027 7600
7968 8076 8436
6th Prize Rs.50/-
0044 2414 3641 5585 6782 7990 9191
0807 2423 3766 5608 6909 8006 9270
0866 2487 3912 5623 6943 8078 9279
1142 2499 4005 5704 7023 8278 9364
1150 2601 4114 5816 7223 8316 9378
1160 2651 4187 5937 7236 8343 9424
1222 2706 4440 6004 7304 8359 9572
1226 2841 4472 6016 7319 8366 9643
1446 2987 4632 6196 7560 8582 9939
1633 3123 4798 6234 7592 8831 9992
1715 3133 4836 6307 7723 8947
1881 3224 4871 6494 7737 9083
2152 3355 5297 6502 7738 9093
2164 3368 5475 6596 7741 9128
2357 3381 5555 6671 7742 9157

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:01/11/23

DAY - NALLANERAM SERIES Dr No:211
1st Prize Rs.50000/- 944333
2nd Prize Rs.7000/- 39873
3rd Prize Rs.3500/-
25216 34574 45374 45403 49403
73318 90729 91664 93064 97118
4th Prize Rs.200/-
1062 2303 2974 5614 5631 5893 6172
6822 7370 8115
5th Prize Rs.100/-
0263 0755 1445 1806 4267 4918 5134
6165 6874 7757
6th Prize Rs.50/-
0277 1405 2675 3564 5058 7098 9279
0431 1480 2682 3872 5283 7129 9292
0465 1523 2727 3873 5289 7215 9313
0505 1625 2783 3898 5494 7281 9315
0584 1818 2893 3934 5542 7531 9349
0594 1903 2963 3986 5551 7613 9466
0642 1990 2966 4018 5572 7896 9478
0668 2037 2968 4239 5770 8077 9814
0787 2117 3134 4276 5785 8138 9844
1034 2149 3188 4378 5809 8452 9957
1061 2318 3248 4477 5964 8513
1067 2402 3312 4480 5998 8557
1138 2544 3329 4634 6098 9105
1193 2587 3340 4866 6232 9107
1233 2649 3440 4905 6254 9135

DAY - MANI SERIES Dr No:70
1st Prize Rs.50000/- 347982
2nd Prize Rs.7000/- 67234
3rd Prize Rs.3500/-
12438 21573 28207 30550 39581
42340 49076 58648 62776 85942
4th Prize Rs.200/-
0689 1118 1809 2962 3414 4690 6349
6556 6916 7342
5th Prize Rs.100/-
0582 2237 3227 3772 4230 5162 6987
7541 9700 9876
6th Prize Rs.50/-
0010 1239 3027 4641 6505 7950 9390
0087 1371 3231 4723 6596 8150 9495
0199 1482 3487 4779 6629 8181 9798
0277 1500 3575 4942 6861 8572 9805
0291 1673 3765 5056 6914 8599 9829
0315 1675 3790 5411 6921 8632 9843
0411 1704 3812 5514 6937 8678 9865
0447 1943 3834 5516 7147 8736 9918
0463 2064 3932 5566 7335 8761 9924
0598 2284 4078 5696 7408 8781 9954
0677 2380 4080 5769 7596 8789
0678 2454 4340 6044 7762 8864
0796 2697 4412 6084 7900 8975
0877 2797 4597 6333 7913 9200
0972 2825 4615 6499 7914 9255

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:01/11/23

DAY - KUMARAN SERIES Dr No:211
1st Prize Rs.50000/- 624327
2nd Prize Rs.7000/- 33116
3rd Prize Rs.3500/-
02570 03568 38908 39090 69669
75460 80197 83062 84796 94242
4th Prize Rs.200/-
1207 1947 3543 4662 5550 5964 6179
6690 6939 8091
5th Prize Rs.100/-
1105 1226 1232 2646 3428 3472 5413
9502 9599 9800
6th Prize Rs.50/-
0160 1467 3529 4641 6448 7306 9392
0184 1502 3573 4684 6498 7589 9395
0204 1505 3660 4723 6550 7631 9402
0292 1538 3691 4762 6615 7747 9414
0577 1789 3766 4800 6636 7799 9465
0585 1805 3781 4876 6655 7811 9545
0593 1913 3810 5281 6673 7998 9657
0708 2114 3952 5500 6686 8088 9716
0892 2320 4010 5672 6727 8168 9792
0997 2469 4024 5753 6771 8250 9811
1009 2881 4048 5944 6786 8295
1076 2988 4241 5983 6816 8492
1263 3179 4366 6308 6988 8714
1275 3265 4474 6430 7008 9012
1327 3339 4612 6443 7200 9319

DAY - VISHNU SERIES Dr No:211
1st Prize Rs.50000/- 236308
2nd Prize Rs.7000/- 46740
3rd Prize Rs.3500/-
09064 20789 46115 49720 62270
70735 74464 75903 76291 85801
4th Prize Rs.200/-
1039 1705 4350 5745 6120 6307 6520
7374 7931 8615
5th Prize Rs.100/-
1419 1420 3749 6202 6850 6972 7913
8868 8991 9113
6th Prize Rs.50/-
0056 1618 3111 4597 6568 8030 9199
0182 1681 3112 4681 6966 8086 9259
0494 1712 3253 4744 6981 8151 9308
0535 1834 3257 4983 7132 8272 9359
0637 1992 3262 5052 7231 8331 9369
0661 2058 3291 5616 7238 8519 9520
0898 2144 3299 5673 7261 8521 9740
1196 2183 3346 5836 7318 8605 9776
1340 2210 3470 5845 7470 8637 9801
1393 2257 3533 5953 7686 8777 9812
1411 2765 3591 6116 7755 8875
1437 2841 3677 6290 7785 8940
1546 2850 4281 6427 7861 9024
1582 2882 4384 6447 7999 9101
1593 3099 4446 6523 8019 9169

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:01/11/23

SWARNALAXMI SERIES Dr No:211
1st Prize Rs.50000/- 948237
2nd Prize Rs.7000/- 83157
3rd Prize Rs.3500/-
15605 26528 37702 48432 59112
61225 61807 72648 83811 94319
4th Prize Rs.200/-
0531 0600 1114 1770 2756 4275 8998
9037 9082 9344
5th Prize Rs.100/-
0969 2354 3753 3940 4251 5287 5642
7461 8417 9708
6th Prize Rs.50/-
0054 1468 2964 4358 5724 7493 8518
0116 1602 2996 4439 5751 7537 8572
0137 1642 3081 4466 6127 7586 8831
0182 1655 3201 4498 6183 7666 8855
0269 1805 3229 4590 6232 7759 8987
0305 1810 3278 4699 6312 7877 9060
0351 1858 3316 4896 6471 7927 9164
0384 1914 3318 4944 6511 8011 9433
0464 2028 3366 5057 6567 8032 9516
0692 2195 3750 5093 6569 8130 9877
1012 2413 3946 5300 6644 8349
1055 2497 4214 5315 6716 8398
1129 2708 4225 5398 7003 8408
1227 2782 4280 5423 7170 8461
1313 2790 4285 5520 7395 8485

DAY - LION SERIES Dr No:70
1st Prize Rs.50000/- 558885
2nd Prize Rs.7000/- 69669
3rd Prize Rs.3500/-
14235 25431 36600 47247 47686
58473 69458 71689 82321 93275
4th Prize Rs.200/-
2322 2504 3408 3827 7929 7955 8866
9285 9433 9683
5th Prize Rs.100/-
0665 1404 2803 2829 4862 5077 6902
6978 9284 9814
6th Prize Rs.50/-
0014 1575 2913 4228 5765 7229 8642
0377 1761 3003 4237 5862 7374 8806
0416 1777 3091 4608 5878 7572 8987
0429 1824 3384 4611 5891 7606 9037
0575 1849 3493 4622 6151 7610 9111
0633 1869 3531 4638 6237 7840 9129
0648 1917 3554 4648 6309 8055 9194
0771 1924 3625 4977 6418 8094 9685
0829 1929 3741 5025 6434 8109 9726
0832 1941 3785 5262 6441 8162 9770
0857 2104 3850 5283 6541 8316
0938 2154 3931 5409 6818 8336
1092 2256 3943 5474 6884 8406
1150 2396 4121 5618 7036 8425
1226 2622 4125 5716 7093 8500

# బిఆర్ఎస్ కాలం చెల్లు

≫ కలను నెరవేరుస్తాం..తెలంగాణ కోసం ప్రజలందరు కల గన్నారన్నారు. కానీ తెలంగాణకు ఉన్న ముఖ్యమంత్రి ముఖ్యమంత్రిలా కాకుండా ఒక రాజులా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. డబ్బులున్న శాఖలన్నీ కేసీఆర్ కుటుంబం వద్దే ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో ప్రజల సొమ్ము లక్ష కోట్లను కేసీఆర్ కుటుంబం దోచేసి దాచుకున్నదన్నారు. ప్రాజెక్టును కూడా సరిగా కట్టలేదన్నారు. తెలంగాణకు అప్పుల ఊబిలోకి నెట్టబడిందన్నారు. 2040ఏండ్ల వరకు ప్రతి తెలంగాణ బిడ్డపై లక్షకుపైగా అప్పు ఉందన్నారు. ఇదే దొరలపాలన అంటే. కానీ కాంగ్రెస్ కూడా ప్రభుత్వాలు నడిపించిందని, ఎన్నో ప్రాజెక్టులు శ్రీరాంసాగర్, జూరాల, శ్రీశైలం, నాగార్జున సాగర్, సింగూరు కట్టామని ఎక్కడా అవి నేటికీ చెక్కు చెదరలేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో లక్షలాది మంది పేదలకు భూములకు పంపిణీ చేశామన్నారు. ధరణి పేరుతో పేదల భూములను లాక్కుంటుందన్నారు. ధరణి వల్ల కేసీఆర్ కుటుంబానికి మాత్రమే లాభం జరుగుతుందన్నారు.

మొదట ముఖ్యమంత్రి పదవి నుంచి దూరం చేసి , కేసీఆర్ తెలంగాణ ప్రజల నుంచి దోచుకున్న సొమ్మును మొత్తం తిరిగి కట్టిస్తామన్నారు. కేసీఆర్ దోచుకున్న ప్రతి రూపాయి మళ్లీ పేదల జేబులోకి వేస్తామన్నారు. తాను నరేంద్ర మోడీ కాదని చెప్పిన వాగ్దానాలు, హామీలు అన్ని నెరవేరుస్తామన్నారు. నరేంద్ర మోడీ పేదల బ్యాంక్ ఖాతాల్లో రూ.15లక్షలు జమ చేస్తామని చెప్పారని, మరి ఒక్కరి ఖాతాలో అయినా ఒక్క రూపాయి అయినా జమ అయిందా చెప్పాలన్నారు. అదే అదానీ బ్యాంక్ ఖాతాల్లో మాత్రం కోట్ల రూపాయిలు చేరాయన్నారు. మనది వ్యక్తిగత కుటుంబ బంధమని, ఇది రాజకీయం బంధం కాదన్నారు. ఈ బంధం నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియాగాంధీ, ప్రియాంకా గాంధీతో తమకు అనుబంధం ఉందన్నారు. తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తామని, చెప్పింది చేసి చూపిస్తామన్నారు. రైతులను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని అందుకే రైతు భరోసా పేరుతో రూ.15వేలు ప్రతి ఎకరాకు అందజేస్తామని, కౌలు రైతులకు సైతం రూ.12వేలు అందజేస్తామన్నారు. ఇల్లు లేని పేదలకు రూ.5లక్షల ఆర్థికసాయం అందజేస్తామన్నారు. గృహజ్యోతి పథకం కింద 200యూనిట్ల కరెంట్ అందజేస్తామన్నారు. యువవికాసం పథకం కింద విద్యార్థులకు కోచింగ్ ఫీజుల నిమిత్తం అందజేస్తామన్నారు. రాజీవ్ ఆరోగ్య భీమా పథకం కింద రూ.10లక్షలు అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలోని వృద్ధులకు చేయూత పథకం కింద రూ.4వేల పెన్షన్ ఇస్తామన్నారు. బీజేపీ నాలుగు టైర్లను కాంగ్రెస్ పార్టీ పంక్చర్ చేసిందన్నారు. అయితే ఇక్కడ 2శాతం ఓట్లు మాత్రమే వస్తాయని ఓబీసీ ముఖ్యమంత్రిని ఎలా చేస్తారని చెప్పాలన్నారు. కాంగ్రెస్ ఇతర రాష్ట్రాల్లో ఎక్కడైతే పోటీ చేస్తుందో అక్కడ ఎంఐఎం పార్టీ అభ్యర్థులు ప్రత్యక్షమవుతారని ఎందుకో తమకు తెలుసన్నారు. వారంతా డబ్బులు తీసుకొని 24గంటలు బీజేపీకి మద్దతు పలుకుతారని ఆరోపించారు. సంబంధం లేని నియోజకవర్గాల్లో కూడా ఎంఐఎం అభ్యర్థులు ప్రత్యక్షమవుతారని చెప్పారు. వారంతా కలిసి కాంగ్రెస్‌ను ఓడించేందుకు కుట్రలు చేస్తున్నారని చెప్పారు. అందుకే బీజేపీని ఓడిచేందుకు కాంగ్రెస్ నడుం బిగించిందన్నారు. మోడీ, ఆర్ఎస్ఎస్ వాళ్లు దేశంలో విద్వేశాన్ని పెంచుతున్నారు. దేశంలో కనీసం 50శాతం వరకు ఓబీసీలు ఉన్నారని కానీ వారికి ఎలాంటి పదవులు లేవన్నారు. దేశంలో ఓబీసీల జనగణన జరగాలని తేల్చిచెప్పారు. బీజేపీ ఓబీసీలకు అధికారం కాని పవర్ కాని ఇవ్వడానికి సుముఖంగా లేదన్నారు. బీఆర్ఎస్ కూడా ఓబీసీలకు అధికారం ఇవ్వడానికి ఇష్టం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఓబీసీల లెక్కలు తేలుస్తామని, జనగణన చేపిస్తామని హామీ ఇచ్చారు. ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో ఓబీసీల జనగణన తేల్చి జనాభా అనుగుణంగా పదవులు కేటాయిస్తామన్నారు. ముందుగా తెలంగాణలో గెలుస్తున్నామని, మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌ఘడ్‌లో గెలుస్తున్నామని, 2014లో ఢిల్లీలో కూడా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్‌ను ఓడించి, తర్వాత ఢిల్లీలో బీజేపీ ఓడిద్దామని కలిసికట్టుగా అందరం ముందుకు సాగుదామన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక కేసీఆర్ ప్రభుత్వం హయాంలో రైతులు, దళితులు, పేద బడుగు, బలహీన వర్గాలు, యువకుల బతుకుల్లో ఏమైనా మార్పు వచ్చిందా గమనించాలన్నారు. పాలమూరు ఎడారిగా మారుతుందన్నారు. పాలమూరు బిడ్డగా వేడుకుంటున్న ఉమ్మడి జిల్లాలో 14అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ హయాంలో శ్రీశైలం, జూరాల, నాగార్జున సాగర్, కేఎల్ఐ,కోయిల్‌సాగర్,బీమా, నెట్టెంపాడు కట్టిందని కేసీఆర్ గమనించాలన్నారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్ష కోట్ల అవినీతి చేశారని, అది కూడా సక్కగా కట్టక మేడిగడ్డ కుంగిందన్నారు. మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నేతలు సీడబ్ల్యూసీ మెంబర్ వంశీచంద్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మల్లు భట్టివిక్రమార్క, మల్లురవి, కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి, జడ్చర్ల అభ్యర్థులు కసిరెడ్డి నారాయణరెడ్డి, అనిరుధ్‌రెడ్డి పాల్గొన్నారు.




లేహ్‌లోని సింధూ ఘాట్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము

# ధరణి తీసేస్తే దళారుల రాజ్యమే

≫ అన్నారు. రైతు సంక్షేమంపై ఏమాత్రం అవగాహన లేని కాంగ్రెస్ నేతలు రోజుకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, ఇల్లందు నియోజకవర్గాలలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభల్లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. తాత్కాలిక ప్రలోభాలతో మభ్యపెట్టే పార్టీలు కావాలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న తాము కావాలో ప్రజలు తేల్చుకోవాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో 50సంవత్సరాలు కాంగ్రెస్, 17సంవత్సరాలు తెదేపా 10సంవత్సరాలు భారాస అధికారంలో ఉన్నాయని ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందనేది ప్రజలు గ్రహించాలన్నారు. ఎన్నికల సమయంలో విడుదల చేసే మ్యానిఫెస్టోల్లో గత ప్రభుత్వాలు ఒక్కటి కూడా అమలు చేయలేదని భారాస ప్రభుత్వం మ్యానిఫెస్టోలో 10 చెబితే 100 అమలు చేశామన్నారు. రైతులు, వ్యవసాయ స్థిరీకరణకోసం రైతుబందు, రైతుబీమా, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించిన ఏకైక ప్రభుత్వం భారాస ప్రభుత్వమన్నారు. గత పాలకుల హయాంలో రుణాలను చెల్లించకుంటే ఇంటి ధర్వాజలను తొలగించి తీసుకెళ్లిన పరిస్థితుల నుంచి నేడు రైతు ఆర్థికంగా సామాజికంగా బలపడేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఎంతో మేథోమదనం చేసి ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చి రైతుల భూములకు భరోసా కల్పించామన్నారు. గతంలో వ్యవసాయం చేసుకునే రైతుకు ఆడిపిల్లనిచ్చి పెళ్లిచేసేందుకు ఎవ్వరూ ముందుకొచ్చేవాళ్లు కాదని నేడు ఆ పరిస్థితి లేదని అందుకు పెరిగిన వ్యవసాయం, భూమల ధరలేనన్నారు. నేటి వరకు లక్ష కుటుంబాలకు రైతు భీమా చేరిందని ఇదే తరహాలో తెల్లరేషన్ కార్డుదారులకు సైతం భారాస ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.5లక్షల భీమా పథకాన్ని తీసుకొస్తామన్నారు. సీతారామ ప్రాజెక్టు పనులు త్వరలోనేపూర్తవుతాయని ప్రస్తుతం రాష్ట్రంలో 3కోట్ల టన్నుల వరి పండుతుందని సీతారామ ప్రాజెక్టు పూర్తైతే 4కోట్ల టన్నులకు పెరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో 3గంటల కరెంట్ సరిపోతుందని 24గంటల ఉచిత కరెంట్ అవసరం లేదని పేర్కొంటుందని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వానికి ట్యాక్సుల ద్వారా వచ్చే ఆయాదాన్ని రైతు బందు రూపంలో రైతులకిచ్చి దుబారా చేస్తుందని రైతు బందును ఆపేయాలని పేర్కొంటుందని పేర్కొన్నారు. ఈ జిల్లాలోని కొంత మంది సన్యాసులు భారాస అభ్యర్థులను ఒక్కరిని కూడా అసెంబ్లీ వాకిలి తొక్కనివ్వమని శపథాలు చేస్తున్నారని వారికి ఓట్ల రూపంలో మీరే తగిణగుణపాఠం చెప్పాలని అన్నారు. ప్రస్తుత్తం జరుగుతున్న ఎన్నికలు పార్టీల మధ్య పోటీ తప్ప, వ్యక్తుల మధ్య కాదని, జిల్లాలో ఇద్దరు డబ్బు, అహంకారంతో విర్రవీగుతున్నారని, ఒకడు అసెంబ్లీ గేటు తొక్కనీయనని, గడియారాలు, డబ్బు, మందు పంపిణీ చేసి అహంకారంతో మాట్లాడుతున్నారని, ఈ ప్రజలు దుమ్ములేపి చూపిస్తే వారి అహంకారం గాలిలో కలిసిపోతుందని కేసీఆర్ ఎ ద్దేవా చేశారు. స్వతంత్రం సిద్ధించిన దగ్గరి నుండి దళితులు అభివృద్ధి చెందకుండా ఉన్నారని, దళితులను బాగు చేయాలనే ఉద్దేశంతో తొలిసారి సిద్దిపేటలో దళిత చైతన్య జ్యోతిగా ప్రవేశ పెట్టానని, క్రమేపి ఇది హుజూరా బాద్‌లో దళిత బంధు పథకంగా రాష్ట్రంలో అమలు చేస్తున్నామని అన్నారు సత్తుపల్లిలో దళిత బంధు అమలు చేస్తామని జీవో కూడా విడుదల చేశామని, ఎన్నికల కోడ్ రావడంతో తాత్కాలికంగా నిలుపుదల చేశామని, ఎన్నికల అనంతరం ఇక్కడ నూటికి నూరు శాతం ఈ పథకం అమలు చేస్తామని కేసీఆర్ అన్నారు. దళిత బంధును ఎన్నికల కోసం అమలు చేస్తున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని, దళిత బంధును పుట్టించిన మొనగాడు దేశంలో ఎవ్వడున్నాడని ఈ సందర్భంగా కేసీఆర్ గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎ న్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ప్రధాని మోడీ ఎల్ఐసి, సింగరేణి, విద్యుత్ తదితర సంస్థలను ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని, దీనిలో భాగంగా రైతుల మోటర్లకు మీటర్లు పెట్టాల ని ప్రధాని మోడీ చెప్పడంతో తాను ఈ మీటర్లు పెడితే రైతులకు నష్టం కలుగుతుందని రైతులకు ఇబ్బందుల కలకుండా తానే రూ. 25 వేల కోట్లు కేంద్రానికి చెల్లిస్తున్నానని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. భారాస అధికారంలోకి వస్తే రూ.400కే గ్యాస్ సిలెండర్‌ను, ఎకరాకు రూ.16వేల రైతుబంధు, రూ.5వేల ఫించన్‌ను అందిస్తామన్నారు. రాష్ట్రంలోని 90లక్షల రేషన్‌కార్డుదారులందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంపద పెరిగితే ఆ సంపదను ప్రజలకు పంచే ఆలోచనలో మాత్రమే కేసీఆర్ ఉంటాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్య, వైద్య రంగంలో గడిచిన పదేళ్లలో ఎంతో ప్రగతిని సాధించామన్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించే సండ్ర వెంకటవీరయ్య, బాణోత్ హరిప్రియ నాయక్‌లను భారీ మెజారిటీతో అసెంబ్లీకి పంపించాలని పిలుపునిచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 02-11-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం, శరదృతువు, బహుళపక్షం
పంచమి రా.9.52, మృగశిర ఉ.7.54,
వ.మ.1.28-3.10,
దు.ఉ.9.56-10.42
2) మ.2.31-3.17
శుభసమయం ఉ.5.30-5.50, స్వాతి కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు. వివాహ యత్నాలు ఫలిస్తాయి. వస్తు లాభం.

**వృషభం :** సంఘంలో గౌరవం లభిస్తుంది. పలుకుబడి పెరుగుతుంది. వాహన సౌఖ్యం.

**మిథునం :** కాంట్రాక్టులు దక్కుతాయి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**సింహం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**కన్య :** నూతన విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందుతారు. శుభకార్యాలలో పాల్గొంటారు

**తుల :** ముఖ్య నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఆప్తులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**వృశ్చికం :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు పొందుతారు. సభలలో పాల్గొంటారు.

**ధనుస్సు :** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**మకరం :** మిత్రులతో ఏర్పడిన విభేదాలు తీరి ఊరట చెందుతారు. వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కుంభం :** గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. రాజకీయ ప్రచారాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## జైలుకు 'కత్తి దాడి' రాజు

≫ హత్యాయత్నంకు పాల్పడినట్లు తెలిపారు. నిందితుడు రాజు పలు అన్‌లైన్ వెబ్ ఛానల్‌లో పని చేస్తున్నట్లు తెలిసిందన్నారు. విలేకరని చెప్పుకుంటూ బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు వసూలు చేస్తూ జల్సాలకు వాడుకునే వాడని తెలిపారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిని చంపాలనే ఉద్దేశ్యంతో వారం రోజుల క్రితం దుబ్బాక మార్కెట్‌లో కత్తిని కొనుగోలు చేసినట్లు వివరించారు. సూరంపల్లిలో ఎంపిపై కత్తితో దాడి చేయడంతో అక్కడే ఉన్న పార్టీ శ్రేణులు రాజును చితకబాదడంతో గాంధీకి తర లించి చికిత్స చేయించినట్లు పేర్కొన్నారు. అనుపత్రిని డిశ్చార్జ్ కాగానే తొగుట సీఐ కమ లాకర్ ఘటం రాజును అదుపులోకి తీసుకొని విచారించగా ఏదైనా సంచలనమైన సంఘట నచేసి తాను అందరి దృష్టిలో పడాలని ఎంపిపై కత్తితో దాడికి పాల్పడినట్లు అంగీక రించినట్లు తెలిపారు. రాజు సంఘటనకుపాల్పడానికి ఎవరైనా సహకరించారా.. ప్రోత్స హించారని అన్న విషయంపై పూర్తిస్థాయిలో ప్రత్యేక బృందాలతో కేసు విచారణ అన్ని కోణాలలో కొనసాగుతుందన్నారు. సమావేశం లో గజ్వేల్ ఏసీపీ రమేష్ తదితరులు పాల్గొ న్నారు.కాగా నిందితున్న గజ్వేల్‌కోర్టులో ప్రవేశ పెట్టగా 14రోజుల రిమాండ్ విధించడంతో హైదారాబాద్‌లోని చర్లపల్లి జైలుకు తరలించారు.

## బిజెపి విజయం తథ్యం

≫ కదలాడుతుందన్నారు. ఇదేం కొత్త పార్టీ కాదన్నారు. కొంత మంది చేరుతున్నప్పుడు కొంత పెరుగుతున్నట్లు కనిపిస్తుంది. కానీ ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి విశ్వాసం లేదన్నారు. 2014లో కౌన్సిల్‌ఉన్న సభ్యులందరూ టిఆర్ఎస్ పార్టీలో చేరారన్నారు. 2018లో 19 మంది శాసనసభ్యులు కాంగ్రెస్ గెలిస్తే 12 మంది శాసనసభ్యులు మేము పార్టీని రద్దు చేసుకుంటున్నామని, మెర్జ్ చేసుకుంటున్నామని ప్రకటించి, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే టిఆర్ఎస్‌లో కలిపేసిన చరిత్ర అన్నారు. ఎన్ని రకాల కథనాలు వచ్చినా, నూరుశాతం తెలంగాణ ప్రజలు, నిరుద్యోగ యువత, రైతాంగం, మహిళలు బిజెపిని గెలిపించాలనే భావనతో ఉన్నారన్నారు. ఇందులో భాగంగానే గ్రామాలకు పోతున్నప్పుడు మంచి స్పందన వస్తుందన్నారు. అనేక మంది కాంగ్రెస్ నుంచి, బిఆర్ఎస్ నుంచి తమ పార్టీలో చేరుతున్నారన్నారు.

## పోటీలో లేను..

≫ గద్వాల నుంచే వచ్చే ఎన్నికలలో పోటీ చేయనని తాను గతంలో చెప్పానన్నారు. తాను తమ పార్టీ అభ్యర్థుల తరుపున తెలంగాణ వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తానని అన్నారు. ఇప్పటికే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి డా.లక్ష్మణ్‌లు పోటీకు దూరంగా ఉన్నారు.



రామ్మోహన్‌గౌడ్ దంపతులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి హరీష్‌రావు

## రామ్మోహన్‌గౌడ్ దంపతులు తిరిగి బిఆర్‌ఎస్‌లోకి

**వనస్థలిపురం, నవంబరు 1 ప్రభాతవార్త:** ఎల్‌బి నగర్ నియోజకవర్గంలో టికెట్ ఆశించి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ దంపతులు టికెట్ రాకపోవడంతో తిరిగి బిఆర్‌ఎస్‌లో చేరారు. బుధవారం మంత్రి హరీష్ రావు బిఎన్‌రెడ్డినగర్‌లోని రామ్మోహన్‌గౌడ్ నివాసానికి వచ్చి ఆయనతో అరగంటపాటు చర్చలు జరిపి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ రామ్మోహన్‌గౌడ్ ఉద్యమంలో పని చేసాడని, సహచరుడిని కాపాడుకోవాలని వచ్చానన్నారు. కష్టకాలంలో పార్టీకోసం పని చేసాడని, ముక్కుసూటి మనస్తత్వం ఉన్న రామ్మోహన్‌గౌడ్ రెండు సార్లు ఎల్‌బినగర్‌లో టికెట్ ఇచ్చామని, స్వల్ప మెజార్టీతో ఓడిపోయినప్పటికీ పార్టీకోసం పనిచేసి 11 మంది కార్పొరేటర్లను గతంలో గెలిపించుకున్నారని అన్నారు. రామ్మోహన్‌గౌడ్ దంపతులకు బిఆర్‌ఎస్ పార్టీలో సముచిత స్థానం ఇస్తామని, కార్యకర్తలకు న్యాయం చేస్తామని తాను హామీ ఇస్తున్నానని మంత్రి హరీష్‌రావు తెలిపారు. 2026లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా రామ్మోహన్‌గౌడ్‌కు ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తామని, అతని అనుచరులకు తగిన ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌గౌడ్ ముఖ్య అనుచరులు మంత్రి హరీష్‌రావుతో తమ ఆవేదనను వెళ్లబుచ్చడంతోపాటు పార్టీకోసం పని చేసిన తీరును వెల్లడించారు.

# రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వివేక్

### కుమారుడి కోసం చెన్నూరు టిక్కెట్ డిమాండ్, రెండు రోజుల్లో కాంగ్రెస్ తుది జాబితా విడుదల

### వివేక్ రాకతో వెయ్యి ఏనుగుల బలం వచ్చింది : టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 1,ప్రభాతవార్త:** వివేక్ వెంకటస్వామి రాష్ట్రంలోని పార్టీలన్నింటిని తిరిగితిరిగి మళ్ళీ పార్టీ పిరాయించి కాంగ్రెస్‌లో చేరినారు. బుధవారం శంషాబాద్‌లోని నోవాటెల్ హోటల్ లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సమక్షంలో ఆయన చేరినారు. వివేక్ తోపాటు ఆయన కుమారుడు వంశీ కూడా పార్టీలో చేరినారు. వివేక్ తన కుమారుడికి చెన్నూరు టికెట్టు ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే చెన్నూరు టికెట్టు భారతీయ కమ్యూనిస్టు పార్టీకి ఇచ్చేందుకు సూత్రపాయంగా నిర్ణయ జరిగింది. అయితే వివేక్ రాకతో ఆ సీటుపై సిపిఐ ఆశ వదులు కోనే పరిస్థితులు దాపురించాయి. వివేక్ రాజీనామా తో బిజెపికి మరోవైపు కమ్యూనిస్టులకు షాక్ తగిలినట్లైనది. చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తన కుమారుడు వంశీ చేత రాజకీయ ఆరంగేట్రం చేయించాలని ఆయన తహతహలాడుతున్నారు. ఫలితంగా సిపిఐ చెన్నూరు సీటు గల్లంతు అయ్యే అవకాశాలు వున్నాయి. కాంగ్రెస్‌లో చేరిన అనంతరం వివేక్ విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను భారత రాష్ట్ర సమితి నెరవేర్చలేకపోయిందని ఆవేదన చెందారు. కెసిఆర్ కుటుంబం వారి ఆకాంక్షల మేరకు పనిచేస్తుందని ఆరోపించారు.

కెసిఆర్‌ను గద్దె దింపాలన్న లక్ష్యం తోనే కాంగ్రెస్‌లో చేరినట్లు ఆయన చెప్పారు. టికెట్టుఅనేది వ్యక్తిగతంగా తనకు అంత ముఖ్యమైన విషయం కాదని వివేక్ వ్యాఖ్యానించారు.

**వెయ్యిఏనుగుల బలం కాంగ్రెస్‌కు వచ్చింది : టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**

వివేక్ చేరికతో కాంగ్రెస్‌కు వెయ్యి ఏనుగుల బలం వచ్చిందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలం గాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి అధికారంలోకి రావడం ఖాయం అని రేవంత్ జోస్యం చెప్పారు, వివేక్ కాంగ్రెస్‌లో చేరడమంటే ఆయన సొంత కుటుంబంలోకి చేరినట్లు గా వుందని ఆయన అన్నారు. కెసిఆర్‌ను గద్దె దిం చాలంటే అంతా కలిసి కట్టుగా పనిచేయాలని వివేక్‌ను నేను కోరినానని ఆయన దానిని గౌరవించి పార్టీలో చేరారు. గాంధీ కుటుంబంతో వివేక్‌కు అనుబంధం వుంది. వివేక్‌తో రాహుల్ కూడా ఫోన్ చేసి మాట్లాడినారు. కాంగ్రెస్‌లో చేరా లని కోరారు. ఆయనను కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానించామని చెప్పారు. కీలక సందర్భంలో ఆయన కాంగ్రెస్‌లో చేరడం తెలంగాణ ప్రజలకు మేలు జరిగే చర్య అని ఆయన అన్నారు. కాంగ్రెస్ కావాలి కాంగ్రెస్ రావాలి అనే ప్రజల ఆకాంక్షకు అనుగుణ్యంగా వివేక్ చేరినాడు ఇదిపార్టీకి సంస్థాగతంగా బలోపేతం చేయడానికి వీలవుతుంది.

**కొడంగల్ బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు**

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కొడంగల్ నియోజకవర్గం కొడంగల్, బొమ్రాస్‌పేట, దౌలతాబాద్ మండలాలకు చెందిన పలువురు బిఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లోకి చేరినారు. కొడంగల్‌కు చెందిన ఉపసర్పంచ్ దొడ్ల మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ బసవరాజుగౌడ్, వార్డు సభ్యులు బందయ్యగౌడ్, ఆశమ్మ పకీరప్పలకు రేవంత్ కండువకప్పినారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ జిల్లా అధ్యక్షుడు కెఎం ప్రతాప్‌ను ఇంటిలో కలిసి రేవంత్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. రేవంత్ వెంట టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, నర్సరెడ్డి భూపతిరెడ్డి చరణ్ కౌశిక్ యాదవ్ పాల్గొన్నారు.

## నా పోరాటం కెసిఆర్ దోపిడి ఫ్యామిలీపైనే

### బిజెపి నేత విజయశాంతి

**హైదరాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త:** నేను ఏ పదవి ఏనాడు కోరుకోలేదని, ఇప్పటికీ కావాలని అనుకోవడం లేదని బిజెపి నేత విజయశాంతి అన్నారు. బుధవారం బిజెపి నేత విజయశాంతి ఆసక్తికర ట్వీట్ చేశారు. తన 25 సంవత్సరాల రాజకీయ ప్రయాణం, అప్పుడు ఇప్పుడు కూడా ఎందుకో సంఘర్షణ మాత్రమే అన్నారు. తనకు పదవి కావాలని కోరుకోవడం లేదని ఇప్పటికీ అనుకోవడం లేదని, ఇది తెలంగాణ బిడ్డలకు చెప్పాల్సిన సత్యం అన్నారు. మన పోరాటం నాడు దశాబ్దాల ముందు తెలంగాణ ఉద్యమ బాట నడిచినప్పుడు మొత్తం అందరు తెలంగాణ బిడ్డలకు సంక్షేమ తప్ప ఇవాళ్లీ బిఆర్‌ఎస్‌కు వ్యతిరేకం అవుతాం అని కాదు, నా పోరాటం నేడు కెసిఆర్ దోపిడి, కొందరు బిఆర్‌ఎస్ నేతల అరాచకత్వంపై తప్ప, నాతో కలిసి తెలంగాణ ఉద్యమంలో ప్రాణం అడ్డుపెట్టి పనిచేసి బిఆర్‌ఎస్ కార్యకర్తపై మాత్రం కాదన్నారు. రాజకీయపరంగా విబేదించినప్పటికీ అన్ని పార్టీల మొత్తం తెలంగాణ బిడ్డలు సంతోషంగా, సగౌరవంగా ఎన్నటికే ఉండాలని మనఃపూర్వకంగా కోరుకోవటమే నా ఒకే ఒక్క ఉద్దేశ్యం ఎప్పటికీ అన్నారు.

## దోమ మండలంలో రూ. 4 లక్షలు స్వాధీనం




పట్టుబడిన నగదుతో దోమ పోలీసులు

**దోమ,నవంబర్ 1 ప్రభాతవార్త:** ఎన్నికల నియమావళిలో భాగంగావాహనాలు తనిఖీలు జరుపుతున్న సమయములో బుధవారం 4 లక్షల రూపాయలు లభించిన్నట్లు దోమ ఎస్‌ఐ రవిగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పాలెపల్లి గ్రామ చౌరస్తాలో వాహనాలు తనిఖీలు చేయడం జరిగిందని అన్నారు. దోమ నుండి పాలెపల్లి గ్రామానికి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని మోత్కూర్ గ్రామానికి చెందిన మాదాసుమైపాల్ అదే గ్రామానికి చెందిన మాదాసు కమలమ్మ, రాములమ్మలను తన వాహనంపై వెనుకాల కుర్చోపెట్టుకొని వస్తున్నాడు. వారిని తనిఖీలుచేయగా ఇద్దరి దగ్గర నాలుగు లక్షలు లభించినట్లు తెలిపారు. యాభై వేలకు మించి డబ్బులు తీసుకు వెళ్ళితే ఆధారాలు చూపించాలని అన్నారు.



## చంద్రకల్ చెక్ పోస్టులో రూ.4లక్షల50వేలు నగదు సీజ్

### ఇప్పటి వరకు27లక్షల 98వేల నగదు స్వాధీనం

### ఒకే గ్రామానికి చెందిన ఏడుగురిపై కేసులు నమోదు

**దౌల్తాబాద్,నవంబరు 1 ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని చంద్రకల్ గ్రామంలో బుధవారంరోజు 4,50,000 రూ.ల నగదు సీజ్ చేసినట్లు ఎస్సై రమేష్‌కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు-2023 కోడ్ అమలులో ఉన్నందున ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్‌పోస్ట్‌ను దౌల్తాబాద్ మండలం చంద్రకల్ వద్ద ఇప్పటివరకు మొత్తం 27,98,000 రూ.ల నగదు స్వాధీనం చేసుకొని జిల్లా గ్రీవియెన్స్ అధికారులకు(వికారాబద్ కల్కట్టరేట్) అప్పగించడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు 50వేల కన్నా ఎక్కువ నగదును తమతో తీసుకువెళ్లకూడదని మనవి చేస్తున్నామన్నారు. ఎన్నికలు శాంతియుతంగా జరగడం కొరకై కొన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 23 కేసులు, 183లీటర్ల మద్యం సీజ్ చేయడం జరిగిందన్నారు.

## కల్వకుంట్ల 'స్కామ్లేశ్వరం'లో మరో మైలురాయి

### నిన్న మేడిగడ్డ...నేడు అన్నారం

### 'ఎక్స్' వేదికపై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ ట్వీట్

**హైదరాబాద్, నవంబర్ 1,ప్రభాతవార్త:** మేడిగడ్డలో నిన్న అన్నారంలో నేడు అక్కడ కూలుతున్నవి బ్యారేజీలు కాదు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల జీవితాలు అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి "ఎక్స్"వేదికపై టట్వీట్ చేశారు. ప్రాజెక్టులు అంటే నీ ఫామ్ హౌజ్‌కు ప్రహరీ గోడనుకున్నావో... నీ మనవళ్ళు ఆడుకునే ఇసుకగూళ్ళు అనుకున్నావో రూ.లక్ష కోట్ల ప్రజల సొమ్మును మింగేసి నాలుగు కోట్ల జనంనోట్ల మట్టిగొట్టావు వందేళ్ళకు పైగా ఉండాల్సిన నిర్మాణాలు ఇలాకండ్లముందే కొట్టుకుపోవడానికి కారణం మందేసి నువ్వు గీసిన ఆ పనికిమాలిన డిజైన్లు రూ.లక్ష కోట్ల అవినీతి అని ట్వీట్ చేశారు.

## దొంగలను ఓడిద్దాం..తెలంగాణను కాపాడుకుందాం..

### గల్ఫ్ కార్మికుల కోసం 5 వేల కోట్లతో ప్యాకేజీ, సిరిసిల్లలో బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 1, ప్రభాతవార్త:** ఈ ఎన్నికల్లో దోపిడి దొంగలను ఓడించి తెలంగాణను కాపాడుకుంటూ బహుజన రాజ్యాన్ని తెద్దామని బిఎస్పీ రాష్ట్ర అద్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. బుదవారం రాత్రి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సిరిసిల్ల సింహగర్జన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బిఎస్పీ జనాభా నిష్పత్తి ప్రకారం టికెట్లు కేటాయిస్తుందన్నారు. ట్రాన్స్‌జెండర్, బుడిగెజంగాల నుంచి మొదలుకొని అన్ని వర్గాల వారికి బిఎస్పీ టెకెట్లు ఇస్తున్నట్లు తెలిపారు. బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు ఒక్కటేనని భయట కొట్టుకుంటున్నట్లు నటిస్తారని తెలిపారు. పాస్‌పోర్టు బ్రోకర్ నకిలీ కరెన్సీ దొంగ లక్ష 15 వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినట్లు చూపి గంగల ముంచాడని కెసిఆర్‌పై పరోక్షంగా ఆరోపించారు. సరస్వతి బ్యారేజీ కూడ లీక్ అవుతుందని బిఆర్‌ఎస్ ప్రభుత్వం మొత్తం లీకల మయంగా మారిందని దుయ్యబట్టారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ భవిష్యత్తును తాకట్టు పెట్టి భారీ అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే ఎరవల్లి నుంచి చెర్లపెల్లి జైల్ వరకు ఒక రోడ్డు




బుధవారం సిరిసిల్ల సింహగర్జన సభలో మాట్లాడుతున్న ప్రవీణ్ కుమాం

వేస్తామని ప్రవీణ్ కుమార్ తెలిపారు. ముదిరాజ్‌లను అవమానించేలా బిఆర్‌ఎస్ ఒక టికెటు కూడ ఇవ్వలేదని ఉన్న ఒక ఈటెల రాజేందర్‌ను ఓడగొట్టడానికి హుజూరాబాద్‌లో ఐదారు వందల కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. సిరిసిల్లలో పద్మశాలీలకు టికెటు ఇస్తానని బండి సంజయ్ ప్రకటించారని కానీ కెటిఆర్ గెలువాలని వరంగల్‌కు చెందిన రాణిరుద్రమ రెడ్డికి బిజెపి టికెటు ఇచ్చిందని తెలిపారు. బిఎస్పీ అభ్యర్థులు ప్రజల గొంతుకని డబ్బు, మద్యంకు ఆశపడి మన బిడ్డలను రాజకీయంగా చంపవద్దని ఆయన కోరారు. మన బిడ్డలను చంపుకుంటే ప్రగతి భవన్ దగ్గర కాపాల ఉండాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. కెటిఆర్ సిరిసిల్లలో భూములు ఖబ్జ చేసి అమ్ముతున్నాడని ఆరోపించారు. ఐటి శాఖ మంత్రిగా ఉన్న కెటిఆర్ సిరిసిల్లకు ఇప్పటి వరకు ఎందుకు ఐటి కంపనీ తేలేదని ప్రశ్నించారు. బిఎస్పీ అభ్యర్థులు సిరిసిల్ల అభ్యర్థి పిట్టల భూమేష్, వేములవాడ అభ్యర్థి గోలి మోహన్‌లను గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన తరువాత గల్ఫ్ కార్మికులను ఐదు వేల కోట్ల ప్యాకేజీతో ఆదుకుంటామని హామీ ఇచ్చారు. దోపిడీ దొంగలకు నిప్పు అంటుకుంటుందని బిఎస్పీ కార్యకర్తలు సైనికుల్లగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. డబ్బులు ఇస్తే తీసుకుని ఆ దొంగలను ఓడించి తెలంగాణను కాపాడుకుందమన్నారు. బిఎస్పీ అభ్యర్థులను గెలిపించుకుని బహుజనరాజ్యం తెచ్చుకుందామని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు వరదవెల్లి స్వామి గౌడ్, లింగంపెల్లి మదుకర్, అంకని భాను, ఎనగందుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 106 మంది ఎమ్మెల్యేలు కోటీశ్వరులే

### అగ్రస్థానంలో రూ.161 కోట్లతో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే

### అత్యల్పంగా రూ.19 లక్షలతో యాకుత్పురా ఎమ్మెల్యే

### అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిపోర్ట్ వెల్లడి

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** తెలం గాణలోని 119 ఎమ్మెల్యేలలో 90 శాతం అంటే 106 మంది కోటీశ్వరులని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిపోర్ట్ (ఎడిఆర్) సంస్థ వెల్లడించింది. బిఆర్‌ఎస్ పార్టీలో ఉన్న 101 మంది ఎమ్మెల్యేలలో 93 మంది, ఏడుగురు ఎంఐఎం పార్టీ ఎమ్మెల్యేలలో 5 గురు, ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో 4 గురు, ఇద్దరు బిజెపి ఎమ్మెల్యేల ఆస్తులు, అలాగే స్వతంత్ర ఎమ్మెల్యేల సగటు ఆస్తులను డెమోక్రటిక్ రిపోర్ట్ సంస్థ ప్రకటించింది. ఈ రిపోర్టు ఆధారంగా తెలంగాణ సిట్టింగ్ ఎమ్మెల్యేల సగటు ఆస్తి 13.57 కోట్ల రూపాయలుగా ఉంది. ఇక పార్టీల పరంగా చూస్తే బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల సగటు ఆస్తి 14.11 కోట్ల రూపాయలు, ఎంఐఎం పార్టీ ఎమ్మెల్యేల సగటు ఆస్తి 10.84 కోట్ల రూపాయలు, కాంగ్రెస్ ఎమ్మెల్యేల సగటు ఆస్తి 4.22 కోట్ల రూపాయలు, ఇద్దరు బిజెపి ఎమ్మెల్యేల సగటు ఆస్తి అత్యధికంగా 32.61 కోట్ల రూపాయలు, ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేల సగటు ఆస్తి 4.66 కోట్ల రూపాయలుగా ఉన్నట్లు సంస్థ పేర్కొంది. ఇక అత్యధిక ఆస్తులున్న సిట్టింగ్ ఎమ్మెల్యేలలో 161 కోట్ల రూపాయలతో నాగర్ కర్నూలు ఎమ్మెల్యే మర్రిత జనార్ధన్‌రెడ్డి అగ్రస్థానంలో ఉండగా, ఆ తర్వాతి స్థానాల్లో 91 కోట్ల రూపాయలతో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి, 91 కోట్ల రూపాయలతో భువనగిరి ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్‌రెడ్డి ఉన్నారు. కాగా బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆస్తుల విషయానికి వస్తే 41 కోట్ల రూపాయల విలువైనవి ఉండగా, 27 కోట్ల రూపాయలు, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు 23 కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నాయి. హుజూరాబాద్ బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు 56 కోట్ల రూపాయల మేర ఆస్తి ఉంది.

ఇక యాకుత్పురా ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీకి 19 లక్షల రూపాయల విలువైన ఆస్తులతో రాష్ట్రంలోనే తక్కువ ఆస్తులున్న ఎమ్మెల్యేగా ఉన్నారు.

వీరి తర్వాత ఇద్దరు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు రవిశంకట్ సుంకే (చొప్పదండి) 20 లక్షల రూపాయలు, ఆత్రం సక్కు (ఆసిఫాబాద్) దాదాపు 27 లక్షల రూపాయలతో తదుపరి స్థానాల్లో ఉన్నారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టులో విచారణ పెండింగ్ : నాలుగేళ్లు దాటినా దక్కని న్యాయం

**హైదరాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త:** పలువురు ఎమ్మెల్యేలపై హైకోర్టులో దాఖలైన అనర్హత పిటిషన్లు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్నాయి. 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో గెలుపొందిన కొందరు శాసనసభ్యులపై హైకోర్టు లో అనర్హత పిటిషన్లు దాఖలైన విషయం తెలి సిందే. దాదాపు 20కి పైగా పిటిషన్లు దాఖలైనట్లు సమాచారం. శాసనసభ కాలపరిమితి పూర్తి కావడంతో పాటు షెడ్యూల్ కూడా విడుదలైంది. ఈ నెల 3 న నోటిఫికేషన్ విడుదలతో పాటు నామినేషన్ల పర్వం మొదలుకానుంది. కానీ, అన ర్హత పిటిషన్లపై వివాదం మాత్రం పరిష్కా రం కాలేదు. మహబూబ్‌నగర్ నుంచి గెలిచిన శీనివా స్‌గౌడ్‌పై దాఖలైన పిటిషన్‌కు మాత్రం పరిష్కారం లభించింది. అదేవిధంగా గద్వాల శాసనస భ్యుడిగా బి క్రిష్ణమోహన్ రెడ్డి ఎన్నికను సవాల్ చేస్తూ డీకే అరుణ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు క్రిష్ణమోహన్‌రెడ్డిపై అనర్హత వేటువేసింది. దానిపై క్రిష్ణమోహన్‌రెడ్డి సుప్రీం కోర్టులో సవాల్ చేసి స్టే తెచ్చుకున్నారు. అదే విధంగా కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంక టేశ్వర రావుపై కూడా అనర్హత వేటు పడగా ఆయన కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారు. మంత్రులు కరీంనగర్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన గంగుల కమలాకర్, ధర్మపురి నుంచి ఎన్నికైన కొప్పుల ఈశ్వర్, కొడంగల్ నుంచి టీపీసీసీ చీఫ్ ఎ రేవంత్‌రెడ్డిపై గెలిచిన పట్నం నరేందర్‌రెడ్డితోపాటు మరి కొందరు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై ఉన్నత న్యాయస్థానంలో విచారణ ఇంకా విచారణ కొన సాగుతోంది. ఈ నేపథ్యంలో పిటిషనర్లు, ప్రతి వాదులు మళ్లీ ఎన్నికల బరిలో దిగుతున్నారు.

## సిఎం కెసిఆర్‌కు జనం, ఓట్ల మీద నమ్మకం లేదు

### బిజెపి ఎంపి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు జనం మీద, జనం ఓట్ల మీద నమ్మకం లేదని బిజెపి ఎంపి బండి సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సిఎం కెసిఆర్‌పై విమర్శలు గుప్పించారు. కెసిఆర్‌కు వశీకరణ మీద నమ్మకం ఉందన్నారు. నిమ్మకాయలు పెట్టి తాంత్రిక పూజలు చేస్తున్నారన్నారు. పూజలు చేస్తే తప్పులేదు, జనహితం కోసం చేస్తే ఫలిస్తాయి. ఇంకొకరి కోసం చేస్తే పూజలు ఫలించవని, మోటార్లు మునిగిపోతే సిఎం మాట్లాడటం లేదన్నారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోతే మాట్లాడటం లేదన్నారు. అన్నారం లీక్ అవుతుంటే మాట్లా డలేదన్నారు. టెండర్ల సమయంలో మాత్రమే సిఎం కెసిఆర్ మాట్లాడుతున్నారన్నారు. దేశం మొత్తం తిరిగి కాళేశ్వరం గురించి గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. నదులకు నడకలు నేర్పిన నేత అని చెప్పుకున్నా రన్నారు. నదిలో ఇసుక ద్వారా వేల కోట్ల దోపిడి చేశారన్నారు. లీకేజ్, పగుళ్ల విషయంలో సిఎం కెసిఆర్ స్పందించకపోవడం దారుణం అన్నారు.

అసెంబ్లీలో టోపి పెట్టుకుని, కర్రపట్టుకుని ప్రొజెక్టర్ చూపిస్తూ చెప్పిన సిఎంకెసిఆర్, ఇప్పుడు ఎందుకు నోరు విప్పడం లేదన్నారు. కాంట్రాక్టర్లు, కమీషన్ల మీద ఉన్న శ్రద్ద ప్రాజెక్టు నాణ్యత మీద లేదన్నారు. తాంత్రిక పూజలు ద్రవ్యాలు కలపడం కోసమో, కాంట్రాక్టర్ నుంచి కమిషన్‌ల కోసమో ప్రాజెక్టు దగ్గరు వెళ్తారే తప్ప నాణ్యత పరిశీలించడం కోసం కాదన్నారు. నాణ్యత లోపం కారణంగానే ఇది జరిగిందన్నారు. తెలంగాణలో చాలా మంది ఇంజనీర్లు ఉన్నారని, కానీ కెసిఆర్ ఎవరి మాట వినడం లేదని, ఆయనే ఇంజనీర్‌లా వ్యవహరించాలన్నారు. క్షమాపణ చెప్పిన తరువాతే రైతుల ఓట్లు అడగాలన్నారు. ఈ ప్రభుత్వం కట్టిన వంతెనలు కూలిపోతున్నాయని, ప్రాజెక్టులు కుంగిపోతున్నాయన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు అలాగే ఉన్నాయని, ఆ నష్టాన్ని సిఎం కుటుంబం నుంచే రికవరీ చేయాలన్నారు. విద్రోహ చర్య అంటే వైఫల్యం ఎవరిది? బాధ్యత ఎవరిది అంటూ ప్రశ్నించారు.

## ఎన్నికల వేళ పార్టీల అడ్డగోలు పోస్టింగులు..సోషల్ మీడియాపై పోలీసుల నజర్

**హైదరాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ రాజకీయ పార్టీల మధ్య సోషల్ మీడియా వార్ మొదలవడంతో ఈ గొడవలు ఎక్కడా శృతిమించకుండా వుండేందుకు పోలీసులు రంగంలో దిగారు. ఒకప్పుడు ఎన్నికలంటే ప్రత్యక్ష పోరుగానే వుండగా నేడు సోషల్ మీడియా వార్ ప్రధానంగా మారడం తెలిసిందే. ఒక పార్టీమీద మరో పార్టీ నాయకులు తమకు తోచినట్లుగా వ్యాఖ్యలు చేయడం, ఫోటోలు, కార్టూన్లు, కారికేచర్లు వుంచడం విదితమే. దీనివల్ల ఇప్పటికయితే ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకున్నా ఎన్నికలకు ఇంకా 28 రోజుల గడువు వుండడంతో ఈ విషయంలో పార్టీ మధ్య కచ్చితంగా వివాదా లు తలెత్తే వీలుందని అనుమానిస్తున్న పోలీసులు దీనిపై ముందుగానే దృష్టి సారించారు.

రాజకీయ పార్టీల మధ్య కొన్నేళ్లుగా సాగుతున్న సోషల్ మీడియా వార్ రెండుమూడేళ్లుగా కాస్త శృతిమించుతూ గొడవలకు దారితీస్తూ పోలీసు కేసులు, అరెస్టుల వరకు సాగడం తెలిసిందే. ఏడాది క్రితం బిఆర్‌ఎస్ నాయకులపై సోషల్ మీడియాలో వచ్చిన అడ్డగోలు పోస్టింగులు దుమారం రేపడం విదితమే. సిఎం కెసిఆర్‌తో పాటు ఆయ న తనయుడు మంత్రి కెటిఆర్, కూతురు ఎంఎల్‌సి కవితలపై అభ్యంతకరంగా వచ్చిన పోస్టింగులు తీవ్ర వివా దానికి దారితీశాయి. అంతకు ముందు కాంగ్రెస్ నాయకులు ఉత్తం కుమార్ రెడ్డి, వి.హనుమంతరావు, బట్టి విక్రమార్కలతో పాటు మరికొందరిపైనా అభ్యంతకరంగా సోషల్ మీడియాలో పోస్టింగులు వచ్చాయి. తమపై వచ్చిన పో స్టింగులపై బిఆర్‌ఎస్ నాయకుల ఫిర్యాదు మేరకు సిటీ సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టగా మాదాపూర్‌లో గల కాంగ్రెస్ వార్ రూం కేంద్రంగా ఈ పోస్టింగులు వెళ్లినట్లు తేలింది. ఈ ఘటనపై అప్పట్లో కాంగ్రెస్ పార్టీ సలహాదారు సునీల్ కనుగోలుతో పాటు మరికొందరిపై కేసులు నమోదుచేసి విచారించారు. అయితే పోలీసులు తమ వార్‌రూంపై దాడులు చేయడాన్ని కాంగ్రెస్ నాయకులుఖండించారు. చివరకు ఈ వ్యవహారం పోలీసు కమిషనర్ కార్యాలయంవద్ద ధర్నా చేసే వరకు వెళ్లింది. అంతకు ముందు వైకాపా నాయకురాలు షర్మిలతోపాటు ఆమెభర్త అనిల్ కుమార్‌పైన కొందరు ఇష్టానుసారం పోస్టింగులుచేయడం వివాదానికి దారితీసింది. ఇదే సమయంలో పలువురు సినీ నటులు, సెలబ్రటీలపైనా అభ్యంతకర పోస్టింగులు రావడం సంచలనం రేపింది. వీటిపైనా పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో కొన్నింట్లో నిందితులు పట్టుబడగా ఇంకొన్నింట్లో పట్టుబడలేదు. సోషల్ మీడియా వార్ రెండేళ్లుగా రాజకీయ పార్టీల మధ్య మరింత తీవ్రరూపం దాల్చింది. ఒక పార్టీకి చెందిన నాయకులపై వేరే పార్టీ నాయకులు ఇష్టానుసారం పోస్టింగులు పెట్టడం, మహిళా నాయకులను కించపరిచే విధంగా బొమ్మలు వేస్తుండడంతో కొన్ని సందర్భాలలో ఇలాంటివి గొడవలకు దారితీస్తోంది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు 28 రోజుల గడువు వున్న వేళ సోషల్ మీడియా వార్ తీవ్రంగా మారకుండా వుండేందుకు పోలీసులు దృష్టి సారించారు. ఆయా పార్టీల సోషల్ మీడియా విభాగాలు ఇప్పటికే ప్రత్యర్థి పార్టీల నాయకులను టార్గెట్ చేస్తూ పోస్టింగులు పెడుతుండడం ఎక్కువయ్యింది. ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ ఇదిమరింత ఎక్కువయ్యే వీలుంది. ఈ విషయంలో ఆయా పార్టీల నాయకులతో పాటు సోషల్ మీడియా విభాగా లకు నేతృత్వం వహిస్తున్న నాయకులకు పోలీసులు ఇప్పటికే సూచనలు చేశారు. సోషల్ మీడియా పోస్టింగులు వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా వుండకూడదని, మహిళల విషయంలో జాగ్రత్తగా వుండాలని పోలీసులు సూచించారు. ఇదే సమయంలో అభ్యంతకర పోస్టింగులను పోలీసులు గమనించసాగారు. ఈ విషయంలో ఎవరైనా అతికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతున్నారు.

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad

**O.A. No. 660 of 2023**

**Between**
**HDFC Bank Ltd., ...Applicant**
**AND**
**M/s. Sri Laxmi Jewellery Gold & Silver Works ...Defendants**

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**1. M/s. Sri Laxmi Jewellery Gold & Silver Works,** Rep. by its Proprietor Mr. B Brahama Chary, # 9-10/3/1, Near Canara Bank, Gajwel, Siddipet, Telangana - 502278.
**2. Mr. B. Brahama Chary, S/o. Nagabhushanam,** Aged about 43 Years, Occ: Prop. of M/s. Sri Lakshmi Jewellery Gold & Silver Works, R/o. H. No. 9-10/3/1, Block No. 9, Near Canara Bank, Gajwel, Siddipet, Telangana - 502278.
**3. Mr. B Laxman Cahry,** S/o. Nagabhushanam Chary, Aged about 41 years, Occ: Business, R/o. H. No. 4-33-112, Venkateswara Nagar, Jagadgirigutta, Hyderabad - 500037. **Also at:** Mr. B Laxman Chary, # 9-10/3/1, Block No. 9, Near Canara Bank, Gajwel, Siddipet, Telangana - 502278.
**...Defendant/s**

Please take the Summons in the above **O.A. No. 660/2023** filed by the Applicant for Recovery of money of **Rs. 51,56,787.87/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha"** daily newspaper and posted the matter to **11.12.2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **11.12.2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the day **30th of October, 2023.**

(By order of the Court)

**Signature of the Officer**
**Authorised to issue Summons**

వార్త

మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాల మీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.

- థామస్ కార్లైల్

# ఉపాధిని ఉరితాడుగా మార్చొద్దు!

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ధైర్యాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా, మరెన్నిఎదురు దెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెదరడు ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బనైనా తట్టుకోలేడు. తనకుతానుగా సమిధైపోతాడు. అందుకే మానవజీవన పోరాటంలో విశ్వాసం అనేది ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతిని దేశంలో అన్నంపెట్టే రైతన్నలే ఆత్మ గౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు లేరనే నిరాశానిస్పృహలతో తమలో తాము కృంగికృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు. దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో ఆత్మాహుతులైపోతున్నారు. ఎన్ని మాటలు చెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా ఈ మారణహోమం ఆగడం లేదు. రైతుల సంక్షేమమే పాలకుల ధ్యేయమని ఎంతగా చెప్తున్నా, మరెన్ని కార్యక్రమాలు చేపడుతున్నా రైతులు అంతగా విశ్వసించలేకపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా తెలంగాణలో రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలు కొంతవరకు ఊరట కలిగించినా కరెంటుకష్టాలు దాదాపు తొలగించినా ఇవేమీ రైతుల ఆత్మహత్యలను ఆపలేకపోతున్నాయి. అంతకుముందు కూడా రైతులకు సంబంధించి ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ పరికరాలు, తదితర ముడిపదార్థాలు సబ్సిడీ రేట్లకు అందించే కార్యక్రమాలు ఎన్నో జరిగాయి. స్ప్రింకర్లు, డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం సాగించేందుకు ప్రోత్సాహకాల కింద వందల, వేల కోట్లల్లో సబ్సిడీ ఇచ్చారు. అయినా రైతు ఆర్థిక పరిస్థితి ఏమాత్రం మెరుగుపడకపోగా మరింత దిగజారిపోతున్నది. రోజురోజుకు రైతులు అప్పుల సుడి గుండంలో దిగబడిపోతున్నారు. ఈసారి తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి అంత ఆశాజనకంగా లేదు. వాతావరణంలో సంభవిస్తున్న మార్పులు వ్యవసాయంపై తీవ్రప్రభావం చూపుతున్నాయి. మానవ ప్రేరేపిత చర్యల వల్ల పర్యావరణ విధ్వంసం చోటుచేసుకోవడంతో ఆ పరిణామాలు మానవాళిపై పడుతున్నాయి. ముఖ్యంగా వ్యవసాయ రంగం కోలుకోలేకుండాపోతున్నది. ఈ యేడాది నాలుగు నెలలు వర్షాలు పడితే కుండపోత, కుంభవృష్టి, లేదంటే అనావృష్టి అన్నట్లుగా సాగింది. అదనులో పడాల్సిన వర్షాలు కురియకపోవడంతో రైతులుపడిన ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. తెలంగాణ రాష్ట్రంలో జూన్ నుంచి సెప్టెంబరు వరకు 734 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, పదిశాతం అధికంగానే కురిసినా ఎనిమిది జిల్లాల్లో లోటు వర్షపాతమే ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ముఖ్యంగా ఈ యేడాది సముద్రాల ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటు చేసుకున్న క్రమంలో నైరుతి రుతుపవనాలపై ప్రతికూల ప్రభావం ఉంటుందని వాతావరణ శాస్త్రజ్ఞులు అంచనా వేశారు. అసలు నైరుతిరుతుపవనాలు రావడమే ఆలస్యమైందని చెప్పొచ్చు. జూన్ మొదటివారం వరకు రావాల్సిన నైరుతిరుతుపవనాలు మూడోవారానికి కాని విస్తరించలేదు. ఇక జులైలో గోదావరి పరివాహక ప్రాంతంలో భారీగా వర్షాలు ముంచెత్తాయి. చెరువులు, కుంటలు, మధ్యతరహా ప్రాజెక్టులన్నీ నీటితో కళకళలాడాయి. ఇంకొకవైపు కృష్ణాపరివాహక ప్రాంతంలో వానలు లేక వెలవెలపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో కరవు పరిస్థితులు నెలకొన్నట్టు వార్తలు అందుతున్నాయి. ఏదిఏమైనా ప్రభుత్వ విధానాల ఆచరణలో జరుగుతున్న అవకతవకలకు ప్రకృతి సహకరించకపోవడంతో రైతుల బతుకులు ఛిద్రమవుతున్నాయనేది కాదనలేని వాస్తవం. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కూడా గిట్టుబాటు కావడం లేదు. పెరిగిన పెట్టుబడి ధరలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు పొంతన లేకుండాపోతున్నది. ఈ యేడాది ఖర్చులు మరింతగా పెరిగిపోయాయి. కూలీల రేట్లు, ఎరువుల ధరలు అందుకోలేనంతగా పెరిగాయి. దీంతో నష్టాలుభరిం చలేక రైతుల్లో నిరాశానిస్పృహలు వ్యక్తమవుతున్నాయి. ఈ కనీస మద్దతు ధర ఏ ప్రాతిపదికపై నిర్ణయిస్తారో ఖర్చులు ఎలా అంచనా వేస్తారో ఎవరికీ అర్థంకానీ నిగూఢ రహస్యంగా మారిపోయింది. కనీస మద్దతు ధరను నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణిత నమూనా లేదని వ్యవసాయ ఉత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌కు 1998లో భానుప్రతాప్ సింగ్ కమిటీ అధికా రికంగా ప్రకటించింది. పూర్వాపరాల్లోకి వెళ్లితే 1967లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా' కమిటీ సిఫార్సు మేరకు వ్యవసాయ ఉత్పత్తుల ధరల కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తర్వాత కాలంలో వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులకు అను గుణంగా డాక్టర్ సేన్ కమిటీ సూచనల మేరకు 'వ్యవసాయ ఉత్పత్తుల వ్యయాల ధరల కమిషన్'ను ఏర్పాటు చేశారు. మద్దతు ధరను నిర్ణయించడంలో కీలకపాత్ర వహించేది ఈ కమిషనే. ఏదిఏమైనా ఈ విధానం అమలులో ఉన్న లోపాల కారణంగా రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధర లభించడం లేదనేది వాస్తవం. ఒకపక్క అభివృద్ధిచెందిన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు లెక్కకు మించిన ప్రోత్సాహకాలతో ఆయా దేశాల రైతులు ఉత్పత్తుల్లో మునిగి తేలుతుంటే మన దేశంలో ప్రోత్సాహకాల కొరత, కాలం చెల్లిన వంగడాలు, పాత పద్ధతులతో వ్యవసాయరంగం కుదేలైపోతున్నది. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు. వారికి ఉన్న ఒక్క ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

నాలుకను అదుపులో ఉంచితే ప్రపంచమే నీ వశం అవుతుంది.



సత్యసాయి బాబా

మాటలతో నీ శక్తిని వ్యర్థం చేయక కార్యరూపంలో సాధించి చూపెట్టు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### బాలలతో భిక్షాటన

మానవ జీవితంలో వైవాహికబంధం ఎంతో ప్రాముఖ్యతగలది. అందులో సంతానాన్ని కలిగి ఉండడం చాలా సంతోషకరం. పిల్లలసౌభాగ్యం అందరిలో కొందరికి ఉండకపోవచ్చు. ఇందులో పేద, ధనికఅనే తేడా ఉండదు. అయితే పేద, మధ్యతరగతి లోని కొందరు వాళ్ల పిల్లలను భిక్షాటన చేయిస్తున్నారు. అందుకు ప్రసిద్ధ దేవాలయాలు, రద్దీ ప్రాంతాలు, రోడ్లు ఎంచుకుంటున్నారు. ఆ చిన్నారులకు స్వాతంత్ర్య సమరయోధుల, దేవతా మూర్తుల రూపాల్లో వేషధారణ చేస్తున్నారు. ఇక్కడ నాలుగు నుంచి పది ఏళ్లలోపు బాలలు ఉండడం బాధాకర విషయం. తల్లిదండ్రులకు పనిపాట, చేతకాక రోడ్లపై చిన్నారులను నిల్చోబెట్టి అడుక్కునేలా చేస్తున్నారు. పండుగలు, పర్వదినాలు, బ్రహ్మోత్సవాల సమయాల్లో ఇదికన్పిస్తుంది. తాజాగా ఇలాంటి దృశ్యమే విజయవాడలో కనకదుర్గా ఆలయానికెళ్లే దారిలో కెనాల్ రోడ్డులో కన్పించింది. ఇలా చేయడం వల్ల పిల్లల శ్వాసకోశ, ధ్వని, వాయుకాలుష్య, ఇతరవ్యాధులబారినపడే ప్రమాదం ఉంది. ఇటువంటి వాటిని స్థానిక పోలీసులు, సామాజిక కార్యకర్తలు సర్కారు దృష్టికి తీసుకెళ్లాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### వ్యసనాలకు గురవుతున్న యువత

సృష్టిలో తెలివైన వాడు మానవుడు. కానీ వ్యసనాల బారిన పడి కష్టాలు కొనితెచ్చుకుంటున్నాడు. పొగతాగడం, మద్యం, డ్రగ్స్ ఒక్కటేమిటి అన్ని చెడు అలవాట్లకు బానిసై జీవితాన్ని అంధకారంలోకి నెట్టుకుంటున్నాడు. స్నేహితులతో పార్టీ పేరుతో సరదాగా ప్రారంభించి క్రమేణా నెలకొకసారి, వారానికి ఒకసారి తరువాత ప్రతిరోజూ మద్యం తీసుకొని కుటుంబం, సంఘంలో చులకన అవుతూచివరికి సమాజానికి పట్టిన చీడపురుగులవుతున్నాడు. మహానుభావుల అడుగుజాడల్లో నడుస్తూ అందరికి ఆదర్శంగా జీవించాలి.

-ఆర్ వెంకటేష్ చరణ్, బెంగళూరు

### పెరుగుతున్న వాహనాల తనిఖీలు

ఎన్నికలసమయంలో పోలీసుసిబ్బంది డబ్బు, మద్యం అక్రమ రవాణా నివారించడానికి గాను అనేక చోట్ల వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుంది. ఇదినిత్యం కొనసాగాలి. దీనివల్ల అక్రమరవాణా నివారించవచ్చు. వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్లు, వాహన లైసెన్స్, ట్రాన్స్‌పోర్ట్ నిబంధనలు పాటించనివారికి జరిమానా విధించాలి. ఎన్నికల సమయంలోనేకాకుండా ట్రాన్స్‌పోర్ట్‌అధికారులు వాహనాల తనిఖీలను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### ఏదీ ప్రయాణీకుల భద్రత?

ఈ మధ్య తరచుగా రైల్వేప్రమాదాలు జరగడంతో ఎంతో మంది ప్రయాణికులుప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రమాదాలుమానవ తప్పిదమా లేక సాంకేతిక లోప నిర్లక్ష్యమా? వందే భారత్ లాంటి అత్యంత ఆధునిక రైళ్ల ప్రవేశపెట్టిన సంతోషం తరచు జరిగే రైల్వే ప్రమాదాలతో ఆవిరైపోతుంది. ప్రమాదాలు జరగకుండా అట్టహాసంగా చెప్పుకున్న కవచ్ ఎందుకు అన్ని రైళ్లకు వినియోగానికి తీసుకురాలేదో అర్థంకాదు. రైల్వేశాఖ వారు చాలా వరకు రాయితీలు ఆపివేయడంతో ఆదాయం పెంచుకున్నారు. మరి భద్రత గురించి తీవ్ర చర్యలు తీసుకోవడం లేదు. తరచు ప్రమాదాలు జరగడంతో కారణం ఎక్కడ ఉందో సరిగ్గా తెలుసుకొని తిరిగిజరగకుండా చూసే ఎలాంటిప్రయత్నాలు లేవు. నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్య ఎందుకు లేదు? అధికారుల్లో సాంకేతిక పరిజ్ఞానం లేదా? రైల్వేశాఖను పూర్తి ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. లేకపోతే ప్రమాదాలతో ఇంకా ఎంతో మంది ప్రయాణికులు ప్రాణాలు పోగొట్టుకోవాల్సి వస్తుంది.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ జిల్లా

### ప్రకృతి వ్యవసాయమే మేలు

ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్.ఏ.ఓ) అందించిన పక్కా సమాచారం ప్రకారం ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఆహారంలో ఉన్నపోషకాలలో మూడింట ఒకవంతుకన్నా తక్కువ పోషకాలు మాత్రమే రసాయన వ్యవసాయంలో పండించిన ఆహారంలో ఉంటాయని పలు పరిశోధనల్లో తేలింది. ఎందుకంటే రసాయన వ్యవసాయం చేసేభూముల్లో మట్టిగట్టిపడిపోతుండటం, భూమి బండబారిపోతుండడంతోపంట మొక్కలవేర్లు కేవలం10 నుంచి 20సెంటీమీటర్ల వరకే చొచ్చుకు వెళ్ల గలుగుతుండడంతో పోషకాలవిలువ, లభ్యత కూడా ఆ మేరకు తగ్గిపోతున్నది. అదే ప్రకృతి వ్యవసాయ భూముల్లో పంటల వేర్లు రెండు మీటర్ల వరకు చొచ్చుకు వెళ్లడం వలన ఆ మేరకు పోషకాల సాంద్రత తోపాటుఉత్పాదకత కూడా పెరుగుతుంది. ఓల్డ్‌ఈజ్ గోల్డ్ అన్న తరహాలోప్రకృతి వ్యవసాయానికి జై కొట్టాలి.

-బుగ్గన మధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### నాయకుల తీరు మారాలి!

నాయకులు అనేవారు సామాన్య, పేద ప్రజానీకానికి పెన్నిధిగా నిలవాలి గాని వారి పాలిట శాపంగా మారకూడదు. ఈరోజు మీరు అనుభవించే పదవులు, మంది మార్బలాలు శాశ్వతంకాదు. పదవిలో ఉన్నప్పుడే న్యాయబద్ధమైనపాలన ప్రజలకు అందిస్తే రేపు పదవిలో లేనప్పుడు కూడా వారు మిమ్మల్ని ఎంతో గౌరవిస్తారు.

-ఎన్. రామకృష్ణ, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఎన్నికలపై ప్రజల ధోరణిలో మార్పురావాలి

*ఎన్నికల ప్రకారం ఏర్పడిన ప్రజాస్వామిక ప్రభుత్వాలైనా సక్రమంగా విజయవంతంగా పనిచేయాలంటే దేశంలో స్థిరమైన పౌరసమాజం ఒక అంకుశం మాదిరిగా నిరంతరం పని చేయవలసి ఉంది. కానీ ఇప్పటికే ఏర్పడి, కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న పౌరసమాజ వ్యవస్థ కార్యకలాపాలు అటు ప్రభుత్వానికి, ఇటు దేశ పౌరులకూ దిక్సూచిగా పనిచేయడానికి వీలైన వాతావరణం ప్రస్తుత పాలనా వ్యవస్థలో మృగ్యమైపోతోంది. భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం, పౌరహక్కుల రక్షణ కోసం రాజ్యాంగం లిఖితపూర్వకంగా హామీపడింది.*



డా.జి.వి. వెన్నెల

ప్రజలు అందించిన అధికారాన్ని స్వప్రయోజనాలకు వాడుకుంటూ ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే వారి పక్షాన గొంతెత్తాల్సిన బాధ్యత పౌర సమాజంపై ఉంది. పౌరసమాజం అంటే ప్రజలే. స్వాతంత్ర్యం ముందు నుంచీ పౌర సమాజం తన బాధ్యతను నిర్వర్తిస్తోంది. ప్రజలందరూ మెరుగైన పౌర సమాజం ధ్యేయంగా ప్రగతిశీలవైపు మళ్లేలా చేయడం ప్రధాన లక్ష్యంగా పౌర సమాజం పనిచేయాలి. రాజ్యాంగం పౌరులందరికీ కల్పించిన మానవ హక్కులు పని హక్కు, జీవించేహక్కు వంటి వాటి విషయంలో ప్రభుత్వాలు ఉల్లంఘనలకు పాల్పడకుండా చూసే వ్యవస్థ పౌరసమాజం, బడుగు, బలహీనవర్గాల ప్రయోజనాలు వెన్నుదన్నుగా నిలవడం, దగాపడిన ప్రజలకు అండగా ఉండటం, వీరి హక్కులను కాపాడడం కూడా పౌరసమాజం లక్ష్యంగా ఉంటుంది. ప్రగతిశీల సమాజం కోసం ప్రజా సంఘాలు, భావ సారూప్యత కలిగిన పౌర సంఘాలు భుజం, భుజం కలిపి నడవాలి. పౌర సమాజంలో అన్నివర్గాల ప్రజలు చెరోవైపు నిలుస్తున్నారు. అధికారంలోని వారు హక్కులను కాలరాయడం, పత్రికా స్వేచ్ఛపై దాడిచేసి భావస్వేచ్ఛను బజారుకీడుస్తున్నాయి. ప్రభుత్వం దాడి కన్నా ప్రమాదకరమైన ధోరణి పెట్టుబడిదారీ వ్యవస్థకు పొంచి ఉన్నది. అదే పౌర సమాజాన్ని శాసిస్తోంది. మెజారిటీ ప్రజల భావాలను, మైనారిటీగా ఉన్న పెట్టుబడిదారులు శాసించే స్థాయికి చేరింది. దేశంలో ఎదుగుతున్న పౌర సమాజాన్ని క్రమంగా నిర్వీర్యం చేసే ఎత్తుగడలూ, వ్యూహాలూ శరవేగంగా అమలులోకి వస్తున్నాయన్న గుర్తింపు నేటి అవసరం. ప్రజా బాహుళ్యానికి చెందిన సర్వ విభాగాలను ఈ స్పృహ ఆచరించవలసిన సమయమిది. అసలు పౌర సమాజం నిరంతరం జాగరూకమై ఉండవలసిన అవసరం ఉంది. ప్రజలు ప్రశ్నించే అవకాశాన్ని ఇవ్వకుండా ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారంగానే ఉద్యమకారులపై కేసులు బనాయించి ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్నది. ప్రభుత్వం చెబుతున్నదే అభివృద్ధి అని, కాదని ధిక్కరిస్తే ఆగ్రహానికి గురి కావాల్సిందేననే తీరుగా పాలకులున్నారు. ప్రజల పక్షాన నిలబడి, పాలకులు స్వీయ లబ్ధికోసం చేసే పనులను ప్రజలు సమూహాంగా ప్రశ్నించాలి. దేశంలో సమస్యలు పెరిగాయి. ప్రజలను తట్టిలేపాల్సిన సమయం వచ్చింది. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. వైరుధ్యాలు ఎక్కువయ్యాయి. ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, దేశ సమగ్రత, మహిళా సాధికారత, పర్యావరణం అన్నీ నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్‌ల ప్రయోజనాలకు దేశాన్ని తాకట్టుపెట్టారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఉద్యోగం లేక నిరుద్యోగులు, సంపాదన లేక చిరువ్యాపారస్తులు, గిట్టుబాటు కాని వ్యవసాయంతో రైతులు ఎదుగుబొదుగూ లేని కార్మికులు, నాణ్యత లేని విద్యావ్యవస్థతో విద్యార్థులు, భరోసా లేని అసంఘటిత రంగ వృత్తిదారులు, అధిక పన్నుల విధానాలతో నిండా మునిగిన చేనేతలు ఇలా అన్నిరంగాలలో దారిద్ర్యం తాండవిస్తుంది. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ప్రాంప్ట రిపేయిమెంట్ ఇన్సెంటివ్, పంట నష్టం ఇవ్వరు కానీ బడా పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్లు రైటాఫ్ చేస్తారు. నోట్ల రద్దుతో ప్రజలను బజారుకీడ్చిన ఘనత మనది. జిఎస్టీతో అన్ని రంగాల ప్రజలను క్షోభకు గురిచేశారు.



ఇడి, సిబిఐ, ఎన్నికల కమిషన్ అన్నీ చెప్పుచేతల్లో పెట్టుకుని ఎమోషనల్ బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నారు. ఎన్నికల ఈవెంట్ మేనేజ్‌మెంట్‌తో స్ట్రాటజిస్ట్‌లతో, పోల్ మేనేజ్‌మెంట్, ఎలక్షన్ ఇంజినీరింగ్, సోషియల్ ఇంజినీరింగ్‌తోపాటు డబ్బు, మద్యం విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ ఎవరికి ఎంత ఇచ్చారని ప్రజలతో చెప్పిస్తున్నారు. ప్రజాస్వామ్యం పరిహసించే విధంగా వీటిని పదేపదే ప్రసారం చేస్తూ ప్రజలు రాజకీయాలంటే ఈసడించుకునే విధంగా తయారవుతున్నారు. మరోవైపు పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవడం లేదు. నమోదు చేసుకున్నవారు కేవలం నలభై లేదా యాభై శాతం మండలి ఎన్నికల్లో పాల్గొంటున్నారు. ఒకప్పుడు కేవలం సంపన్న వర్గాలు కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేసేవారు. ఇప్పుడు అన్ని వర్గాలు కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేసి తమ కులస్తుడిని బరిలో దింపాలని చూస్తున్నారు. ప్రభుత్వాలు పత్రికలు, మీడియా తమ చెప్పుచేతల్లో ఉండాలని కోరుకుంటాయి. వాటి లక్ష్యాలు వేరు. ప్రజలు దీన్ని గుర్తించాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో పౌరసమాజం, పత్రికలు కలిసి పని చేయాలి. కులవివక్ష, మతోన్మాదం, విలువల విధ్వంసం, దళితులపై హింస జరుగుతున్నది. వీటిని వెలికి తీసి ప్రజాక్షేత్రంలో నిలబెట్టాల్సిన బాధ్యత పౌరసమాజంపై ఉన్నది. సోషల్ మీడియాలో ప్రజల పాత్రపెరగాలి. అబద్ధాలు, అభూత కల్పనలు, అవాస్తవాలు, అశ్లీలత, అహింస, కల్పిత వార్తాల ద్వారా సమాజంలో చీలికలు తెస్తారు. ఎన్నికల ప్రకారం ఏర్పడిన ప్రజాస్వామిక ప్రభుత్వాలైనా సక్రమంగా విజయవంతంగా పనిచేయాలంటే దేశంలో స్థిరమైన పౌరసమాజం ఒక అంకుశం మాదిరిగా నిరంతరం పని చేయవలసి ఉంది. కానీ ఇప్పటికే ఏర్పడి, కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న పౌరసమాజ వ్యవస్థ కార్యకలాపాలు అటు ప్రభుత్వానికి, ఇటు దేశ పౌరులకూ దిక్సూచిగా పనిచేయడానికి వీలైన వాతావరణం ప్రస్తుత పాలనా వ్యవస్థలో మృగ్యమైపోతోంది. భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం, పౌరహక్కుల రక్షణ కోసం రాజ్యాంగం లిఖితపూర్వకంగా హామీపడింది. అయితే వాక్, సభా స్వాతంత్ర్యానికి భంగం కలిగించే రీతిలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న నాయకుల నోటి నుంచి ప్రకటనలు వెలువడుతున్నాయి. ఈ ధోరణిని నాయకులు ఆచరణలో ప్రదర్శిస్తున్నారు. ఈ ధోరణులకు ముకుతాడు వేయాల్సిన బాధ్యత పౌరసమాజ వ్యవస్థదే. అధికార, అనధికార, పాలక, ప్రతిపక్షాల నుంచి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు పారదర్శకంగా, జవాబుదారీతనంతో నడుచుకునే విధంగా చేయడంలో కూడా పౌరసమాజ వ్యవస్థదే కీలకపాత్ర. పౌర సమాజ సంఘాలు, పత్రికలు, మేధావులు అభ్యుదయాన్ని కాంక్షించాలి. కానీ నేటి పరిస్థితి, పాలకవర్గాల ధోరణులు దీన్ని మరో కోణంలో వాడుకుంటున్నాయి. ప్రజలను కులం, మతం, ప్రాంతం రొంపిలోకి దింపి పబ్బం గడుపుకుంటున్నారు. ఇది ప్రమాదకర ధోరణి. ప్రజలలో చైతన్యం తీసుకురాకుండా సివిల్‌సొసైటీ నేడు వివిధ స్థాయిల్లో అదిరింపులు, బెదిరింపులు ఎదుర్కొంటోంది. దేశం నలుమూలల్లో ప్రభుత్వస్థాయిలో రహస్యంగా డజన్లకొద్దీ సామాజిక కార్యకర్తలను, మానవ హక్కుల పరిరక్షణా సంస్థల నాయకుల్ని, సివిల్ సొసైటీ కార్యకర్తల్ని (డాక్టర్ పన్సారే, ప్రొఫెసర్ కల్బుర్గీ, దభోల్కర్, గౌరీ లంకేశ్, స్టాన్‌స్వామి)హతమార్చిన హంతకుల ఆచూకీ తెలియకుండా జాగ్రత్తపడ్డాయి. ఇంతకుముందెన్నడూ లేనంత స్థాయిలో పాలకశక్తులు పౌరజీవనంలో ప్రతికోణంలోనూ ప్రజల ఆహార అలవాట్లు, మత విశ్వాసాలలో, వస్త్రధారణలో జోక్యం చేసుకునే విధానానికి తెరలేపి, సెక్యులర్ వ్యవస్థ మౌలిక ప్రయోజనాలనే దెబ్బతీస్తున్నాయని గ్రహించాలి. ఈ విషయంలో స్వామి వివేకానంద, పండిత మదన్‌మోహన్ మాలవీయ సమతుల్యమైన ధోరణి ప్రస్తుతపాలనా విధానాలకు విరుద్ధంగా ఉందనిచెప్పాలి. పౌర ప్రజాసంఘాలమధ్య కలిసిపోదాం కలుపుకుపోదాం అన్నధోరణిఉండాలి. భావస్వరూప్యత కలిగిన వ్యక్తులు, సంఘాలు, సంస్థలు, పార్టీలు ఏకతాటిపైకిరావాలి. ●

(రచయిత: కంటోన్మెంట్ అభ్యర్థి)

# ప్రపంచశాంతి ఉంటేనే మానవ మనుగడ

డా.కోలాహలం రామ్ కిశోర్

యుద్ధం అనేది మానవ నాగరిక చరిత్రలో వినాశకరమైనది. అనేకుల జీవితాలలో ఎవరూ తీర్చలేని విషాదాన్ని నింపే విపత్తు. ఇరుపక్షాల మధ్య లేదా బహుపక్షాల మధ్య తలెత్తే సమస్యలను ప్రశాంతంగా సహేతుకంగా ఆలోచించి, విజ్ఞతతో, కొంత త్యాగాలతో పట్టువిడుపులతో వ్యవహరిస్తే ఎలాంటి సమస్యకైనా సాధ్యమైనంత తక్కువ నష్టాలతో పరిష్కారాలు వెతకవచ్చు. కానీ మానవ స్వార్థపూరిత అతి ఆశ, అంతా తనకే చెందాలనే ఇరుకు మనస్తత్వం, బలమైన సైనిక శక్తి, వినాశనకరమైన ఆయుధాలతో, అహంకారం పెరిగి చిన్న విషయాలు కూడా యుద్ధాలు తలెత్తడానికి మూలకారణాలవుతాయి. మనం ప్రశాంతంగా జీవిస్తూ, ఆర్థికంగా వస్తుసంచాయన్ని పెంచుకుంటూ సంపన్నం అవుతున్నప్పుడు ప్రపంచంలో ఏదో మూల స్వార్థపూరిత, అసూయాశక్తుల నుండి యుద్ధ భయం వెంటాడుతూనే ఉంటుంది. ఫలితంగా యుద్ధాల నేపథ్యంలో జరిగేది, ఒరిగేది మాన, ప్రాణాల హననం. సంపద విధ్వంసం, బాధిత కుటుంబాల విషాదం. విజేతల మోముపై అహంకార వికటాట్టహాసం తప్ప మరొకటి కనిపించదు. బాధిత కుటుంబాలలో తీరని దుఃఖాల జాడను వదలివేస్తుంది. ఈ కథనంలో యుద్ధాల మూల కారణాలను అన్వేషణ చేస్తే వ్యక్తులు, సమాజాలు, దేశాలపై మరీ ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా తీవ్ర సంక్షోభాలు సంభవిస్తాయి. ప్రాదేశిక వైరుధ్యాలు చాలా కాలంగా యుద్ధాలకు ఆజ్యం పోస్తున్నాయి. భూమిపై లభించే వనరులతోపాటు, భూగర్భంలో లభించే వనరులు, వ్యూహాత్మక స్థానాల కోసం అన్వేషణ, దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచుతుంది. కాశ్మీర్ ప్రాంతంపై భారత్, పాకిస్థాన్ మధ్యజాతుల ఆధిపత్య ధోరణుల వల్ల తలెత్తే ఘర్షణలే ఇందుకు ఉదాహరణ. అలాగే పాలస్తీనా ఇజ్రాయెల్ మధ్య ఆయిల్ రాజకీయాలు, జెరుసలేంపై ఆధిపత్యం కోసం సంఘర్షణ కొనసాగుతుంది. రాజకీయ లేదా మత విశ్వాసాల వంటివి కూడా సైద్ధాంతిక అసమానతలు తరచుగా సంఘర్షణకు దారితీస్తాయి. యునైటెడ్ స్టేట్స్, సోవియట్ యూనియన్ మధ్య ప్రచ్ఛన్న యుద్ధం ఒక ప్రధాన చారిత్రక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. విరుద్ధమైన రాజకీయసిద్ధాంతాల, ఆచరణల సంఘర్షణే దీనికి ప్రధాన కారణం. ఆర్థిక అసమానతల వల్ల కీలకమైన వనరులను పొందేందుకు లేదా ఆర్థిక ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు దేశాలను యుద్ధ క్షేత్రంలోకి నెట్టివేస్తాయి. ఉదాహరణకు 20వ శతాబ్దంలో పైకి ఎన్నికారణాలను, కారకాలను పేర్కొన్నప్పటికీ జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలు, చాలా వరకు ఆర్థిక వైరుధ్యాల వల్లే సంభవించాయి. జాతీయవాదం, కొన్ని అంశాలలో ఏకీకృతం అయితే, ఇతర దేశాల పట్ల శత్రుత్వాన్ని కూడా పెంచుతుంది. యుద్ధం అత్యంత విషాదకరమైన పరిణామం. మానవ ప్రాణాలను కోల్పోవడం, సైనికులు, పౌరులు ఒకే విధంగా బాధపడతారు. అమాయకుల జీవితాలు తరచుగా ఎదురు కాల్పుల్లో చిక్కుకుంటాయి. వందల వేల మంది ప్రాణాలను బలిగొన్న సిరియా అంతర్యుద్ధం, వియత్నాం యుద్ధం, కొరియా యుద్ధం, రష్యా ఉక్రెయిన్, పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రపంచం దీనినే చూపిస్తుంది. యుద్ధాలు భయంకరమైన ఆర్థిక పరిణామాలను కలిగి ఉంటాయి. అవి అన్ని రకాల వనరులను హరించివేస్తాయి. విద్య, వైద్య వాణిజ్య వ్యాపారానికి సంకెళ్లను వేస్తాయి. అభివృద్ధికి తిరోగమన మార్గాన్ని కలిగిస్తాయి. యుద్ధాల వల్ల ఆర్థిక నష్టం, విలువైన మానవ వనరుల నష్టం, ప్రపంచ ఉన్నత నాగరికతా వ్యవస్థలపై చూపే ప్రభావం కొన్నిసార్లు అంచనాలకు కూడా అందదు. యుద్ధాలు తరచుగా రాజకీయ అస్థిరతకు దారితీస్తుంది. దేశాలను పునర్నిర్మించడం సవాలుగా మారుతుంది. ఈ రోజు ప్రపంచ శాంతి అత్యవసరం. దేశాల మధ్య ద్వంద్వ యుద్ధాలు ప్రపంచ యుద్ధాలుగా రూపొందకుండా చూడాల్సిన బాధ్యత అంతర్జాతీయ సంస్థలపై, ఐక్యరాజ్య సంస్థలపై, రాజకీయ దేశాధినేతలపై ముఖ్యంగా ప్రపంచ పౌరుల ప్రజాభిప్రాయవేదికలపై, మీడియా సంస్థలపై ఎక్కువగా ఉంది. ●

# నానాటికి పత్రికా స్వేచ్ఛ నీటిమూటేనా?



రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియారంగానికి కష్టకాలం దాపురించింది. మీడియాకు స్వేచ్ఛ, జర్నలిస్టులకు రక్షణ ఎండమావులే అవుతున్నాయి. గత కొన్నేళ్లలో ప్రపంచంలోని పలు దేశాలలో దాదాపు వెయ్యిమంది జర్నలిస్టులు విధి నిర్వహణలో హత్యకు గురయ్యారు. మనదేశంలోనూ హత్యలకు, చిత్రహింసలకు, దాడులకు గురవుతున్న సంఘటనలు లేకపోలేదు. మే 3వ తేదీ ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం, నవంబరు 2న జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం. నవంబరు 16న భారత పత్రికా దినం. ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితుల్లో మార్పు రాకపోవడం విచారకరం. జర్నలిస్టుల రక్షణకు చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. నవంబరు 2వ తేదీ దినం విషయానికి వస్తే అంతర్జాతీయ భావ ప్రకటనా స్వేచ్ఛ పరస్పర మార్పిడి (ఇంటర్నేషనల్ ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ ఎక్ఛేంజ్-ఐఎఫ్ఇఎక్స్)అనే ఒక ప్రపంచ పౌర సంస్థల యంత్రాంగం ప్రతి యేడాది నవంబరు 2న జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం 2011లో నిర్ణయించింది. ఆ తేదీని ఎందుకు ఎంచుకున్నారంటే 2009 నవంబరు 23న ఫిలిప్పీన్స్‌లోని మాగుయిండానా ప్రాంత గవర్నర్ ఎన్నికల్లో ఒక అభ్యర్థి నామినేషన్ పత్రాలు దాఖలు చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు కొందరితోపాటు, వార్తా సేకరణకై పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు కూడా వెళ్లారు. వారి వాహన శ్రేణిపై విరుచుకుపడిన సాయుధ ముఠా, వారందరినీ అభ్యర్థి మద్దతు దారులుగా భావించి కిడ్నాప్ చేసి కాల్చిచంపింది. ఈ దారుణకాండలో 58 మంది మరణించగా వారిలో 34 మంది జర్నలిస్టులే ఉన్నారు. 2013లో ఐఎఫ్ఇఎక్స్ సభ్యులు, భావ ప్రకటనా స్వేచ్ఛను కోరుకునే పౌర సమాజ కార్యకర్తల వినతి, పరిస్థితి తీవ్రత మేరకు 2013 డిసెంబరులో ఐక్యరాజ్య సమితి 70వ వార్షికోత్సవం సందర్భంగా జనరల్ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించి నవంబరు రెండవ తేదీని జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం పాటించాలని నిర్ణయించింది. అదే సంవత్సరం నవంబరు రెండున మాలీ దేశంలో వార్తల సేకరణకు వెళ్లిన ఇద్దరు ఫ్రెంచి జర్నలిస్టులు ఘిస్‌లైన్ డ్యూపాంట్, క్లాడె వెర్లోన్‌లను హత్య చేశారు. అప్పటి నుంచి జర్నలిస్టుల మీద నేరాలు చేసిన వారెవరినీ వదలవద్దంటూ ఐఎఫ్ఇఎక్స్ సంస్థ ప్రతి యేటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. యేటా ఆ రోజు ఐరాస సభ్య దేశాలు తమ దేశాలలోని జర్నలిస్టుల కేసులను సమీక్షించాలని, దోషులకు శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని నివేదికలు ప్రకటించాలని యునెస్కో సభ్యదేశాలకు లేఖలు రాయటమే కాకుండా ప్రతిసంవత్సరం ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నది. స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు ఉండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి. రెండవ తరగతి బ్రిటిష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామి కార్యం, స్వకార్యం నెరవేర్చుకొనేవి. తరువాత దేశ మీడియాలో ఆ గీత చెరిగిపోయింది. ప్రజల కోసం ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు.




ఎవరు అధికారంలో ఉంటే వారి భజన చేస్తూ లాభార్జనే ప్రధాన వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరుకులుగా మార్చివేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటిష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను పణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాకపత్రికలు, ఛానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యంకావడం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకులు తమకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే. కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపారసంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ ఉండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ ఉంటనేం లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడిదారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండాపోతోంది. సంపాదన అధికారం ధ్యేయాలైన మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ముకోవడానికి ఏమాత్రం వెనుకాడటం లేదు. ఈకారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికారంలో ఉన్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేతల్లోకి తీసుకొనేందుకు ప్రయత్నించేవారు. లొంగని వాటి ఆర్థిక మూలాలను దెబ్బతీసేందుకు, తద్వారా వాటిమూతకు ప్రయత్నాలు జరగడం నిత్యకృత్యమే. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అధికారంలో ఉన్నప్పుడు దానిని అడ్డుపెట్టుకొని లాభాలు సంపాదించడం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవడం గతంలో జరుగుతున్నదే. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించడంతో పత్రికాస్వేచ్ఛ హరించుకుపోతున్నది. పాలక పక్షాలు స్వార్థమే పరమార్థంగా వ్యవహరిస్తున్నాయన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్‌షిప్ విధించింది. ఇప్పుడు అవే పార్టీలు వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్‌ను అమలు జరుపుతున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాకపోవడం లేదా కనిపించీ కనిపించకుండా ఒక మూలన పడవేయడమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపివేయడం, టీవీ ఛానల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డుకుంటున్నాయి. మనదేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తుతున్నాయి. నిజం మూడు అడుగులు వేసేలోగా అబద్ధం ముప్పై అడుగుల ముందు ఉంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడుతున్నాయి. ఏది నిజమో, ఏది కాదో తెలుసుకోలేని గందరగోళంలో జనాన్ని పడవేసేందుకు, నిజాన్నికూడా ఒక పట్టాన నమ్మకుండా చేసే కుట్ర దీనిలో ఉంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న గోబెల్స్ ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్నసూత్రంతో పనిచేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటులోకి రావడంతో గోబెల్స్‌లు వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తిపోస్తున్నారు. మనదేశంలో 1956లో ఏర్పాటుచేసిన తొలిప్రెస్ కమిషన్ సిఫార్సులమేరకు 1966 నవంబరు 16న ప్రెస్‌కౌన్సిల్ ఏర్పడింది. ఆరోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతియేటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. స్వేచ్ఛాయుతమైన, జవాబుదారీ తనంతో కూడినదిగా మీడియా ఉండాలనేలక్ష్యాన్ని ప్రకటించారు. ఆచరణలో స్వేచ్ఛను హరించేవారిని, అడ్డగోలుగా వ్యవహరించే మీడియాసంస్థలనూ సరైన దారిలో పెట్టడంలో ప్రెస్‌కౌన్సిల్ చేష్టలుడిగి ఉంది. ఘటనలపై విచారణలు జరపడం, సిఫార్సులు చేయడం, సుభాషితాలు చెప్పడంతప్ప దానికి ఎలాంటి అధికారాలు లేవు. దేశంలో ప్రెస్‌కౌన్సిల్ నేడు ఏమీచేయలేని స్థితిలో ఉంది. ●



# మరాఠా కోటా ఇచ్చేందుకు మా ప్రభుత్వం సుముఖంగా ఉంది

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే

**ముంబయి, నవంబరు1:** మరాఠా సామాజిక వర్గానికి రిజర్వేషన్లు ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అనుకూలమేనని, ఆ రాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండేచెప్పారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఆ సామాజిక వర్గానికి చెందిన నాయకులు కొందరుగత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. కోటా కోసం నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న కార్యకర్త మనోజ్ జరంగే పాటిల్ తన దీక్షను విరమించాలని ఈ సందర్భంగా నేతలు ఓ తీర్మానం చేశారు. దానిపై సిఎం ఏక్‌నాథ్‌షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, శివసేన యూబీటి నేత ఉద్ధవ్ ఠాక్రే తరఫున హాజరైన అనిల్ పరాబ్‌లు సంతకాలుపెట్టారు. చట్టపరంగా రిజర్వేషన్లను అమలు చేయడానికి ప్రభుత్వానికి కొంత సమయం కావాలని, అంతవరకు మరాఠా సామాజికవర్గం నేతలు సంయమనం పాటించాలని శిండే అన్నారు. ఈ విషయంపై జరంగే కూడా ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. అంతకుముందు జరంగే మీడియాతో మాట్లాడుతూ తమకు ప్రత్యేకంగా కోటా ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని, కుంబీ కులంలో చేర్చితే సరిపోతుందని చెప్పారు. మరాఠాలు కుంబీ కులానికి చెందిన వారని, ఆ కులం ఒబిసి కేటగిరీ కిందకి వస్తుందని వ్యాఖ్యా నించారు. రిజర్వేషన్లఅంశాన్ని పరిష్కరించేందుకు షిండే ప్రభుత్వం ఓ విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ లక్షల మంది ధృవపత్రాలను పరిశీ లించింది. వారిలో కేవలం 11,530 మంది మాత్రమే కుంబీలుగా ధృవపత్రాలు కలిగి ఉన్నారని ఆ కమిటీ నివేదిక పేర్కొంది. మరాఠా కోటా ఆందోళనల నేపథ్యంలో మహారాష్ట్ర వ్యాప్తంగా కొన్ని రోజులుగా హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు వాటిలోకి దూరి పరిస్థితిని మరింత జటిలం చేయవద్దని సిఎం షిండే సూచించారు. అల్లర్ల కారణంగా మరాట్వాడా ప్రాంతంలోని అయిదు జిల్లాల్లో ఇప్పటికే ఆర్టీసి బస్సు సర్వీసులను నిలిపివేశారు. ఆందోళనకారులు ఇద్దరు ఎమ్మెల్యేల నివాసాలకు నిప్పు పెట్టిన నేపథ్యంలో బీడ్‌లో కర్ఫ్యూ విధించి వ్యక్తులు గుమిగూడటాన్ని అధికారులు నిషేధించారు. ఇదిలా ఉండగా మరాఠా సామాజిక వర్గ ప్రజలకు అధికారులు కొత్తగా కుంబీ కుల ధృవీకరణ పత్రాలను అందజేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీంతో వారు ఒబిసి ప్రయోజనాలు పొందే అవకాశం లభించినట్లయింది.

# కొన్ని దశాబ్దాలుగా చేయలేని పనులు 9 యేళ్లలో చేశాం: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,నవంబర్1:** కొన్ని దశాబ్దాలుగా పనులను భారత్- బంగ్లాదేశ్‌లు గత 9 ఏళ్లలో చేశాయని మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య సహకారం కొత్త శిఖరాలకు చేరుకుందని తెలిపారు. భారత సహకారంతో బంగ్లాదేశ్‌లో చేపట్టిన మూడు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోదీ బుధవారం బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతో కలిసి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. 'భారత్-బంగ్లాదేశ్ మధ్య సహకారం విజయ వంతమైంది. కొన్ని దశాబ్దాలుగా చేయలేనని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను గత 9 ఏళ్లలో ఇరు దేశాలు కలిసి చేశాయి. ఇది ఎంతో సంతోషించదగిన విషయం' అని ప్రధాని అన్నారు. భారత్ సహకారంతో బంగ్లాదేశ్ పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో అఖౌరా అగర్తలా క్రాస్ బోర్డర్ రైల్ లింక్, ఖుల్నా-మొంగ్లా పోర్ట్ రైలు లైన్, మైత్రి సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. అఖౌరా -అగర్తలా క్రాస్ బోర్డర్ రైల్ లింక్ ప్రాజెక్ట్ పొడవు 12.24 కి.మీ.భారత్‌లో 6.78 కి.మీ. బంగ్లాదేశ్‌లో 5.46 కి.మీ. మేర దీని నిర్మాణం జరిగింది. భారత ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ కోసం రూ. 392 కోట్లు ఖర్చు చేసింది. ఖుల్నా- మొంగ్లా పోర్ట్ రైలు లైన్ సరప్రాజెక్ట్ వ్యయం388.92 మిలియన్ డాలర్లు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఖుల్నా రైల్వే నెట్‌వర్క్‌ను బంగ్లాదేశ్‌లో రెండో అతిపెద్ద ఓడరేవు మొంగ్లా వరకు పొడిగించారు. దీని పొడవు65 కి.మీ. ఇక మైత్రి సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా బంగ్లాదేశ్‌లోని ఖుల్నా డివిజన్‌లో ఉన్న రాంపాల్ వద్ద 1320 మెగావాట్ల సామర్థ్యం కలిగిన పవర్‌ప్లాంట్‌ను నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను బంగ్లాదేశ్ ఇండియా ఫ్రెండ్‌షిప్ పవర్ కంపెనీ లిమిటెడ్ (బిఐఎఫ్‌పిసిఎల్) చేపట్టింది.

# అమెరికాలో పంది గుండె అమర్చిన మరో వ్యక్తి మృతి

**వాషింగ్టన్,నవంబర్1:** అమెరికాలో పంది గుండె అమర్చిన మరో వ్యక్తి కన్నుమూశాడు. ఫాసెట్(58) కు సెప్టెంబరు 20న జన్యుపరంగా మార్పులు చేసిన



పంది గుండెను వైద్యులు శస్త్రచికిత్స చేసి అమర్చారు. 40 రోజుల తర్వాత ఈ గుండె వైఫల్యం చెందడంతో లారెన్స్ మృతిచెందినట్లు యూనివర్సిటీ ఆఫ్ మేరీ ల్యాండ్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ వెల్లడించింది. తొలుత నెల రోజుల పాటుఅది మెరుగ్గానే పనిచేసిందని ఆ తరువాత నుంచి క్షీణించడం మొదలైందని పేర్కొంది. లారెన్స్ ఫాసెట్ శస్త్ర చికిత్స పూర్తయిన తరువాత అతడి ఆరోగ్యం కుదుటపడినట్లు కనిపించింది. ఫిజియో థెరపీలో పాల్గొన్నాడు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ భార్యతోకార్డ్ ఆడేవాడు. ఇటీవల అతని గుండె వైఫల్య సంకేతాలు చూపించింది. వైద్యులు తీవ్రంగా శ్రమించినా లారెన్స్ అక్టోబరు 30న తుది శ్వాస విడిచారని ఆయనకు చికిత్స చేసి ఆస్పత్రి ఒక ప్రకటన విడుదల చేసింది.జంతువుల అవయవాలు మార్పిడిచేసే వైద్య పరిభాషలోజెనో ట్రాన్స్ ప్లాంటేషన్ అంటారు. అవయవాలు తక్కువగా అందుబాటులోఉన్న నేపథ్యంలో ఈ మార్గాన్ని ఎంచుకుంటారు. ఈ శస్త్రచికిత్సజరిగినప్పుడు మాన వుల్లో రోగనిరోధక శక్తి కారకాలు కొత్తగా అమర్చిన జంతువయవాలపై దాడి చేస్తుంటాయి. అయితే శాస్త్రవేత్తలు జన్యుపరమైన మార్పు చేసి అమరుస్తారు అయినా ఫలించడంలేదు. గతేడాది డేవిడ్ బెన్నెట్ (57) అనేవ్యక్తి కి పంది గుండెను అమర్చారు. అతడు సుమారు రెండు నెలలు మాత్రమే జీవించాడు.

# రచయిత్రి నందిని దాస్‌కు బ్రిటిష్ అకాడమి బుక్ ప్రైజ్



**న్యూఢిల్లీ, నవంబరు 1:** భారత్‌లో జన్మించిన రచయిత్రి నందినిదాస్‌కు అరుదైన గౌరవం లభించింది. గ్లోబల్ కల్చరల్ అండర్‌స్టాండింగ్‌లో ప్రతిష్ఠాత్మక బ్రిటిష్ అకాడమీ బుక్ ప్రైజ్ 2023ను ఆమె గెలుచుకున్నారు. కోర్టింగ్ ఇండియా, ఇంగ్లండ్, మొఘల్ ఇండియా అండ్ ఆరిజిన్స్ ఆఫ్‌యూరప్ అనే పుస్తకానికి గాను ప్రముఖ అంతర్జాతీయ నాన్‌ఫిక్షన్ ప్రైజ్ ఆమెకు దక్కింది. అవార్డు కింద 25,000 జిబిపి విలువైన బహుమతి నందినిదాస్‌కు అందచేయనున్నారు. లండన్‌లో బ్రిటిష్ అకాడమీలో జరిగిన వేడుకలో ఈ ఏడాది విజేతను వెల్లడించారు. నందినిదాస్ బ్రిటిష్ విద్యావేత్తగా పేరొం దారు. యూని వర్సిటీ ఆఫ్ ఆక్స్ ఫర్డ్‌లో ఇంగ్లిష్ ఫ్యాకల్టీలో పనిచే స్తున్న నందిని 17 వశతాబ్దం ప్రారంభంలో భారత దేశంలోకి తొలి ఆంగ్ల రాయబారి సర్ థామస్ రో రాక నుంచి మొఘల్, బ్రిటిష్ సామ్రాజ్యం యొక్క మూలాలపై నూతన దృక్పథాన్ని ఆవిష్క రించడానికి ప్రయత్నించింది. భారత, బ్రిటిష్ రాజకీయ ప్రముఖులు, అధికారులు, వ్యాపారుల సమకాలీన మూలాలను ఉపయోగించడం ద్వారా ఆమె కథకు అసామాన్యమైన తీక్షణతను ఆపాదించిందని ప్రైజ్ జ్యూరీ చైర్ ప్రొఫెసర్ చార్లెస్ ట్రిప్ పేర్కొన్నారు.

# అయోధ్యలో రాముడికి 8 అడుగుల బంగారు సింహాసనం

**అయోధ్య, నవంబరు 1:** ఉత్తరప్రదేశ్‌లోని అయో ధ్యలో నిర్మిస్తున్న రామ మందిరం పనులు శరవే గంగా జరుగుతున్నాయి. శిల్పకారులు ఆలయానికి తుది మెరుగులు దిద్దుతున్నారు. వచ్చే ఏడాది జనవరి 22న ఆలయంలో దేవతామూర్తులను ప్రతిష్టించనున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ్ ట్రస్ట్ తెలిపింది. ఈ నేపథ్యంలో రామ మందిరానికి సంబంధించి మరో ఆసక్తికర విషయాన్ని ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా వెల్లడించారు. గర్భగుడిలో శ్రీరాముడి విగ్రహాన్ని బంగారు పూత పూసిన ఎనిమిది అడుగుల ఎత్తు, నాలుగు అడుగుల వెడల్పుతో ఉన్న పాలరాతి సింహాసనంపై ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ సింహాసనానికి రాజస్థాన్‌లో శిల్పకారులు తుది మెరుగులు దిద్దుతున్నారు. డిసెంబరు 15 నాటికి ఇది అయోధ్యకు చేరుకుంటుందన్నారు.

# శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ దాడి

## జర్నలిస్టు కుటుంబంలో 19 మంది దుర్మరణం

**జెరూసలేం, నవంబరు 1:** హమాస్ నెట్‌వర్క్‌ను భూస్థాపితం చేయడమే లక్ష్యంగా గాజాలో ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ సైన్యం ఓవైపు వైమానిక దాడులతో విరుచుకుపడుతూనే భూతల పోరు సాగిస్తోంది. ఈ క్రమంలోనే గాజా శివార్లలోని జబాలియాలో శరణార్థ శిబిరం ఉన్న అపార్ట్‌మెంటుపై బాంబు దాడి జరిగింది. కాగా ఈ ఘటనలో ప్రముఖ మీడియా సంస్థ అల్‌జజీరాకు చెందిన ఓ జర్నలిస్టు 19 మంది కుటుంబసభ్యులను కోల్పోయినట్లుతెలుస్తోంది. ఈ మేరకు అల్‌జజీరా తమ కథనంలో వెల్లడించింది. గాజా బ్యూరోలో బ్రాడ్‌కాస్ట్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న మహ్మద్ అబు అల్ ఖుమ్‌సన్ కుటుంబంలో 19



మంది శరణార్థ శిబిరంలో ప్రాణాలు కోల్పోయారని ఆ కథనం పేర్కొంది. ఖుమ్‌సన్ తండ్రి, సోదరుడు, ఇద్దరు సోదరీమణులు, ఎనిమిది మంది మేనళ్లులు, మేనకోడళ్లు, ఇతర కుటుంబసభ్యులు ఈ దాడిలో మరణించినట్లు తెలిపింది. ఇది ఇజ్రాయెల్ దళాలు జరిపిన 'మారణహోమం' అంటూ అల్‌జజీరా ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. కాగా ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో ఈ మీడియా సంస్థకు చెందిన మరో జర్నలిస్ట్ తన భార్యాపిల్లలను కోల్పోయిన విషయం విదితమే. ఈ శరణార్థ శిబిరంపై జరిగిన దాడిలో 50 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు పాలస్తీనా అధికారులు వెల్లడించారు. ఈ దాడిలో హమాస్ కమాండర్ ఇబ్రహీమ్ బియారీ కూడా మరణించినట్లు ఇజ్రాయెల్ మిలిటరీ అధికార ప్రతినిధి వెల్లడించారు. అక్టోబరు 7 నాటి హమాస్ దాడిలో బియారీ కీలక పాత్ర పోషించినట్లు పేర్కొంది. అయితే ఈ వార్తలను హమాస్ తోసిపుచ్చింది. ఆ శిబిరంలో తమ నేతలెవరూ లేరని పేర్కొంది. అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపుదాడి తర్వాత, గాజాలోని హమాస్ నెట్‌వర్క్‌పై ఐడిఎఫ్ విరుచుకుపడింది. ఈ యుద్ధం ఆరంభం నుంచి ఇప్పటి వరకు గాజా స్ట్రిప్‌లో హమాస్‌కు చెందిన 11వేలకుపైగా లక్ష్యాలపై తాము దాడుల చేశామని ఇజ్రాయెల్ ఆర్మీ వెల్లడించింది. మరోవైపు గాజాలో ఇజ్రాయెల్ భూతల దాడులు విస్తరిస్తోంది. ఈ క్రమంలో జరిగిన ఘర్షణల్ల 9 మంది సైనికులు మరణించినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. మరో ఇద్దరు జవాన్లు తీవ్రంగా గాయపడినట్లు పేర్కొంది. దీంతో ఈ యుద్ధంలో ఇప్పటి వరకు ఇజ్రాయెల్ వైపు 326 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు.

### ఇజ్రాయెల్‌తో సంబంధాలను తెంచుకున్న బొలీవియా!

ఇజ్రాయెల్‌తో వివిధ దేశాల దౌత్య సంబంధాలను, హమాస్‌తో యుద్ధం తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. తాజాగా బొలీవియా దేశం ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలను తెంచుకుంది. మరో రెండు లాటిన్ అమెరికా దేశాలు కూడా తమ రాయబారులను వెనక్కి పిలిపించాయి. 'ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలను తెంచుకోవాలని బొలీవియా నిర్ణయించుకొంది. ఇజ్రాయెల్ సైన్యం గాజాలో దూకుడుగా చేస్తున్న సైనిక చర్యను ఖండిస్తూ ఈ నిర్ణయం తీసుకొన్నాం' అని ఆ దేశ ఉప విదేశాంగ శాఖ మంత్రి ఫ్రెడ్డీ మమానీ ప్రకటించారు. అంతేకాకుండా గాజా పట్టీకి మానవతా సాయాన్ని పంపిస్తామని బొలీవియా మినిస్టర్ ఆఫ్ ప్రెసిడెన్సీ మారియా నెలా ప్రకటించారు. తక్షణమే ఇజ్రాయెల్ దాడులను ఆపేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ దాడుల్లో వేల మంది ప్రాణాలు కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు కొలంబియా, చిలీ కూడా గాజాలో ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ తమ రాయబారులను వెనక్కి పిలిపిస్తున్నట్లు ప్రకటించాయి. చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ ట్విట్టర్‌లో స్పందిస్తూ, ఇజ్రాయెల్ పాల్పడుతున్న అంతర్జాతీయ మానవ హక్కుల ఉల్లంఘనలను ఏమాత్రం సహించలేమన్నారు. వామపక్ష ప్రభుత్వాలున్న లాటిన్ అమెరికా దేశాలు మొదటి నుంచి పాలస్తీనా పట్ల సానుభూతితో ఉన్నాయి. మరోవైపు మంగళవారం చైనాకు చెందిన అలీబాబా, బైడు కంపెనీలు తమ ఆన్‌లైన్ డిజిటల్ ప్రపంచ పటాల్లో మార్పులు చేశాయి. అయితే కొత్తగా అందుబాటులోకి తెచ్చిన మ్యాప్‌ల్లో ఇజ్రాయెల్ పేరును వెల్లడించకపోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆ మ్యాప్‌లలో ఇజ్రాయెల్ అంతర్జాతీయ సరిహద్దులు, పాలస్తీనా భూభాగాలను పేర్కొన్న ఈ సంస్థలు, ఇజ్రాయెల్ మ్యాప్ వద్ద ఆ దేం పేరును మాత్రం పేర్కొనలేదు. ఈ విషయాన్ని తొలుత అమెరికాకు చెందిన వాల్‌స్ట్రీట్ జర్నల్ గుర్తించింది. అయితే గాజాలో దాడులను చైనా వ్యతిరేకిస్తున్న వేళ ఈ మ్యాప్‌లు బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది.

### ఇజ్రాయెల్ - హమాస్ పోరు తర్వాత తొలిసారి బైడెన్-జిన్‌పింగ్ భేటీ!

అమెరికా, చైనా మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు



కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకోనుంది. ఈ నెలాఖరులో అగ్రరాజ్య అధినేత జో బైడెన్ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమావేశం కానున్నారు. ఈ భేటీని అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ ధ్రువీకరించింది. కాగా ఇజ్రాయెల్-హమాస్ పోరు నేపథ్యంలో ఈ దేశాధినేతల భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. నవంబరు చివర్లో శాన్‌ఫ్రాన్సిస్కో వేదికగా ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార మండలి శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సదస్సులో భాగంగానే బైడెన్, జిన్‌పింగ్ భేటీ జరగనున్నట్లు శ్వేతసౌధం మీడియా కార్యదర్శి జీన్ పెర్రీ వెల్లడించారు. 'జిన్‌పింగ్‌తో భేటీ కోసం తాను ఎదురుచూస్తున్నట్లు బైడెన్ తెలిపార' అని పెర్రీ పేర్కొన్నారు. అయితే వీరిద్దరి మధ్య ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం అంశం చర్చకు వస్తుందా? లేదా అన్నదానిపై వైట్‌హౌస్ స్పష్టతనివ్వలేదు. ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు అమెరికా పూర్తి మద్దతు ప్రకటిస్తున్న విషయం విదితమే. ఇటీవల బైడెన్ టెల్ అవీవ్‌కు వెళ్లి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో సమావేశమయ్యారు. మరోవైపు డ్రాగన్ పాలస్తీనీయులకు మద్దతుగా వ్యాఖ్యలుచేసింది. 'ఇజ్రాయెల్‌కు తమ దేశాన్ని రక్షించుకునే హక్కు ఉంది. కానీ అది అంతర్జాతీయ మానవతా చట్టాల పరిధికి లోబడి మాత్రమే ఉండాలి' చైనా ఇజ్రాయెల్‌కు సూచించింది. అంతేకాకుండా పాలస్తీనాను స్వతంత్ర దేశంగా మార్చడమే ఈ యుద్ధానికి ఏకైక పరిష్కారమని ఇటీవల చైనా పునరుద్ఘాటించింది. మరోవైపు శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగే అపెక్ సదస్సుకు భారత్ ప్రధాని నరేంద్ర మోడీని కూడా బైడెన్ ఆహ్వానించారు. అయితే ఈ సదస్సుకు మోడీ స్థానంలో కేబినెట్ స్థాయి మంత్రి హాజరయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

### గాజా.. ఇది వేలాది మంది చిన్నారుల శ్మశాన వాటిక



ఇజ్రాయెల్ జరుపుతోన్న దాడుల్లో గాజాలో రోజుకు సరాసరి420 మంది చిన్నారులు మరణిస్తే లేదా గాయాలపాలవుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇజ్రాయెల్- హమాస్ మధ్య జరుగుతోన్న యుద్ధం రోజురోజుకి భీకరంగా మారుతోంది. హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా ఇజ్రాయెల్ చేస్తున్న ప్రతి దాడుల్లో నిత్యం వందల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. యుద్ధం మొదలైన పక్షం రోజుల్లోనే ఇరువైపుల మరణాల సంఖ్య 10వేలు దాటినట్లు అంచనా గాజాలోనే ఈ సంఖ్య 8వేలు దాటింది. ఈ భీకర పోరులో అభం శుభం తెలియని చిన్నారులు బలవుతుండటం యావత్ ప్రపంచాన్ని కలచివేస్తోంది. రోజుకు సరాసరి 420 మంది చిన్నారు మరణిం చడమో, గాయాల పాలవు తున్నట్లు నివేదికలు వెల్లడి స్తున్నాయి. ఇలా వేలమంది చిన్నారుల మరణంతో గాజ్జా చిన్నారుల శ్మశాన వాటికగా మారిందని ఐరాస చిన్నారు విభాగం యునిసెఫ్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ యుద్ధంలో పక్షం రోజుల్లోనే చిన్నారు మరణాలు సంఖ్య పదులు, వందలలోన మొదలై వేల సంఖ్యకు చేరుకోవటం ఆందోళనకరం ఇప్పటి వరకు 3450 మందికి పైగ ఆ చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. సరాసరి రోజుకు 420 మంది ప్రాణాలు కోల్పోవడం/గాయపడటం భయంకరమైన విషయం ఈ సంఖ్య క్రమంగా పెరగడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. గాజా.. వేలమంది చిన్నారుల శ్మశాన వాటికగా మారింది. ప్రతి ఒక్కరికీ ఆదో ప్రత్యక్షనరకమని గాజలో చిన్నారు పరిస్థితి,మరణాలపై ఆందోళ వ్యక్తం చేస్తూ యునిసెఫ్ ఓ ప్రకటన విడుదల చేసింది. బాంబులు, మోర్టార్లకంటే ఎక్కువగా గాయలతో, మంచి నీళ్ల కోసం ఇక్కడి చిన్నారులు తీవ్ర ముప్పు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. గాజాలో 10 లక్షల కంటే ఎక్కువ మంది చిన్నారు. నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో సాధారణంగా వినియోగించే మంచినీటిలో 5శాతం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉంది. చిన్నారు మరణాలు, ముఖ్యంగా గుక్కెడు నీటికోసం చంటిపిల్ల ఆరాటం పెను ముప్పుగా మారింది.డీ హైడ్రేషన్‌తోనూ పిల్లలు చనిపోయే ప్రమాదం పొంచివుంది. గాయాలపాలవుతున్న చిన్నారుల విషయానికొస్తే.. ఇప్పటివరకు 6300 మంది పిల్లలు తీవ్రంగా గాయపడానడరు. ఓవైపు గాయాలు, మరోవైపు మానసిక భయాలు వారిని వెంటాడుతున్నాయి. సుమారు 8 లక్షలకు పైగా చిన్నారులకు ఆరోగ్యరక్షణ అవసరం. వారి భవిష్యత్తు మరో పీడలకు అని యునిసెఫ్ వెల్లడించి. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటి వరకు మరిణించిన వారిలో 70శాతం మంది చిన్నారులు, మహిళలే ఉన్నట్లు తెలిపింది.

### గాజాలోని విదేశీయులకు ఊరట.. రఫా సరిహద్దు క్రాసింగ్ తెరిచిన ఈజిప్టు

ఇజ్రాయెల్ ప్రతీకార దాడులతో గాజా నగరం మురుభూమిని తలపిస్తోంది. ఇప్పటి వరకు
ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో గాజాలో 8,525 మంది మృతి చెందినట్లు హమాస్ ఆధీనంలోని ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఈ క్రమంలోనే గాజాలోని రఫా సరిహద్దు క్రాసింగ్‌ను ఈజిప్ట్ తెరిచింది. దీంతో విదేశీ పాస్‌పోర్టు కలిగిన వ్యక్తులు ఈ సరిహద్దు ఉగండా ఈజిప్టులోకి ప్రవేశిస్తున్నారు. మరోవైపు బాంబు దాడుల్లో గాయపడి, అత్యవసర చికిత్స అవసరమైన 81 మంది గాజా వాసులకు తమ దేశంలో చికిత్స అందించనున్నట్లు ఈజిప్ట్ ఒక ప్రకటనలో తెలిపింది. అంబులెన్స్‌ల ద్వారా వారిని తీసుకొచ్చినట్లు వెల్లడించింది. గాజాలో 44 దేశాలకు చెందిన వారు నివస్తున్నట్లు సమాచారం. వీరిలో ఐక్యరాజ్యసమితి సహా 28 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఉన్నారు. గాజాపై ఇజ్రాయె దాడులు ప్రారంభమైన నాటి నుంచే రఫా సరిహద్దు క్రాసింగ్ తెరవడం ఇది రెండోసారి కొద్ది రోజులక్రితం మానవతా సాయం కింద అమెరికా అందించే సామాగ్రిని గాజాకు తరలించేందుకు ఈ సరిహద్దులను తెరిచారు. గాజాలో పరిస్థిలు రోజు రోజుకు దిగజారుతున్న నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న విదేశీ పౌరులు, ఇతర దేశాల పౌరసత్వం కలిగినవారు సురక్షితం ప్రాంతాలకు వెళ్లేందుకు వీలుగా రఫా సరిహుద్ద కాంగ్రెస్‌ను ఈజిప్ట్ తెరిచినట్లు అంతర్జాతీయ వార్తా కథనాలు పేర్కొన్నాయి. మరోవైపు గాజాలో కమ్యూనికేషన్ వ్యవస్థలు, ఇంటర్నెట్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. గత ఐదు రోజుల్లో గాజాలో ఇది రెండో అతిపెద్ద అంతరాయమని మానవతా సాయం అందించే సంస్థలు తెలిపాయి. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో తమ సహాయక చర్యలకు ఇవి తీవ్ర అంతరాయం కలిగిస్తాయని మానవతా సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి. గాజాలోపౌరులకు మానవతా సాయం కింద బుధవారం సహాయక సామానగ్రి అత్యవసరాలో కూడిన 200 ట్రక్కులు ఈజిప్ట్‌నుంచి గాజాకు చేరుకున్నాయి.

# జడ్జికి మరణశిక్ష విధించండి

## కోర్టును ఆశ్రయించిన వ్యక్తి

## అతడికి 6 నెలలు జైలుశిక్ష విధించిన కోర్టు

**న్యూఢిల్లీ, నవంబరు 1:**తన పిటిషన్‌ను కొట్టివేసిన న్యాయమూర్తికి మరణశిక్ష విధించాలని కోరుతూ ఒక వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. పరిశీలించిన ధర్మాసనం, న్యాయమూర్తిని కించపరచడంతో పాటు కోర్టు ధిక్కారానికి పాల్పడినందుకు ఆ వ్యక్తికి ఆరు నెలలు జైలు శిక్ష, రూ.2,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించకపోతే మరో ఏడు రోజులు జైల్లో ఉంచాలని ఆదేశించింది. పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌కు చెందిన నరేష్ శర్మ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్‌దాఖలుచేశారు. తనతోపాటు భారత ప్రజలపై తీవ్ర నేరాలకు పాల్పడిన కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ, ముంబై, బెంగళూరు పోలీసులు, సర్‌దొరాబ్జీ టాటా ట్రస్ట్, సర్ రతన్ టాటా ట్రస్ట్, కేంద్ర మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్‌లపై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేసి ప్రాసిక్యూట్ చేయాలని డిమాండ్ చేశాడు. కాగా, ఢిల్లీ హైకోర్టు సింగిల్ జడ్జి ఈ పిటిషన్‌ను కొట్టివేయడంతో పాటు ఆ వ్యక్తికి జరిమానా విధించారు. ఈ నేపథ్యంలో అతడు డివిజన్ బెంచ్‌కు అపీల్ చేశాడు. తనకు పరువు నష్టం కలిగించడంతో పాటు దేశద్రోహ నిర్ణయం తీసుకున్న ఆ న్యాయమూర్తికి మరణశిక్ష విధించాలని పిటిషన్‌లో కోరాడు. ఆ మహిళాజడ్జిపై పోలీస్ కేసు నమోదు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశాడు. మరోవైపు ఈ పిటిషన్‌ను పరిశీలించిన ద్విసభ్య ధర్మాసనం అపీల్ చేసిన వ్యక్తికి ఆగస్టులో షోకాజ్‌నోటీస్ జారీ చేసింది. హైకోర్టు మహిళా న్యాయమూర్తిపై నిరాధార ఆరోపణలు చేయడంతోపాటు ఆమెను దెయ్యంతో పోల్చినందుకు అతడిపై కోర్టు ధిక్కార చర్యలు ఎందుకు తీసుకోకూడదు అని ఆ నోటీస్‌లో ప్రశ్నించారు. ఐఐటి కాన్పూర్, ముంబైతోపాటు అమెరికాలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ఇంజనీరింగ్ చదివిన అపీల్‌దారుడు నరేష్ శర్మకు భారత రాజ్యాంగం, భారత చట్టాలపై గౌరవం లేకపోవడంపై జస్టిస్ సురేష్ కుమార్ కైట్ నేతృత్వంలోని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయవ్యవస్థ గౌరవాన్ని దిగజార్చడం, అనాగరిక పద్ధతిలో పిటిషన్ దాఖలు చేయడంపై మండిపడింది. అంతేగాక సిట్టింగ్ జడ్జిని కించపరిచే పదజాలం వాడినందుకు, కోర్టు ధిక్కారానికి పాల్పడినందుకు ఢిల్లీ హైకోర్టు ధర్మాసనం నరేష్ శర్మకు ఆరు నెలలు జైలు శిక్ష , రూ.2,000 జరిమానా విధించింది. ఆ జరిమానా చెల్లించకపోతే మరో ఏడు రోజుల జైలులో ఉంచాలని అక్టోబర్ 31న తీర్పు ఇచ్చింది.



# డబ్ల్యుహెచ్‌వోలో బంగ్లా ప్రధాని కుమార్తెకు కీలక పదవి

**న్యూఢిల్లీ, నవంబరు 1:** ప్రపంచ ఆరోగ్య సంస్థలో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా కుమార్తె సైమావాజెద్ కీలక పదవి చేపట్టనున్నారు. డబ్ల్యుహెచ్‌వో ఆగ్నేయ ఆసియా ప్రాంత తదుపరి రీజినల్ డైరెక్టర్‌గా వాజెద్ నామినేట్ అయ్యారు. ఈ మేరకు బుధవారం జరిగిన డబ్ల్యుహెచ్‌వో రీజినల్ కమిటీ 67వసమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ పదవికి సైమా వాజెద్‌తో పాటు డబ్ల్యుహెచ్‌వో సీనియర్ అధికారి డా.శంభుప్రసాద్ ఆచార్య కూడా పోటీపడ్డారు. ఆయనను నేపాల్ ప్రతిపాదించింది. ఈక్రమంలోనే ఢిల్లీలో బుధవారం జరిగిన రీజినల్ కమిటీ సమావేశంలో దీనిపై ఓటింగ్ చేపట్టారు. ఇందులో వాజెద్‌కు అనుకూలంగా 8 ఓట్లు వచ్చాయి. ఆచార్యకు రెండు ఓట్లు వచ్చాయి. దీంతో వాజెద్‌ను నామినేట్ చేస్తున్నట్లు కమిటీ తీర్మానించింది. వచ్చే ఏడాది జనవరి 22,27 మధ్య జెనీవాలో జరిగే 154వ డబ్ల్యుహెచ్‌వో ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశంలో ఆమె ఎన్నికను ఆమోదించనున్నారు. 2024 ఫిబ్రవరి 1 నుంచి వాజెద్ రీజినల్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టనున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తమ ప్రకటనలో వెల్లడించింది. అయిదేళ్లపాటు ఆమె ఈ పదవిలో కొనసాగనున్నారు. తన ఎంపికపై సైమా వాజెద్ ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆమె ఆటిజం, న్యూరోడెవలప్‌మెంట్ డిజార్డర్ వంటి వ్యాధులపై బంగ్లా జాతీయ అడ్వైజరీ కమిటీకి చైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఈ రీజినల్ కమిటీలో బంగ్లాదేశ్, నేపాల్‌తోపాటు భారత్, భూటాన్, ఉత్తరకొరియా, ఇండోనేషియా, మాల్దీవులు, మయన్మార్, శ్రీలంక, థాయ్‌లాండ్, తైమోర్ లెస్తే సభ్య దేశాలుగా ఉన్నాయి.

# భారత నావికాదళం బ్రహ్మోస్ క్షిపణి పరీక్ష విజయవంతం

**న్యూఢిల్లీ, నవంబరు 1:** బంగాళాఖాతంలోని యుద్ధనౌక నుంచి సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్‌ను భారత నావికాదళం బుధవారం విజయవంతంగా పరీక్షించింది. కార్యాచరణ సంసిద్ధత కోసం జరిపిన టెస్ట్ ఫైరింగ్ సకాలంలో లక్ష్యాన్ని విజయవంతంగా చేరుకుంది. ఇండియన్ నేవీకి చెందిన తూర్పు కమాండ్‌లోని బంగాళా ఖాతంలో ఫైరింగ్ జరిగినట్లు అధికారులు వెల్లడిం చారు. ఆర్‌క్లాస్ డిస్ట్రాయిర్ షిప్, దాని ఆయు ధాలు పూర్తిగా దేశీయంగా తయారై ఆత్మనిర్భర్ భారత్‌కు, సముద్రంలో భారతనేవీ ఫైర్ పవర్‌కు సంకేతంగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా చైనా పిఎల్‌ఎ నేవీనుంచి ఎదురయ్యే ప్రతికూలతలతో సహా అన్ని సవాళ్లను ఇవి సమర్థవంతంగా ఎదుర్కొనున్నాయి. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఉన్నతాధికారుల సమాచారం ప్రకారం, భారత్, రష్యాసంయుక్త వెంచర్‌గా సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులను ఉత్పత్తి చేస్తున్నాయి. వీటిని జలాంతర్గాములు, నౌకలు,విమానాలు, ల్యాండ్ ఫ్లాట్‌ఫాం నుంచి 2.8 మ్యాక్ వేగంతో, దాదాపు మూడు రెట్ల ధ్వని



వేగంతో ప్రయోగించవచ్చు. పిలిఫ్ఫీన్స్‌కు కూడా భారత్ ఎగుమతి చేస్తోంది.

# అక్క కోసం బాలుడి కిడ్నాప్..

## ఒక్క రోజులోనే కేసును ఛేదించిన పోలీసులు



కిడ్నాప్‌కు గురైన బాలుడిని తల్లికి అప్పగించిన పోలీసులు

**వికారాబాద్,నవంబర్ 1, ప్రభాతవార్త:** యేండ్లు గడిచిన తన అక్కకు సంతానం కలుగలేదని, ఓ పసిబాలుడిని కిడ్నాప్ చేసి మరో అమ్మకు కడుపు కోతను మిగిల్చి అక్క కళ్ళల్లో ఆనందం చూడాలనుకున్నాడు ఓ దుండగుడు. ఈ సంఘటన వికారాబాద్ పోలీస్‌స్టే షన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం బీదర్ కు చెందిన టేకు దుర్గమ్మ గత కొన్ని రోజులుగా బతుకుదెరువు నిమిత్తం వికారాబాద్‌కు వచ్చింది. పట్టణంలోని గరీబ్‌నగర్ కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకుని నివాసం ఉంటుంది. దుర్గమ్మ కు ఇద్దరు కుమారులు ఉన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితమే భర్త చనిపోయారు. దీంతో ఇద్దరు పిల్లలతో కలిసి పట్టణంలో నివాసం ఉంటూ కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. మంగళవారం రాత్రి సమయంలో పక్క ఇంటిలో అద్దెకు ఉంటున్న గణేష్ అనే వ్యక్తి దుర్గమ్మ చిన్నా కుమారుడైన 14 నెలల వయస్సు ఉన్న ఈశ్వర్‌ను కిడ్నాప్ చేసి షాదనగర్ నియోజకవర్గం చింతల గూడలోని తన అక్కకు బాలుడిని ఇచ్చాడు. ఈ విషయం ఏమి తెలియని దుర్గమ్మ తన బాలుడిని ఎవరో కిడ్నాప్‌చేశారని వికారాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వెంటనే సీఐ టంగుటూరి శ్రీను స్పందించి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. కిడ్నాప్‌కు సంబంధించిన దృశ్యాలను సీసీ కెమెరాల్లో పరిశీలించగా, గణేష్ బాలుడిని కిడ్నాప్ చేసినట్లు నిర్ధారించి నింధితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయట పడింది. బాలుడిని తన అక్క కోసమే కిడ్నాప్ చేశానని నిందితుడు తెలిపాడు. తన అక్కకు వివాహం జరిగి 12 సంవత్సరాలు గడిచినా.. సంతానం కలుగకపోవడంతో బాలుడిని పెంచు కుంటుందనే ఉద్దేశంతో కిడ్నాప్ చేశానట్లు నింది తుడు గణేష్ ఒప్పుకున్నాడు. దీంతో బాలుడిని సురక్షితంగా తల్లి దుర్గమ్మకు అప్పగించి నింది తుడిపై చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు సీఐ టంగుటూరు శ్రీను తెలిపారు.

## సిసిఎస్‌కు చిక్కిన ఘరానా మోసగాళ్లు..

# అధిక వడ్డీ పేరుతో రూ. 530 కోట్ల దోపిడీ



సిసిఎస్ పోలీసులు అరెస్టు చేసిన మోసగాళ్ల వద్ద జప్తు చేసిన బంగారు నగలను మీడియాకు చూపుతున్న జాయింట్ సిపి గజారావు భూపాల్. చిత్రంలో డిసిపి శిల్పవల్లి కూడా ఉన్నారు.

**హైదరాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త:** అధిక వడ్డీకి ఆశపడకూడదని పోలీసులు ఎంత చెబుతున్నా మోసగాళ్ల మోసాలు కొనసాగుతూనే వుండగా ఇదే సమయంలో అ మాయకులు నిండా మునుగుతూనే వున్నారు. మాదాపూర్ కేంద్రంగా ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ పేరిట ఒక సంస్థను ఏర్పాటు చేసిన ఎపికి చెందిన ఇద్దరు కేడీలు తెలుగు రాష్ట్రాలకు చెందిన 200 మంది అమాయకుల నుంచి అక్షరాల 530 కోట్ల రూపాయలను దండుకుని బిచాణా ఎత్తేశారు. దీనిపై మాదాపూర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు కాగా ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు ఇద్దరు మోసగాళ్లను అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుంచి రెండు కిలోల బంగారు నగలను నాలుగు లక్షల రూపాయల నగదును జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ బుధవారం మీడియాకు వెల్లడించారు. విజయవాడకు చెందిన గుదే రాంబాబు (48), భీమవరం ప్రాంతానికి చెందిన పెన్మెత్స కృష్ణంరాజు (42)లు కొన్నేళ్ల క్రితం విజయవాడలో చాక్లెట్ డిస్ట్రిబ్యూటర్స్ బిజినెస్ మొదలుపెట్టి కొంత లాభాలు గడించారు. దీని తరువాత వున్నట్లుండి హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఫాస్ట్ మూవింగ్ కన్స్యూ మర్ గూడ్స్ పేరిట ఒక సంస్థను ఏర్పాటు చేశారు. తమ సంస్థ ద్వారా వినియోగదారులకు అవసరం అయ్యే వస్తువులను తక్కువ సమయంలో రవాణా చేస్తామని, తక్కువ ధరలకు అందుబాటులో వుండేలా చూస్తామని నమ్మించారు. దీంతో ఈ కంపెనిని స్థానికులతో పాటు గుదే రాంబాబు , పెన్మెత్స కృష్ణంరాజుల స్నేహితులు, బం ధువులు 200 మంది వరకు గుడ్డిగా నమ్మారు. అనంతరం వీరి నుంచి గుదే రాంబాబు, పెన్మెత్స కృష్ణం రాజులు 530 కోట్ల రూపాయలను నెలకు ఆరు శాతం వడ్డీ ఇచ్చే విధంగా వసూలు చేశారు. ఇదంతా పెట్టుబడి కింద వసూలు చేశారు. కొంతకాలం ఈ వడ్డీ చెల్లించిన గుదే రాంబాబు , పెన్మెత్స కృష్ణంరాజులు ఆ తరువాత తమ వద్ద డబ్బులు పెట్టుబడిగా పెట్టిన వారు డబ్బుల కోసం ఒత్తిడి చేయగా వడ్డీ మరింత పెంచారు. ఇలా ఈ వడ్డీ నెలకు 13 శాతం వరకు చెల్లిస్తూ పోయారు. ఈ వడ్డీ అ ంతా పెట్టుబడులుగా పెట్టిన వారికి సంబంధించిన డబ్బుల నుంచే చెల్లించారు. ఇదే సమయంలో వీరి వ్యాపారం దివాలా తీయడంతో ఇటీవలే బిచాణా ఎత్తేశారు. దీం తో బాధితుల ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. ఇదే సమయంలో గుదే రాంబాబు, పెన్మెత్స కృష్ణం రాజులపై గత ంలో వున్న చీటింగ్ కేసులపై విచారణ చేబట్టిన సిసిఎస్ పోలీసులు ఇద్దరిని మంగళవారంహైదరాబాద్‌లో రహస్యంగా వుండగా పట్టుకున్నారు. వీరి వద్ద రెండు కిలోల బంగారు నగలతో పాటు నాలుగు లక్షల రూపాయల నగదు జప్తు చేశారు. కాగా గుదే రాంబాబు , పెన్మెత్స కృష్ణంరాజుల మోసాలపై ఆరా తీయగా వీరిద్దరు బాధితుల వద్ద నుంచి 530 కోట్ల రూపాయలు వసూలు చేయగా వడ్డీ, అధిక వడ్డీ కింద వారికే తిరిగి 427 కోట్ల రూపాయలు ఇచ్చేశారు. దీంతో పాటు కార్యాలయ నిర్వహణ, ఉద్యోగుల జీతాల కోసం 50 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఇద్దరు నిందితులు తలా 20 కోట్ల రూపాయలు సొంతానికి వాడుకున్నారు. దీంతో పాటు కమీషన్ రూ పంలో డిస్ట్రిబ్యూటర్లు, వ్యాపారులకు 12 కోట్ల రూపాయలు చెల్లించారు. నిందితులను రిమాండుకు తరలించారు. ఈ సమావేశంలో సిసిఎస్ డిసిపి శిల్పవల్లి, ఎసిపి ఉమా మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో బయటపడుతున్న నిర్మాణ లోపాలు

## బిజెపి అధికార ప్రతినిధి కృష్ణ ప్రసాద్

**హైదరాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో నిర్మాణ లోపాలు బయటపడుతున్నాయని బిజెపి అధికార ప్రతినిధి కృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అన్నారం దగ్గరున్న సరస్వతి బ్యారేజీలో బుంగలు పడ్డాయన్నారు. ఒక లక్షా కోటి రూపాయల ప్రజాధనం వృధా అయిందన్నారు. వర్షాలు పడితే చాలు కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన లోపాలు బయటపడుతూనే ఉన్నాయన్నారు. 28,38వ నెంబరు దగ్గర పిల్లర్ల వద్ద బుంగలు పడినట్లు తెలిసిందన్నారు. నీటి ఒత్తిడి ఎక్కువైతే ప్రమాదం పొంచి ఉందనే సమాచారం ఉందన్నారు. స్థానిక ఇంజనీర్లు అక్కడికి వెళ్లి సంచులు వేసి పూడ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బుధవారం ఒక్క రోజు 2357 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారన్నారు. ఇప్పటికే మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయినట్లు చూశాం. ఈ డ్యామేజ్ ఎలా జరుగుతున్నాయని, డిజైన్ లోపమా? ఇంకా ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు. అన్నారం బ్యారేజీ 11.5లక్షల ఎకరాల సాగు లక్ష్యంతో ప్రారంభించారని అయితే గతంలో భారీ వర్షాలకు మోట్లాన్ని వరద నీటిలో మునిగిపోయాయయన్నారు. రిపేర్ ఖర్చు భరిసున్నారు అన్నది విషయం కాదన్నారు. డిజైన్స్ ఇచ్చిన ఇంజనీర్ ఎవరు అన్నదానిపై ప్రజలు సమాధానం చెప్పాలన్నారు. ఎందకు నాణ్యమైన నిర్మాణం చేపట్టలేదన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రానున్న 30 రోజుల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన సమాధానం చెప్పేందుకు ఎదురు చూస్తున్నామన్నారు.

# మైనార్టీ డిక్లరేషన్ ప్రియాంక,రాహుల్‌చే త్వరలో ఆవిష్కరణ



### మైనార్టీ సబ్‌ప్లాన్ రూ.5వేల కోట్లతో ఏర్పాటు
### ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ మోసం చేసిన కెసిఆర్
### మైనార్టీలకు ఉచిత విద్యుత్
### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షబ్బీర్ అలీ

**హైదరాబాద్,నవంబర్ 1,ప్రభాతవార్త:** మైనార్టీ డిక్లరేషన్ ప్రియాంక, రాహుల్ చేత త్వరలో విడుదల చేయిస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షబ్బీర్ అలీ అన్నారు. మైనార్టీ సబ్ ప్లాన్ రూ.5వేల కోట్లతో ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశామని ఆయన వివరించారు.బుధవారం గాంధీ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ కలిపిస్తామని కెసిఆర్ హామి ఇచ్చి అమలు చేయలేదు అని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో రాజశేఖర్‌రెడ్డి కల్పించిన 4శాతం రిజర్వేషన్ కారణంగా లక్ష మంది విద్యార్థులు లబ్దిపొందారని ఆయన వివరించారు. దీనివల్ల 936 మంది మైనార్టీ విద్యార్థులు తెలంగాణ నుంచి, 400 మంది ఎపి విద్యార్థులు ఎంబిబిఎస్ చదువుతున్నారని ఆయన తెలిపారు. దేశం మొత్తంలో 400 మంది మైనార్టీ కమ్యూనిటీ నుంచి డాక్టర్ చదివితే ఉమ్మడి ఎపి నుంచి 15వందల మంది డాక్టర్ కోర్సు చదువుతున్నారని తెలిపారు. ఇస్లామిక్ కల్చరల్ సెంటర్స్, మైనార్టీలకు ఇల్లు అన్నారు. ఏ ఒక్కటి కాలేదు. కాంగ్రెస్ మైనార్టీలకు 55 ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తే ఇపుడు ఆరు మాత్రమే ఉన్నాయి. మైనార్టీలకు కెసిఆర్ చేసింది శూన్యం. మైనార్టీ నిరుద్యోగ యువత స్వయం ఉపాధికి ఆర్థికసహాయంకోసం ఇప్పటికి రెండుసార్లు దరఖాస్తులు స్వీకరించారనికానీ ఏ సహాయం అందించలేదు.రాహుల్‌గాంధీ రైతు డిక్లరేషన్, ప్రియాంక యూత్ డిక్లరేషన్, సోని యాగాంధీ, మల్లికార్జున్ ఆరు గ్యారెంటీలు విడుదలచేశారు అని గుర్తుచేశారు. ముస్లింలు స్థలంవున్నవారికి ఐదులక్షల రూపాయలు ఇస్తాం. మైనార్టీలకు 200వందల యూనిట్లు అదనంగా ఉచితంగా సరఫరాచేస్తాం సిఈసి ఎక్కడ పోటీ చేయాలని చెబితేఅక్కడపోటీ చేస్తాను, నాలుగుశాతం ముస్లిం రిజర్వేషన్‌కు ప్రొటెక్షన్ కల్పిస్తాం అని షబ్బీర్ అన్నారు.

# రూ.90కి చేరిన ఉల్లిగడ్డ

## ఇంకా పెరిగే అవకాశం

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** సామాన్యులకు ఉల్లి కన్నీళ్లు తెప్పిస్తోంది. తెలంగాణలో ఉల్లి గడ్డల ధరలకు అడ్డు అదుపు లేకుండా పెరిగిపోతోంది. రెండు రోజుల క్రితం కిలో 60 రూపాయలకు చేరిన ఉల్లి ఇప్పుడు 90 రూపాయలకు ఎగబాకింది. రానున్న రోజుల్లో ఇది 100 రూపాయలు దాటిపోతుందని వ్యాపారులు అచనావేస్తున్నారు. నెల రోజుల క్రితం క్వింటాల్ 3 వేల రూపాయల నుండి 3,500 రూపాయల వరకూ ఉండగా, రెండు రోఉల క్రితం 6,000 రూపాయలకు, ప్రస్తుతం 7,800 రూపాయలకు భారీగా పెరిగింది. హైదరాబాద్ మలక్‌పేట్ వ్యవసాయ మార్కెట్‌కు పలు రాష్ట్రాల నుండి రోజుకు 30 వేల బస్తాల ఉల్లి దిగుమతి అవుతుంటుంది. అయితే ఇప్పుడవి భారీగా దిగుమతి తగ్గిపోయింది. ప్రస్తుతం రోజుకు 8 వేల బస్తాలు మాత్రమే దిగుమతి అవుతుందంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతోంది. గత వారం కేంద్రం ఉల్లిపాయలను విదేశాలకు ఎగుమతి చేసేందుకు అనుమతిచ్చింది. అంతేకాకుండా కనీస ఎగుమతి ధరను కూడా విధించింది. మరోవైపు మహారాష్ట్రలో వర్షపాతం తక్కువగా ఉండటంతో రైతులు పంట వేయలేదని, అందుకే దిగుమతి తగ్గి తెలంగాణలో ధరలు భారీగా పెరిగాయని అధికారులు చెబుతున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది ఆశించిన రీతిలో వర్షాలు కురవకపోవడంతో అక్కడి రైతులు ఉల్లికి బదులు ప్రత్యమ్నాయ పంటలు వేయడం వల్ల అక్కడ నుండి దిగుమతులు తగ్గిపోయాయి.

# రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభం

## మద్దతు కంటే మించిన ధరలు

**హైదరాబాద్,నవంబరు 1 ప్రభాతవార్త:** తెలంగాణలో పత్తికొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం కేంద్రం ప్రకటించిన మద్దతు ధరను మించిన రేట్లకు కొనుగోళ్లు జరుగు తున్నాయి. రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తిధర క్వింటాల్‌కు 7,130 రూపాయల చొప్పున వ్యాపారులు కొనుగోలు చేశారు కేంద్రం పత్తి మద్దతు ధర క్వింటాల్‌కు 7,020 రూపాయలుగా నిర్ణయించింది. ఈ మద్దతు ధర కన్నా 110 రూపాయలు అధికంగా రావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్కెట్‌కు మొత్తం 5,772 బస్తాల పత్తి వచ్చింది. అత్యధికంగా మొదటి రకం పత్తికి 7,130 రూపాయలు, మధ్య రకానికి 7,100 రూపాయలకు వ్యాపారులు కొనుగోలు చేయగా, కనిష్టంగా 5,600 రూపాయల ధర పలికింది. కాగా రాష్టంలో ఈ వానాకాలం సీజనులో 44.77 లక్షల ఎకరాల్లో రైతులు పత్తిని సాగు చేశారు. తద్వారా 40 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి అవుతుందని మార్కెటింగ్ శాఖ అంచనా వేసింది. అయితే ప్రైవేటు వ్యాపారులు మాత్రం క్వింటాలు 5,100 రూపాయల నుండి 6,500 రూపాయల వరకూ రైతుల వద్ద పత్తిని కొనుగోలు చేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు.

# అనాధ ఆశ్రమానికి ఎస్‌బిఐ వాహనం




**హైదరాబాద్,నవంబరు 1 ప్రభాతవార్త:** అనాధ ఆశ్రమానికి ఎస్‌బిఐ వాహనాన్ని విరాళంగా ఇచ్చింది. సామాజిక బాధ్యత కింద రంగారెడ్డి జిల్లా అల్మాస్‌గూడలోని మాతృదేవోభవ ఆశ్రమ నిర్వాహకులకు ఎస్‌బిఐ డిప్యూటీ మేనేజింగ్ డైరక్టర్ రాణా అశుతోష్ కుమార్‌సింగ్ చేతుల మీదుగా బుధవారం టాటా వింగర్ వాహనాన్ని అందించారు. ఆశ్రమంలోని అనాధలు, వికలాంగులు, అనారోగ్య బాధితులు తదితరులకు వైద్య సహాయం అందించేందుకు సంబంధిత ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు వీలుగా ఈ వాహనాన్ని ఎస్‌బిఐ అందించింది. ఈ సందర్భంగా అశుతోష్ మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో ఎస్‌బిఐ అగ్రగామిగా ఉందన్నారు. ఆర్థిక, పర్యావరణ, సామాజిక అంశాలను ఏకీకృతం చేయడం లక్ష్యంగా కలిగి ఉందని తెలిపారు. ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిర్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్‌కుమార్ మాట్లాడుతూ తమ సర్కిల్‌లో ఆరోగ్య సంరక్షణ రంగాలను కవర్ చేస్తూ వివిధ సామాజిక బాధ్యతా కార్యకలపాలను చేపట్టిందన్నారు. విద్య,పర్యావరణ సుస్థిరత, పారిశుధ్యం, మహిళల సాధికారిత, సీనియర్ సిటిజన్, నైపుణ్యం, రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి, క్రీడలు, సాంకేతికతను ప్రోత్సహించడం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సి బిలిటీకి సంబంధించిన నిధుల వినియోగం ఏటా గణనీయంగా పెరగుతోందని చెప్పారు. ఈకార్యక్రమంలో జనరల్ మేనేజర్లు మంజుశర్మ, దేబాశిష్‌మిత్ర, విద్యా రాజా, డిప్యూటీ జనరల్ మేనేజర్లు, సర్కిల్‌లోని ఇతర సీనియర్ మేనేజమెంట్ అధికారులు పాల్గొన్నారు.

# మరో 5 సహకార బ్యాంక్‌లకు రిజర్వ్ బ్యాంక్ షాక్

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** ఇటీవల కాలంలో నిబంధనల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బ్యాంకులపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ కొరడా ఝులిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే మరో సారి మరో5సహకార బ్యాంకులకు షాక్ ఇచ్చింది. నియంత్రణ లోపాల కారణంగా నింధనలు ఉల్లంఘించడంతో ఉమా కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, పిజ్ పీపుల్స్ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, మిజోరాం కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్, బిర్భుమ్ డ్రిస్టిక్ట్ సెంట్రల్ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌తో పాటు, శిషోరి నాగరిక్ సహకారి బ్యాంక్ లిమిటెడ్ ఈ జాబితాలో ఉన్నాయి. ప్లేస్‌మెంట్ ఆఫ్ డిపాజిట్స్ విత్ అదర్ బ్యాంక్స్ బై ప్రైమరీ కోపరేటివ్ బ్యాంక్స్‌పై రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాలనుపాటించక పోవడం, ముఖ్యంగా ఇంటర్ బ్యాంకు కౌంటర్ పార్టీ ఎక్స్‌పోజర్ లిమిటెడ్ నిబంధనలను ఉల్లంఘించిన కారణంగా ఉమాకోపరేటివ్ బ్యాంకుకు 7 లక్షల రూపాయలు అలాగే పిజ్ పీపుల్స్ సహకార బ్యాంకుపై 2 లక్షల రూపాయల ఫైన్‌వేసింది. కెవైసీ మార్గదర్శకాలు పాటించడంలో విఫలంకావడం, రిస్క్ కేటగిరీలో ఉన్న ఖాతాలపై కూడా క్రమానుగతంగా ఈ బ్యాంకు సమీక్ష నిర్వహించలేదు. ఇక హౌసింగ్ ఫైనాన్స్ నిబంధనల ఉల్లంఘన నేపథ్యంలో మిజోరాం కోపరేటివ్ అపెక్స్ బ్యాంకుకు 2లక్షల జరిమానా విధించింది. అనుమతికి మించిన రుణాలు మంజూరు చేసింది. బిర్భుమ్ డిస్ట్రిక్ట్ సహకారబ్యాంకుకు 1.10లక్షల జరిమానా విధించింది. రుణాల మంజూరులో బంధుప్రీతి చూపించడంతో శిషోరి సహకార బ్యాంకుకు లక్ష రూపాయల జరిమానా వేసింది.

# రిలయన్స్‌తో ఎస్‌బిఐ జత సంయుక్తంగా కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** దేశ బ్యాంకింగ్ రంగంలో దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మరో ప్రముఖ కార్పొరేట్ సంస్థ రిలయన్స్‌తో జతకట్టింది. ఎస్‌బిఐ కార్డు భాగస్వామ్యంతో రిలయన్స్ రిటైల్ కో బ్రాండెడ్ పేరుతో రిలయన్స్ ఎస్‌బీఐ కార్డ్‌ని తాజాగా ప్రారంభించింది. ఇరు సంస్థలు సంయుక్తంగా రిలయన్స్ ఎస్‌బీఐ ప్రైమ్, రిలయన్స్ ఎస్‌బీఐ కార్డ్ అనే రెండు రకాల కార్డులను ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకొచ్చాయి. ఈ కొత్త రకం లైఫ్ స్టైల్ క్రెడిట్ కార్డు ద్వారా వినియోగదారులు భిన్నమైన షాపింగ్ రివార్డులను పొందుతారని ఎస్‌బిఐ, రిలయన్స్ సంస్థలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపాయి.

ఈ క్రెడిట్ కార్డు రిలయన్స్ రిటైల్ ఆధ్వర్యంలోని ఫ్యాషన్, లైఫ్ స్టైల్ నుండి కిరాణా, ఎలక్ట్రానిక్స్ నుండి ఫార్మా వరకూ, ఫర్నిచర్ నుండి ఆభరణాల వరకూ మరెన్నో కొనుగోళ్లు, లావాదేవీలపై రికార్డులు, ప్రయోజనాలు లభిస్తాయని తెలిపాయి.

# ఎన్టీపీసీలో 9697 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** నేషనల్ థర్మల్ పవర్ స్టేషన్ (ఎన్టీపీసీ) రామగుండం ప్రాజెక్టులో అక్టోబరు నెల వరకూ 9697 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయింది. ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్)లో 79.04 శాతం పూర్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనో ఎన్టీపీసీ అధికారులు వీటి వివరాలను వెల్లడించారు. మొత్తం 7 యూనిట్లలో 2010 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. ఎన్టీపీసీ రామగుండం తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టులోని 800 మెగావ్లా యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తికి నాలుగు రోజుల క్రితం అంతరాయం కలిగింది. బూడిదవెళ్లే మార్గంలో లీకేజీ కావడంతో సాంకేతిక లోపం తలెత్తినట్లు ఎన్టీపీసీ అధికారులు తెలిపారు. ప్రస్తుతం లీకేజీకి సంబంధించిన రిపేర్ పనులు చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ప్లాంటులో విద్యుత్ ఉత్పత్తికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# పర్యావరణ హిత మైనింగ్‌కై కృషి జరగాలి

## మైనింగ్ డేలో మైన్స్ సేఫ్టీ డిప్యూటీ డైరక్టర్ ఈశ్వర్

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** అత్యాధునిక సాంకేతికతతో జాతి ప్రయోజనాల కోసం ఖనిజ సంపదను వెలికి తీయడంతో పాటు, పర్యావరణ హిత మైనింగ్ దిశగా మరింత కృషి జరగాలని మైన్స్ సేఫ్టీ డిప్యూటీ డైరక్టర్ రంగనాథ్ ఈశ్వర్ వెల్లడించారు. మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ చాప్టర్ కార్యాలయంలో బుధవారం ఇండియన్ మైనింగ్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈశ్వర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత్ ఒక అగ్రగామి ఆర్థికవ్యవస్తగా రూపుదిద్దుకుంటోందన్నారు. ఈ నేపథ్యంలో ఖనిజ సంపద వెలికి తీయడం, వాటిని సద్వినియోగం చేయడంలో ఇంజనీర్లు బృహత్తరమైన పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ఇదే సమయంలో పర్యావరణకు హాని కలిగించకుండా మైనింగ్ ప్రక్రియను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

నేడు పర్యావరణ హిత మైనింగ్ పద్ధతులు అందుబాటులోకి వచ్చినందున పర్యావరణానికి, సమీప గ్రామాలకు హాని కలుగని మేలైన పద్ధతులను సంబంధిత పరిశ్రమలు పాటించే విధంగా మైనింగ్ ఇంజనీర్లు, మేధావులు మార్గనిర్దేశం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

గతంతో పోల్చితే నేడు మైనింగ్ ఇంజనీరింగ్‌లో రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందని, ఈ దిశగా యువ ఇంజనీర్లను చైతన్యపరచాల్సిన బాధ్యత అసోసియేషన్‌పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎండిసి ఇడి బి సాహు, సెక్రటరీ జనరల్ ఎం నరసయ్య, ఉపాధ్యక్షులు డాక్టర్ ఎమ్మెస్ వెంకటరామయ్య, హైదరాబాద్ చాప్టర్ కార్యదర్శి ఎల్ కృష్ణ, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎండి పసి యుద్దీన్, రాజగోపాల్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలోని మైనింగ్ ఇంజనీరింగ్ విభాగంలోను, మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా స్టూడెం ట్స్ చాప్టర్ నేతృత్వంలో మైనింగ్ కళాశాలలోనూ మైనింగ్ డేని ఘనంగా నిర్వహించారు.

# యాదాద్రి విద్యుత్ ప్లాంట్‌కు అనుమతులివ్వండి

## కేంద్ర పర్యావరణ, అటవీ శాఖకు గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు సత్వరమే అనుమతులు ఇవ్వాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) ఆదేశాలు జారీ చేసింది. థర్మల్ ప్లాంట్‌కు పర్యావరణ, అటవీ అనుమతులను నెల లోపుగా ఇవ్వాలని కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ స్పష్టం చేసింది. పర్యావరణ అనుమతులు ఇవ్వడంలో కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేసింది. ఈ జాప్యం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని తెలిపింది. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు విషయమై గతంలో ముంబాయికి చెందిన పర్యావరణ వేత్తలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపి వీరి అభ్యంతరాలను కొట్టివేసింది. ఈ థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఇప్పటకే 20 వేల కోట్ల రూపాయల మేర వ్యయం చేశామని ఎన్జీటీ దృష్టికి తీసుకొచ్చింది. వీటన్నింటినీ పరిశీలించిన ఎన్జీటీ టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ (టిఓఆర్) ఇవ్వాలని కేంద్ర అటవీ శాఖను ఆదేశించింది. కాగా రాష్ట్రంలోని నల్లగొండ జిల్లాలో 4 వేల మెగావాట్ల సామర్థ్యం కలిగి, 35 వేల కోట్ల రూపాయలతో యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని జవిద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్‌కో నిర్మిస్తోంది.

# రాజధానిలో వెల్లువలా పెరుగుతున్న వ్యక్తిగత వాహనాలు

### 70 లక్షల మార్క్‌ను దాటిన టూ వీలర్స్, ఫోర్ వీలర్స్
### నగర శివారు జిల్లాలలో అత్యధికంగా రిజిస్ట్రేషన్
### బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, ముంబై తరువాత స్థానం హైదరాబాద్‌దే

**హైదరాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో వ్యక్తిగత వాహనాలు వెల్లువలా పెరుగుతున్నాయి. పల్లెలు మొదలు నగరాల వరకూ ప్రతీ ఇంట్లో కనీసం ఒకటి లేదు రెండు టూ వీలర్లు ఉండటం ఇప్పుడు సర్వసాధారణంగా మారింది. వ్యక్తిగత వాహనాల సంఖ్యను నియంత్రించడం లక్ష్యంగా ఒక ఇంట్లో ఒక వాహనం కంటే ఎక్కువ ఉంటే వాటి రిజిస్ట్రేషన్‌కు చలాన్ మొత్తంలో చెల్లించాల్సిన మొత్తాన్ని ప్రభుత్వం భారీగా పెంచింది. అయినప్పటికీ ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు, వీధి వ్యాపారులు ఇలా ప్రతీ ఒక్కరు ఏదో ఒక వాహనాన్ని కొనుగోలు చేస్తూనే ఉన్నారు. ఉద్యోగులు త్వరగా ఆఫీసులకు వెళ్లాలన్నా, విద్యార్థులు కాలేజీలకు వెళ్లాలన్నా, వ్యాపారులు తమ అవసరాల నిమిత్తం సరైన సమయంలో గమ్యస్థానానికి చేరుకోవాలన్నా టూ వీలర్ లేదా ఫోర్ వీలర్ తప్పనిసరిగా మారింది. దీనికి తోడు నగరంలోని అన్ని ప్రాంతాలకు ప్రభుత్వ రవాణా వ్యవస్థ అందుబాటులో లేకపోవడం కూడా ప్రజలు వ్యక్తిగత వాహనాల వైపు మొగ్గు చూపడానికి కారణమవుతోంది. దీంతో గత ఆరేళ్లలో రికార్డు స్థాయిలో ఐదు లక్షల కార్లు నగరంలో రిజిస్టర్ అయ్యాయి. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంతో పాటు శివారు జిల్లాలలో ప్రతీ ఏటా వ్యక్తిగత వాహనాలు వేల సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. రవాణా శాఖ తాజా గణాంకాల ప్రకారం... హైదరాబాద్, శివారు జిల్లాలలోని వ్యక్తిగత వాహనాల సంఖ్య 70 లక్షల మార్క్‌ను దాటింది. ఈ గణాంకాల మేరకు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలలో ఇప్పటి వరకు 56.9 లక్షల బైకులు, 14.1 లక్షల ఫోర్ వీలర్‌లు రిజిస్టర్ అయ్యాయి. నగర శివారు జిల్లాలను కలుపుకుంటే గ్రేటర్ హైదరాబాద్‌లో మొత్తంగా 77.4 లక్షల రిజిస్టర్డ్ వాహనాలు ఉన్నాయి. ఇందులో 1.07 లక్షల ఆటో రిక్షాలు, 3.07 లక్షల గూడ్స్ క్యారేజీలు, 90 వేలకు పైగా క్యాబ్‌లు ఉన్నాయి. మరోవైపు, కరోనా తరువాత ఫోర్ వీలర్ల సంఖ్య వేగంగా పెరుగుతోందని రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు. 2017లో కార్ల సంఖ్య 9.20 లక్షలు ఉండగా, ఆ సంఖ్య 2023లో 14.1 లక్షలకు చేరుకుంది. త్వరలో ఈ సంఖ్య 15 లక్షల మార్క్‌కు చేరుకునే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. అలాగే, 2017లో 39.54 లక్షలున్న ద్విచక్ర వాహనాల సంఖ్య ఈ ఏడాది 56.6 లక్షలకు చేరింది. మరోవైపు, దేశంలోని బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, ముంబై వంటి ప్రధాన నగరాల తరువాత ఎక్కువ వాహనాలు ఉన్న నగరాల జాబితాలో హైదరాబాద్ చేరింది. .

# సింగరేణిపై పార్టీల ఫోకస్

**అసెంబ్లీ ఎన్నికల్లో కార్మికులే కీలకం**

**ఆకట్టుకునేందుకు రాజకీయ పార్టీల యత్నాలు**

**ఉత్తర తెలంగాణలో వీరు మొగ్గు చూపిన వారికే అందలం**

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** నల్ల బంగారు సిరుల మాగాణి సింగరేణిపై రాజకీయ పార్టీలు ప్రత్యేక ఫోకస్ పెట్టాయి. అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఉత్తర తెలంగాణ జిల్లాలను ప్రభావితం చేసే శక్తి సింగరేణి కార్మికులకు ఉండటంతో వారిని ప్రసన్నం చేసుకునేందుకు అన్ని పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని దాదాపు 15 నియోజకవర్గాల్లో సింగరేణి కార్మికులదే పై చేయిగా ఉంది. సింగరేణి కాలరీస్‌లో 40 వేల మంది కార్మికులు ప్రత్యక్షంగా పనిచేస్తున్నారు. ఇక పరోక్షంగా మరో 60 వేల మంది వరకూ ఈ సంస్థపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు. ఆరు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి కార్మికులు ప్రత్యక్షంగా 11 నియోజకవర్గాలను, పరోక్షంగా మరో 4 నియోజకవర్గాలను ప్రభావితం చేయనున్నారు. దీంతో ప్రధాన రాజకీయ పార్టీలు సింగరేణి కారీస్‌పై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నాయి. గత ఎన్నికల్లో కోల్ బెల్ట్ ప్రాంతంలో సింగరేణి కార్మికులు మొగ్గు చూపిన పార్టీకు చెందిన అసెంబ్లీ అభ్యర్థులే గెలుపొందారు. ఈ నేపథ్యంలో మెజార్టీ కార్మికుల మద్దతును కూడగట్టుకునేందుకు ప్రధానంగా బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. కార్మికుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రచారాన్ని నిర్వహిస్తూ వారి మద్దతను కూడగట్టుకునే యత్నాలు చేస్తున్నాయి. ఈ నియోజకవర్గాల్లో సింగరేణి కార్మికులు వివిధ సమస్యలతో సతమతమవుతున్నప్పటికీ ముఖ్యంగా ఆదాయపు పన్ను మినహాయింపు, సొంత ఇంటి కల లాంటి డిమాండ్లు సుదీర్ఘకాలంగా ఎన్నికల హామీలకే పరిమితం అవుతూ వస్తు న్నాయి. ఈ డిమాండ్లను పరిష్కరించే పార్టీలను కార్మికులు ఆదరించే అవకాశాలు ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేసీఆర్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను మినహాయింపుపై శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ప్రస్తుతం ఈ ఆదాయపు పన్ను మినహాయింపు అంశం కేంద్ర ప్రభుత్వ పరిధిలో పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో తాము ఇచ్చిన హామీ మేరకు ఆదాయపు పన్ను మినహాయింపు విషయమై అసెంబ్లీలో తీర్మానం చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నామంటూ ప్రస్తుత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం చేస్తోంది. మళ్లీ తాము అధికారంలోకి వస్తే కేంద్రం మెడలు వంచైనా ఆదాయపు పన్ను నుండి మినహాయింపు కల్పిస్తామని సింగరేణి కార్మికులకు హామీ ఇస్తోంది. మరో ప్రధాన డిమాండ్ అయిన సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కూడా కృషి చేస్తామంటూ వాగ్దానం చేస్తోంది. మరోవైపు ప్రతిపక్ష బిజెపి, కాంగ్రెస్ పార్టీలు బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ కార్మికులను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. మళ్లీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వమే అధికారం లోకి వస్తుందని, తమ అభ్యర్థులను గెలిపిస్తే నిజామాబాద్‌కు పసుపు బోర్డు తీసుకొచ్చినట్లుగా సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను నుండి మినహాయింపు వచ్చేలా చేస్తామని బిజెపి హామీ ఇస్తోంది. అలాగే సొంత ఇంటి కలను కూడా నెరవేర్చుతామని చెబుతోంది. అంతేకాకుండా సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులతో పాటు, ఇరుగు పొరుగు నియోజకవర్గాల్లో నివసిస్తున్న రిటైర్డ్ కార్మికులను కూడా ఆకట్టుకునేలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ పాలనలోను, అంతకుముందు సుదీర్ఘంగా పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనూ సింగరేణి కార్మికులకు చేసిందేమీ లేదని ఈ రెండు పార్టీలను కార్నర్ చేస్తూ ప్రచారం చేస్తోంది. ఇక కాంగ్రెస్ పార్టీ అయితే కేంద్రంతో సఖ్యతగా ఉన్న సమయంలో బిఆర్ఎస్ పార్టీ ఎందుకని ఆదాయపు పన్ను మినహాయింపు చట్టానికి ఆమోద ముద్ర వేయించ లేకపోయిందో కార్మికులే అర్థం చేసుకోవాలని కార్మికులను తమ వైపునకు తిప్పుకునే ప్రయత్నం చేస్తోంది. తామకు అండగా నిలిస్తే కార్మికుల ప్రధాన సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇస్తోంది.

# 'అన్నారం'లో 'బుంగ'లు!

అప్రమత్తమై పడవల ద్వార ఇసుకబస్తాలను బుంగ ఏర్పడి ప్రాంతంలో వేస్తున్నారు. సరస్వతీ బ్యారేజీలో ప్రస్తుతం 5.71టిఎంసిల నీరు నిల్వ ఉంది. కాగా ఒక గేటు ఎత్తి 2357 క్యూసెక్కుల నీటిని కిందకు వదులుతున్నారు. సరస్వతీ బ్యారేజీలో 10.87టిఎంసిల నీటిని నిల్వ చేసే అవకాశం ఉంది. కాగా నీటి అడుగున ఏర్పడిన బుంగతో ప్రాజెక్టుకు ప్రమాదం ఏమి ఉండదని బుంగ ఏర్పడ్డ ప్రాంతంలో రక్షణ చర్యలు తీసుకుంటే సరిపోతుందని అధికారులు అంటున్నారు. ఇసక పైన ప్రాజెక్టును నిర్మించటంతో సాంకేతిక సమస్యలు వస్తున్నాయని గతంలో కూడ ఒకసారి ఇలాంటి పరిస్థితి ఏర్పడితే ఇసుకబస్తాలు వేసి రక్షణ చర్యలు చేపట్టామని వారు అంటున్నారు. బుంగద్వార నీరు బయటకు పోతున్నను దానిలో ఇసుక రావటం లేదని ఇసుకతో పాటు నీరు బయటకు వస్తే పిల్లర్లకు ప్రమాదంఉంటుందని వారు భావిస్తున్నారు. మూడుపిల్లర్ల కింద ఏర్పడ్డబుంగతో ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీరు క్రమక్రమంగా కిందకు పోతునా న్నయి.

**బ్యారేజీల్లో వరుస లీకేజీతో భయాందోళనలో ప్రజలు**

ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు వరుస లీకేజీలతో నియోజకవర్గ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో మంథని నియోజకవర్గంలో నిర్మాణం జరగటంతో ఈ ప్రాంత ప్రజలకు ఈ ప్రాజెక్టు ఏ మాత్రం ఉపయోగం లేకుండా పోయింది. కాని ప్రాజెక్టు లీకేజీతో మాత్రం మంథని నియోజకవర్గం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిన్న మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయి ప్రజలు భయంభ్రాంతులకు గురికాగా నేడు అన్నారం సరస్వతీ బ్యారేజీలోని మూడు పిల్లర్ల మద్య బుంగ ఏర్పడటంతో మరోసారి ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిన తరువాత ఒక్కసారిగా బ్యారేజీకి సంబంధించిన గేట్లు ఎత్తి నీటిని కిందకు విడుదల చేయటంతో పరివాహక గ్రామాల రైతుల పంటలు విద్యుత్‌మోటర్లు, పశువులు కొట్టుకపోవటంతో రైతులు అనేక విధాలుగా నష్టపోయారు. ఇప్పుడు సరస్వతీ బ్యారేజీ అదే పరిస్థితికి చేరుకోవటంతో పరివాహక గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బ్యారేజీల లీకేజీలపైన ప్రాజెక్టు అధికారులు స్పష్టమైన వివరణలు ఇస్తే తప్ప పరివాహక ప్రాంత ప్రజలు భయం గుప్పిట్లో నుండి బయటపడరు.

**సరస్వతికి వూట వస్తుంది బుంగకాదు**

అన్నారంలోని సరస్వతి బ్యారేజికి ఏలాంటీ ప్రమాదం సంభవించలేదని అన్నారం బ్యారేజి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. యాదగిరి తెలిపారు. అన్నారం బ్యారేజిపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు పరిసరప్రాంతాల్లో ప్రజలు పుకార్లను నమ్మి భయపడకూడదని కోరారు. ప్రతి సంవత్సరం ఓ అండ్ ఎం టెక్ అప్ చేస్తాం అని ఆయన తెలిపారు. 1275 మీటర్ల నిడివిలో రెండు చోట్ల వూట ఉంది ఎక్కడ కూడా ఇసుక రాలేదు. ఇరిగేషన్ శాఖ మరియు కాంట్రాక్టర్ ఆఫ్కాన్ సంస్థ మద్య నిర్వహణ బాధ్యత ఒప్పందం వుంది. సీపేజ్ ఉన్నచోట్ల నీళ్ళు తగ్గినప్పుడు మెటల్ సాండ్‌ఫిల్లర్ మీడియా వేస్తున్నాం సాండ్‌తోని రింగ్ బండ్ కూడా వేస్తున్నాం అవసరమైతే కెమికల్ గ్రౌటింగ్ కూడా వేస్తాం. ప్రతి ఏటా సివిల్ మెకానికల్ ఎలక్ట్రికల్ నిర్వహణ చేస్తున్నాం.

# పోటీకి దూరంగా బిజెపి కీలక నేతలు

**వెనకంజ వేయడంపై మండి పడుతున్న కార్యకర్తలు**

**త్యాగం చేస్తున్నామంటూ గొప్పలు**

**నేతల్లో వెంటాడుతున్న ఓటమి భయం**

**హైదరాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో బిజెపిలోని కీలక నేతలు వెనకంజ వేస్తున్నారు. పోటీ చేసేందుకు ఏమాత్రం ఆసక్తి చూపించడం లేదు. పార్టీలోని కీలక నేతలందరికి అదే పరిస్థితి కనిపిస్తోంది. గత ఎన్నికల్లో చూపించినంత ఆసక్తి ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో చూపించడం లేదు. పోటీకి దూరం దూరం అంటున్నారు. బిజెపి అధిష్టానం ఎంత ఒత్తిడి చేసిన ముందుకు రావడం లేదు. కొంత మంది మాత్రం సరె అంటూ అంటున్నారు. మరికొంత మంది అయితే ముందుగానే మేము పోటీ చేయమంటూ స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తాను పోటీకి దూరంగా ఉంటున్నట్లు ప్రకటించారు. ఆ తరువాత ఓబీసి మోర్చా జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ ప్రకటించారు. ఆ తరువాత మాజీ ఎంపిలు జితేందర్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, చాడ సురేష్‌రెడ్డి ప్రకటించారు. తాజా బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ తాను కూడా పోటీకి దూరంగా ఉంటున్నట్లు ప్రకటించారు. ఈ సారి అసెంబ్లీకి ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, లోకసభ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. మరోవైపు బిజెపిలో కొనసాగుతున్న మాజీ ఎంపి విజయశాంతి పోటీ చేసే అంశంపై క్లారిటీ ఇవ్వడం లేదు. తాను పోటీ చేయాలా? వద్దా అన్న అంశం ఇంకా నిర్ధారించుకోలేదు. అంతేకాకుండా విజయశాంతి గత కొంత కాలంగా పార్టీ విషయంలో అంటిముట్టనట్లుగా ఉంటున్నారు. బిజెపి కార్యక్రమాలకు సైతం దూరంగా ఉంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పోటీకి దూరంగా ఉంటున్నారనే వార్తలు వస్తున్నాయి. కరీంనగర్ నుండి బండి సంజయ్, కోరుట్ల నుంచి ధర్మపురి అరవింద్, బోథ్ నుంచి సోయం బాపూరావులు పోటీ చేస్తున్నారు. వీరితో పాటు ఈటల రాజేందర్ హుజురాబాద్, గజ్వెల్ నుంచి పోటీలో ఉండగా, గోషామహల్ నుంచి రాజాసింగ్ కూడా. 119 నియోజక వర్గాలకు సంబంధించి కేవలం 53 మందితో మాత్రమే తొలి జాబితా విడుదల చేశారు. ఇప్పటి వరకు మరో జాబితా విడుదల కాలేదు. మూడో జాబితా కోసం వేచిచూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. బిజెపి-జనసేన పొత్తు మరింత ఆయోమయాన్ని కలిగిస్తుంది. జనసేతో పొత్తువను నష్టం అంటూ నిరసనలు చేసే పరిస్థితి నెలకొంది.

**కేడర్‌లో అయోమయం:** బిజెపిలో సీనియర్లు పోటీకి దూరంగా ఉండటంతో కేడర్‌లో అయోమయంలో ఉన్నారు. పార్టీ కీలక నేతలో పోటీలో పాల్గొనకపోతే ఏమిటని ప్రశ్నిస్తున్నారు. తాము ఓడిపోతామన్న భయంతో పరోక్షంగా సంకేతాలు ఇస్తున్నారని కేడర్ వాపోతున్నారు. తాము పోటీ చేస్తూ ఉత్సాహపరచకపోవడంపై మండిపడుతున్నారు. త్యాగం చేస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటూ పోటీకి దూరంగా ఉండటం పార్టీకి మంచిది కాదని, కార్యకర్తలకు ఏం సమాధానం చెప్తారన్న ప్రశ్నలు వస్తున్నాయి. కేడర్‌ను ఉత్సాహపర చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# హమాస్‌ను సాగనంపి గాజాలో బహుళజాతి దళాలు..

**అమెరికా-ఇజ్రాయెల్ వ్యూహం!**

**గాజా, నవంబరు 1:** గాజాలో వివిధ రకాల పరిష్కారాలపై అమెరికా పలు సమీకరణలను పరిశీలిస్తోంది. తాజాగా గాజాను హమాస్ పట్టు నుంచి విడిపించిన తర్వాత ఎటువంటి వ్యూహం అనుసరించాలనే దానిపై అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ సెనెట్ కేటాయింపుల కమిటీ విచారణలో వెల్లడించారు. జనసాంద్రతతో కిక్కిరిసిన గాజాలో హమాస్ కొనసాగించడం సాధ్యంకాదని, అలాగని ఇజ్రాయెల్‌కు గాజాలో పాలనపై ఆసక్తిలేదని ఆయన కమిటీ ఎదుట చెప్పారు. ఈ రెండింటికి మధ్యే మార్గంగా ఉండే సమీకరణలను కూడా వాలా జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని చెప్పారు. గాజాలో పాలనకు ఒక దశలో పాలస్తీనా అథారిటీ సరిగ్గా సరిపోతుందనిపిస్తోందని, కానీ అది అక్కడ మనుగడ సాగించగలదా అనేదే ప్రశ్నార్థకమని చెప్పారు. సెనెట్ కమిటీ ఎదుట మాట్లాడుతూ, 'మీరు ఒక దశలో సాధ్యం కాకపోతే ఆ ప్రాంతంలోని పలు దేశాలను ప్రస్తుతం తాత్కాలిక పాలన ఏర్పాట్లో భాగస్వామిని చేయవచ్చు. అంతర్జాతీయ సంస్థలను కూడా భద్రత, పాలనలో సహకరించాలని ఆహ్వానించవచ్చు' అని బ్లింకెన్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో మల్టీ నేషనల్ ఫోర్సు (బహుళజాతి దళాలను) అక్కడ ఏర్పాటు చేయవచ్చనే వాదన బలంగా వినిపిస్తోంది. అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్



గురువారం ఇజ్రాయెల్‌లో పర్యటించనున్నారు. ఈ విషయాన్ని అధికారులు ధ్రువీకరించినట్లు పేర్కొంది. హమాస్ దాడులు చేశాక ఆయన ఇజ్రాయెల్ రావడం ఇది రెండోసారి.

గాజాలో పోరాటం ఉగ్రరూపం దాల్చింది. ఇజ్రాయెల్ దళాలకు,హమాస్ మిలిటెంట్లకు మధ్య తీవ్ర ఘర్షణ జరిగిన విషయం విదితమే. ఉత్తర గాజా సొరంగాలను సైన్యం ధ్వంసం చేసింది. దీంతో పాటు వైమానిక దాడులూ కొనసాగుతున్నాయి. భూతల దాడుల సందర్భంగా జరిగిన ఘర్షణలో ఇద్దరు ఇజ్రాయెల్ సైనికులు మరణించారు. మరో ఇద్దరు గాయపడ్డారు. గడచిన 24 గంటల్లో 300 వైమానిక దాడులు జరిగాయి. గాజా నగర శివార్లలోని జబాలియాలో శరణార్థ శిబిరం ఉన్న అపార్ట్‌మెంట్లపై బాంబుదాడి జరిగింది. ఈ ఘటనలో 50 మంది మరణించగా వందల మంది గాయపడ్డారు.



బుధవారం తెలంగాణభవన్‌లో మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

# ఆ అధికారం ఎథిక్స్ కమిటీకి లేదు: ఎంపీ మహువా మొయిత్రా



**న్యూఢిల్లీ,నవంబర్1:** పార్లమెంటులో ప్రశ్నలు అడగానికి డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా.. తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ నైతిక విలువ కమిటీకి నేరపూరిత ఆరోపణలను పరిశీలించే అధికారాలు లేవని ఆరోపించారు. ఈ మేరకు ఆమె కమిటీకి బుధవారం ఓ లేఖ రాశారు. కాగా ఎథిక్స్ కమిటీ ముందు హాజరయ్యేందుకు మహువా సిద్ధమైన విషయం తెలిసిందే అయితే కమిటీ ముందు హాజరయ్యే ఒకరోజు ముందు ఆమె లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది.తనకు జారీ చేసిన సమన్లను మీడియాకు విడుదల చేయడం సరైందని ఎథిక్స్ కమిటీ భావించినందున .. గురువారం విచారణకు ఎదుర్కొనే ముందు నా లేఖను సైతం విడుదల చేయడం ముఖ్యమని భావిస్తున్నాను అని ఆమె చెప్పారు. కమిటీ చైర్‌పర్సన్ వినోద్ కుమార్ సోంకర్‌కు రాసిన లేఖలో..తనపైవచ్చిన నేరపూరిత ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు లోక్‌సభ ఎథిక్స్ కమిటీ సరైన వేదికేనా. అని మహువా ప్రశ్నించారు. పార్లమెంటరీ కమిటీలకు నేరారోపణలను విచారించే క్రిమినల్ అధికార పరిధి లేదని పేర్కొన్నారు. చట్టపరమైన దర్యాప్తు సంస్థలు మాత్రమే ఇటువంటి కేసులో విచారించవచ్చునని చెప్పారు. దేశ రాజ్యాంగ నిర్మాతలు పార్లమెంటరీ కమిటీల దుర్వినియోగాన్ని నిరోధించే లక్ష్యంతో ఇలాంటి ఏర్పాట్లుచేశారని మొయిత్రా తెలిపారు. వ్యాపార వేత్త దర్శన్ హీరానందానిని ప్రశ్నించేందుకు అనుమతించాలని మొయిత్రా డిమాండ్ చేశారు. కాగా పార్లమెంట్‌లోఅడిగేందుకు తన నుంచి ప్రశ్నలు స్వీకరించినట్లు దర్శన్ ఆరోపిస్తున్నారు. అంతేగాక దుబాయ్ నుంచి ప్రశ్నలు పోస్టు చేసేందుకు ఆమె పార్లమెంట్ లాగిన్ ఐడీ,పాస్‌వర్డ్‌ను వాడినట్లు తెలిపారు. కాగా అదానీ గ్రూపును ప్రధానమంత్రి నరేంద్ర మోడీని లక్ష్యంగా చేసుకునేలా పార్లమెంటులో ప్రశ్నలు అడిగేందుకు మొయిత్రా వ్యాపారవేత్త దర్శన్ హీరానందానీ నుంచి డబ్బులు తీసుకుంటున్నారని బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయన లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాయగా నైతిక విలువపై ఏర్పాటైన పార్లమెంటరీ కమిటీ విచారణ చేపట్టింది. ఈ కేసులో నవంబర్ రెండున మహువా లోక్‌సభ ఎథిక్స్ ముందు విచారణకు హాజరై తన వాంగ్మూలాన్ని ఇవ్వనున్నారు. ఈ కేసులో నిషికాంత్‌దూబే, న్యాయవాది జై అనంత్ దేహద్రాయ్‌లు ఇప్పటికే కమిటీముందు హాజరై తమ వాంగ్మూలాలను నమోదు చేశారు.

# కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేస్తే.. జైలు నుంచే పరిపాలన: సౌరభ్ భరద్వాజ్

**న్యూఢిల్లీ,నవంబర్1:** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ని ఈడీ అరెస్ట్ చేస్తే.. ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం జైలునుంచే పని చేస్తుందని ఆ పార్టీ సీనియర్ నేత సౌరభ్ భరద్వాజ్ అన్నారు.కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేస్తారన్న వార్తల నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నవంబర్ 2న ఈడీ అధికారుల కేజ్రీవాల్‌ని అరెస్ట్ చేయాలని చూస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా విచారణ కోసం రేపు ఉదయం రావాలని ఈడీ అధికారులు ఆదేశించినట్లు తెలిపారు. కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం అరెస్టు చేసే అవకాశం ఉందని ఆప్ మంగళవారం ఆందోళన వ్యక్తం చేసింది. మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ , మరో ఇద్దరు సీని యర్ నేతలు ఇప్పటికే జైలులోఉన్నారు. కేజ్రీవాల్ జైలుకు వెళితే పార్టీ వ్యూహాం ఏంటంటే ప్రశ్నకు స్పందించిన భరద్వాజ్ అంతర్గతంగా చర్చించి



నేతలు భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తారని చెప్పారు. పార్టీ నేతలంతా జైలులో ఉంటే, అప్పుడు, ప్రభుత్వం పార్టీ జైలునుంచి పనిచేస్తాయి. బీజేపీ కోరుకుంటోంది అదే. ఉచిత విద్య, ఉచిత నీరు,ఆసుపత్రులు, మొహల్లా క్లినిక్‌లు నిలిచి పోవాలని ఆ పార్టీ కోరుకుంటున్నారు. అయితే ఆ 'వింద్ కేజ్రీవాల్ ఎల్లపరిస్థితుల్లో బీజేపీ కుట్రలు సాగనివ్వరు. బీజేపీకు ఎవరు అడ్డంగా ఉన్న వాళ్లను ఏదో విధంగా జైలుకు పంపుతారు.

# రవాణా శాఖ ఉద్యోగులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు: ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్

**హైదరాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త:** రవాణాశాఖ అధికారులు , ఇతర సిబ్బందికి ఎన్నికల విధుల నుంచి ప్రభుత్వం మినహాయింపునిచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర ఖజానాకు ఈ శాఖ ఆదాయం సమకూరుస్తుందని, అంతేగాక, నిత్యం ప్రజలతో మమేకం అయ్యే ఈ శాఖ రోజువారీ కార్యకలాపాలకు ఇబ్బంది కలగకూడదని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో సీఎస్ పేర్కొన్నారు.

# కేంద్రం కనుసన్నల్లోనే విపక్ష నేతల ఫోన్ల హ్యాకింగ్: చిదంబరం

**న్యూఢిల్లీ,నవంబర్1:** దేశవ్యాప్తంగా ఫోన్ల హ్యాకింగ్ వ్యవహారం మళ్లీ దుమారం రేపుతోంది. తమ ఐఫోన్లను హ్యాక్ చేస్తున్నారంటూ పలువురు విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. పలువురు ప్రతిపక్ష ఎంపీలు, నేతల ఫోన్లకు యాపిల్ ఉంచి ఒకేసారి 'హ్యాకింగ్ అలర్ట్ సదేశాలు రావడం సంచలనంగా మారింది. ఈ అంశంపై కేంద్రంలోని బీజేపీ సర్కార్ లక్ష్యంగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. వరదలది విపక్షనేతలకు యాపిల్ నుంచి హ్యాకింగ్‌అలర్ట్ మెసేజ్‌లు రావడం కేంద్రం కనుసన్నల్లోనే ఇదంతా జరుగుతోందనే అనుమానాలు రేకెత్తిస్తోందని కాంగ్రెస్‌నేత , మాజీ కేంద్ర మంత్రి పి. చిదంబరం అన్నారు. విపక్ష నేతలకే ఎందుకిలా జరుగుతోంది? విపక్షనేతల ఫోన్ల ను హ్యాకింగ్ చేయడానికివ్వరికి ఆసక్తి ఉంటుందని ట్విటర్ వేదికగా చిదంబరం ప్రశ్నించారు. పెగాసస్ వ్యవహారం తర్వాత ఇప్పుడు అందరి అనుమానం ప్రభుత్వ ఏజెన్సీ వైపే ఉందని,ఇప్పటి వరకు కేవలం అనుమానం మాత్రమేనని అన్నారు. ఇక నియమాలు బాహాటంగా విస్మరిస్తున్నారని, విపక్షనేతల ఫోన్ హ్యాకింగ్‌కు



కేంద్రఏజెన్సీలదే బాధ్యతని కాంగ్రెస్ నేత టీఎస్‌సింగ్‌దేవ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లఘిస్తోందని, అంటే మీరు నియంతృత్వ పోకడలతో వ్యవహరిస్తున్నారని ఆయన కాషాయ పాలకులను దుయ్యబట్టారు.

# విపక్ష ఎంపీలను ఎవరో ఆట పట్టించారనుకుంటా..

**హ్యాకింగ్ వివాదంపై పీయూష్ గోయెల్ వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, నవంబరు 1:** తమ ఆపిల్ ఫోన్లలో హ్యాకింగ్ యత్నాలకు సంబంధించిన అలర్ట్‌లు వచ్చాయంటూ విపక్షనేతలు చేసిన ఆరోపణలు కలకలం సృష్టించాయి. ఈ ఆరోపణలను కేంద్రమంత్రి పీయూష్ గోయెల్ తోసిపుచ్చారు. విపక్ష నేతలను ఎవరో సరదాగా ఆటపట్టించి ఉండొచ్చని వ్యాఖ్యానించారు. 'విపక్ష నేతలపై ఎవరో ప్రాంక్ చేసి ఉండొచ్చని నేను అనుకుంటున్నా. దానిపై వారు ఫిర్యాదు చేయాలి. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది' అని మీడియా అడిగిన ప్రశ్నకు గోయెల్ జవాబు ఇచ్చారు. ఈ సందర్భంగా విపక్షాలపై విమర్శలు గుప్పించారు. 'ప్రస్తుతం విపక్ష పార్టీలు బలహీనదశలో ఉన్నాయని భావిస్తున్నారు. అందుకే ఆ పార్టీల నేతలు ప్రతిచోట్లా కుట్రకోణాల్లో చూస్తున్నారు. ఇది ఒక లోపం వల్ల జరిగి ఉండొచ్చని, 150 దేశాల్లోని ప్రజలకు ఈ సందేశం వచ్చిందని ఆపిల్ సంస్థే స్వయంగా వెల్లడించింది. దీనిని బట్టి చూస్తే ప్రపంచవ్యాప్తంగా హ్యాకర్లు మరుగా ఉన్నారని కనిపిస్తోంది. ఈ వ్యవహారంపై విచారణ జరుపుతాం' అని వెల్లడించారు. అలాగే విపక్ష నేతలు ఎదుసుకుంటూ అని చెప్పినట్లు, అయితే వారి పరిస్థితి ఏంటో దేశం మొత్తానికి తెలుసని గోయెల్ ఎద్దేవా చేశారు. వారు ప్రస్తుతం అంతర్గత పోరులో చిక్కుకుపోయి ఉన్నారని విమర్శించారు. వారు ప్రభుత్వంపై విమర్శలు



చేసే ముందు వారి బలహీనతలను సమీక్షించుకోవాలని మరకలు అంటించారు. ప్రస్తుత వ్యవహారంలో ప్రభుత్వ పాత్ర ఏమీ లేదని స్పష్టం చేశారు. తమ ఫోన్లను హ్యాక్ చేసేందుకు ప్రభుత్వ ప్రాయోజిత వ్యక్తుల ద్వారా ప్రయత్నం జరిగినట్టు అలర్ట్ సందేశాలు వచ్చినట్లు మంగళవారం విపక్ష ఎంపీలు మహువా మొయిత్రా, ప్రియాంక చతుర్వేది, రాఘవ్ చద్దా, అసదుద్దీన్ ఒవైసీ, శశిథరూర్ వెల్లడించిన విషయం విదితమే. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ సీనియర్ నేత కేసి వేణుగోపాల్‌కు ఈ అలర్ట్ వచ్చినట్లు తెలిసింది.

# ప్రమాదాల నివారణల్లో ఆర్టీసీ డ్రైవర్లకు శిక్షణ

**డ్యూటీ వేళల్లో సెల్‌ఫోన్‌పై నియంత్రణ**

**గమ్యం యాప్‌తో ప్రయాణికులకు ఎప్పటికప్పుడు సమాచారం**

**హైదరాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త :** ప్రమాదాల నివారణకు టీఎస్ఆర్టీసీ వినూత్న చర్యలకు శ్రీకారం చుడుతోంది. డ్రైవర్లు సెల్‌ఫోన్ మాట్లాడుతూ బస్సు నడుపుతున్న క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్న నేపథ్యంలో ఆ దిశగా నియంత్రణ చర్యలు చేపట్టింది. డ్రైవర్ల ఏకాగ్రత దెబ్బ తినకుండా ఉండేందుకు కీలకమైన చర్యల్లో భాగంగా డ్యూటీలో చేరినప్పటి నుంచి తిరిగి డ్యూటీ ముగిసే వరకూ చివరకు విశ్రాంతి సమయంలోనూ సెల్‌ఫోన్ వాడకుండా నిషేధించింది. డ్రైవర్లు ఈ నిబంధనను కచ్చితంగా పాటించేలా అవగాహన కల్పించి ఆ తరువాత దాన్ని పాటించని వారిపై కఠినంగా వ్యవహరించనుంది. ఐటీలు డ్రైవర్లు విధుల్లో సెల్‌ఫోన్ మాట్లాడుతున్నప్పుడు ప్రమాదాలు జరుగుతున్న సంఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. దీంతో ఆర్టీసీ సంస్థపై విమర్శలు వెల్లువెత్తాయి. యాజమాన్యం డ్రైవర్లపై చర్యలు తీసుకోకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, డ్రైవర్ల తప్పిదాల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారన్న ఆరోపణలు వ్యక్తం కావడంతో సంస్థ యాజమాన్యం దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా సుదూర ప్రాంతాలకు వెళ్లే డ్రైవర్లు డ్యూటీ ప్రారంభమయ్యే సమయంలోనే అక్కడి బస్సు డిపో లో ఏర్పాటు చేసిన ఏటీఎం కార్యాలయంలో సెల్‌ఫోన్‌ను డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఇక ఏసీ బస్సుల్లో అయితే, డ్రైవర్ తన వెంట ఉండే అటెండర్‌కు మొబైల్ ఫోన్ అప్పగించాలి. కుటుంబ సభ్యులు లేదా ఇతర నుంచి ముఖ్యమైన కాల్స్ వచ్చిన సమయంలో అటెండర్ వద్ద నుంచి తన ఫోన్‌ను తీసుకుని బస్సును పక్కన ఆపి మాట్లాడిన తరువాతనే బస్సును నడపాల్సి ఉంటుంది. ఇద్దరు డ్రైవర్లు ఉండే నాన్ ఏసీ దూర ప్రాంత బస్సుల్లో అయితే, రెండో డ్రైవర్‌కు ఫోన్ అప్పగించాల్సి ఉంటుంది. మరోవైపు, హైదరాబాద్ నగరంలో ఆర్టీసీ బస్సుడ్రైవర్ల కారణంగా ప్రమాదాలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. నగరంలో రోడ్లు రద్దీగా ఉండటంతో పాటు వాహనాలు అధికంగా ఉండటం అదే సమయంలో ఆర్టీసీ బస్ డ్రైవర్లు సెల్‌ఫోన్ నడుపుతూ డ్రైవింగ్ చేస్తున్న కారణంగా తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ఘటనల్లో వాహనదారులు, పాద చారులు ప్రాణాలు కోల్పోతున్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని టీఎస్ ఆర్టీసీ నిర్ణయించింది. అవగాహన కార్యక్రమం తరువాత ఈ నిబంధన పాటించని వారి నుంచి మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని 2 నెలల పాటు బస్ డిపోల్లోనే ఉంచనున్నారు. అప్పటికీ డ్రైవర్ల తీరు మారకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకోనుందని ఆర్టీసీ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఇక బస్సు టికెట్లను అడ్వాన్స్‌గా ఆన్‌లైన్ ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టం ద్వారా బుక్ చేసుకున్నప్పుడు ప్రయాణికుడికి సంబంధిత బస్ డ్రైవర్ సెల్ నంబరును ఇస్తున్నారు. బస్సును ట్రాక్ చేసే సమయంలో ప్రయాణికుడు డ్రైవర్‌కు పలుమార్లు ఫోన్ చేయడం ప్రమాదకరంగా పరిణమించింది. ఈ ఇబ్బందులను అధిగమించడానికి టీఎస్ఆర్టీసీ ఇటీవలే ప్రయాణికుల సౌకర్యార్థం గమ్యం యాప్‌ను ప్రారంభించింది. ఈ యాప్ ద్వారా ప్రయాణికుడు తాను ప్రయాణించాల్సిన బస్సు ఎక్కడ ఉంది ఎప్పుడు బయలుదేరింది. తాను ఉన్న ప్రదేశానికి ఎప్పుడు వస్తుంది ? అనే నిర్దిష్ట సమాచారాన్ని తెలుసుకునే వెసులుబాటు వీలు కలిగింది. ఈ యాప్‌పై కూడా రానున్న రోజుల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని టీఎస్ఆర్టీసీ నిర్ణయించింది.

# పొలిటికల్ థ్రిల్లర్‌గా 'కోట బొమ్మాళి పిఎస్'

జిఎ2 సంస్థ నిర్మించి మరో బ్లాక్‌బస్టర్ పొలిటికల్ థ్రిల్లర్ 'కోట బొమ్మాళి పిఎస్'.. నవంబర్ 24న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. తెలుగులో అనేక సినిమాలు నిర్మించి సూపర్‌హిట్స్, బ్లాక్‌బస్టర్స్ అందుకుంది గీతా ఆర్ట్స్ 2 సంస్థ. జిఎ2 బ్యానర్ ద్వారా పలు చిత్రాలు ప్రశంసలు అందుకున్న సంగతి తెలిసిందే.. కొన్ని ఇతర భాషలకు చెందిన సినిమాలను కూడ తెలుగులో రిలీజ్ చేసి సక్సెస్ అందుకున్నారు.. తాజాగా మలయాళ సూపర్‌హిట్ నాయాట్టుకి రీమేక్‌గా కోట బొమ్మాళి పిఎస్‌ను ఈసంస్థ నిర్మించింది.. ఈసినిమాకు నిర్మాతలుగా బన్నీవాస్, విద్యా కొప్పినీడి వ్యవహరిస్తున్నారు.. తేజ మార్ని దర్శకుడు.. శ్రీకాంత్ మేక ప్రధాన పాత్రలోనటిస్తున్నారు. ఈచిత్రంలో వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రత్యేక పాత్రలో నటిస్తునాననరు. రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ కీలకపాత్రలు



పోషిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన మోషన్ పోస్టర్‌కు చక్కటి స్పందన వచ్చింది.. ఇటీవల విడుదల చేసిన లింగి లింగి లింగిడి అంటూ సాగిన శ్రీకాకుళం మాస్ జానపద పాటకు కొన్నికోట్ల వ్యూస్ లభించటంతోపాటు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారి ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచింది.. దీంతో అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈచిత్రం విడుదల తేదీని యూనిట్ ప్రకటించింది.. నవంబర్ 24న ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు.. ఈ సందర్భంగా విడుదల తేదీ పోస్టర్‌ను ఆవిష్కరించారు.. పోలీసుకు రాజకీయ నాయకుడికి మధ్య జరిగే పవర్‌ఫుల్ పొలిటికల్ పవర్‌గేమ్‌గా తెరకెక్కింది... ఈచిత్రం తెలంగాణలో ఎన్నికలు జరిగే సమయంలో నవంబర్ 24న విడుదల కానుండటంతో ఈసినిమాపై అందరిలోనూ మరింత ఆసక్తిపెరిగింది.. జోహార్, అర్జున ఫాల్గుణ వంటి చిత్రాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న తేజ మార్ని ఈసినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు..

# 'డబుల్ ఇస్మార్ట్' కోసం సిక్స్‌ప్యాక్



హీరో రామ్ పోతినేని మళ్లీ 'ఉస్తాద్' మోడ్‌లోకి వచ్చారు.. సెన్సేషనల్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తో చేస్తున్న తన పాన్ ఇండియా చిత్రం డబుల్ ఇస్మార్ట్ షూటింగ్‌ను తిరిగి ప్రారంభించారు. ప్రస్తుతం ముంబైలో షూటింగ్ జరుగుతోంది.. తన మునుపటి చిత్రం స్కంద కోసం బరువు పెరిగిన రామ్ డబుల్ ఇస్మార్ట్ కోసం కొన్ని కిలోల బరువు తగ్గారు.. ఈసినిమా కోసం రామ్ సిక్స్ ప్యాక్ అబ్స్ సాధించారు. రామ్ పంచుకున్న ఫొటోలు తన కండలు తిరిగిన ఫిజిక్‌ను ప్రజెంట్ చేశాయి. రామ్ తన ముఖాన్ని దాచుకున్నప్పటికీ, వెస్ట్‌లో మాచోగా కన్పిస్తున్నారు.. రామ్ ఈమేకోవర్ చేసిన క్రెడిట్ పూరి జగన్నాద్‌కి కూడ దక్కుతుంది.. రామ్, పూరి జగన్నాథ్ డెడ్లీ కాంబినేషన్‌లో బ్లాక్‌బస్టర్ అయిన ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా డబుల్ ఇస్మార్ట్‌ను పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మి కౌర్ నిర్మిస్తున్నారు. మాస్ యాక్షన్ సినిమాలను ఇష్టపడేవారికి ఈసినిమా సరికొత్త అనుభూతినిస్తుందని అంటున్నారు. సాంకేతికగా అత్యున్నత ప్రమాణాలతో హై బడ్జెట్‌తో డబుల్ ఇస్మార్ట్ రూపొందుతోంది.. వచ్చే ఏడాది మార్చి 8న మహా శివరాత్రికి ఈచిత్రం తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ , హిందీ భాషల్లో విడుదల కానుంది.

# రొమాంటిక్‌లో హెవీ ఎమోషన్

నాచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం హాయ్ నాన్న.. సినిమా విడుదల తేదీ దగ్గరపడుతోంది.. మూవీ టీమ్ ప్రమోషన్స్‌లో జోరు పెంచింది... వరుస అప్‌డేట్స్ ఇస్తోంది.. ఇప్పటికే విడుదలైన టీజర్ బ్యూటిఫుల్ ఎమోషన్‌తో సినిమాలో ఉన్న డాటర్ సెంటిమెంట్, హీరో హీరోయిన్ లవ్ జర్నీ వంటి ఎలిమెంట్స్‌తో ఆకట్టుకుంది... తాజాగా మూడవ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు. దీన్నివిడుదల చేయనున్నారు.. అమ్మాడి.. పేరుతో ఈ నెల4వ తేదీన ఈ పాటను విడుదల చేయనున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించిన ప్రోమోను కూడ విడుదల చేశారు. ప్రాణం అల్లాడి పాద అమ్మాడి అంటూ సాగిన ఈ ప్రోమోలో నానిని, మృణాల్ టచ్ చేస్తూ స్యాడ్ అండ్ స్మైలింగ్‌తో ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్ చాలా అందంగా అన్పించాయి.. చూస్తుంటే జోడీ మధ్య కెమిస్ట్రీ నెక్స్ట్ లెవల్‌లో ఉండబోతోందని అర్థమవుతోంది.. సాంగ్ మంచి రొమాంటిక్‌గా ఉండబోతుందని తెలుస్తోంది.. తండ్రీ కూతుళ్ల మధ్య ఎమోషనల్ బాండింగ్ నేపథ్యలోహాయ్ నాన్న చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్టు ఇప్పటికే మేకర్స్ చెప్పారు.. హేషమ్ అబ్దుల్‌వాహబ్ సంగీతం అందించారు. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల సంయుక్తంగా నిర్మించారు.. బేబీ కియారా నాని కూతురుగానటించింది.. డిసెంబర్ 7న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.



# నందమూరి కళ్యాణ్‌రామ్ 'డెవిల్'



నందమూరి కళ్యాణ్‌రామ్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ అభిషేక్ నామా దర్శకత్వంలో తెరకెక్కు తున్న చిత్రం డెవిల్.. ఈచిత్రంలో కళ్యాణ్ రామ్ సీక్రెట్ ఏజెంట్‌గా నటిస్తునాననరు. అభిషేక్ పిక్చర్స్ పతాకంపై నిర్మిస్తున్న ఈచిత్రానికి స్టోరీ, స్క్రీన్‌ప్లే డైలాగులు శ్రీకాంత్ విస్సా అందిస్తు న్నారు. తాజా సమాచారం ప్రకారం రిలీజ్ తేదీన వాయిదా పడినట్టు తెలిసింది.. పలు సాంకేతిక కారణాల వల్ల బ్యాగ్రౌండ్ స్కోర్, విఎఫ్‌ఎక్స్ పనులకారణంగా సినిమా విడుదలను వాయిదా వేస్తున్నట్టు తెలిసింది.. త్వరలో మేకర్స్ కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారని తెలిసింది.. సంయుక్తమీనన్ ఇందులో లేడీ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. హంవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంపై ప్రేక్షకు ల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.



# ఈవెంట్‌నే హీటెక్కించిన 'బుట్టబొమ్మ'..!



అందాల భామ పూజా హెగ్డే... తాజాగా ముంబై ఇండస్ట్రీలోకెరీర్ గురించి ఆలోచిస్తోందని సమాచారం..ఈ క్రమంలోనే ఆమె స్థానికంగా జరిగే ఈవెంట్స్‌లో పాల్గొంటూ ఒకింత వేడి పుట్టిస్తోంది.. తాజాగా ముంబైలోభారీ స్టార్ స్టడెడ్‌లోకి బుట్టబొమ్మ అడుగుపెట్టింది.. స్మోకింగ్ హాట్ లుక్‌లో వీక్షకులను అబ్బురపరచింది.. సెక్సీకాఫీ కలర్ గౌను షూట్‌లో జియో వరల్డ్ ప్లాజా గ్రాండ్ లాంచ్‌లో మెరిసింది.. నెక్‌లైన్ గౌన్, థై స్లిట్ ఫ్రాక్‌లో మతులు చెదగొట్టింది.. అందమైన ఒంపుసొంపులను ఈ డిజైనర్ డ్రెస్ ఎంతో ఆందంగా ఆవిష్కరించింది.. మినిమ్ మేకప్‌తో టోన్డ్ బాడీని ఆవిష్కరించిన పూజా ఈవెంట్‌ను హీటెక్కించింది.

# 'నరకాసుర'పై పూర్తినమ్మకంతో ఉన్నాం:

**పలాస.. ఫేమ్ రక్షిత్ అట్లూరి హీరోగా నటించిన సినిమా నరకాసుర.. అపర్ణ జనార్ధన్, సంకీర్త విపిన్ హీరోయిన్లుగా కన్పించనున్నారు. ఈసినిమాను సుముఖ క్రియేషన్స్, ఐడియల్ ఫిలిం మేకర్స్ బ్యానర్స్‌పై డాక్టర్ అజ్జా శ్రీనివాస్ నిర్మించారు.. సెబాస్టియన్ నోవా అకోస్టా జూనియర్ దర్శకత్వం వహించారు. ఈనెల 3న తెలుగుతోపాటు హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.. ఈసందర్భంగా సినిమా హైలెట్స్, తన కెరీర్ విశేషాలను రక్షిత్ అట్లూరి మీడియాతో పంచుకున్నారు.**

నరకాసుర మూవీ ఎపి, తమిళనాడు సరిహద్దులోని ఓ కాఫీ ఎసేఉట్టట్ నేపథ్యంలో సాగుతుంది.. ఈసినిమాలో నేను లారీ డ్రైవర్ శివ అనే పాత్రలో నటించాను. నాజర్‌గారు కాఫీ ఎస్టేట్ సూపర్‌వైజర్ క్యారెక్టర్ చేశారు. నేను ఆయన దగ్గర పనిచేసే డ్రైవర్ కమ్ పెప్పర్ హార్వెస్టర్‌గా కన్పిస్తాను. నా గత సినిమా పలాసలో దళితులకు సంబంధించిన సమస్యలు చూపించినట్టే నరకాసురలో హిజ్రాలకు సంబంధించిన పాయింట్ ఒకటి తీసుకున్నాం... కథలో ఇదొక అంశం మాత్రమే సినిమా అంతా కమర్షియల్ ఎలిమెంట్స్‌తోఉంటుంది.. అ ట్రాన్స్‌జెండర్స్ అంశం కతలో ఒక సంఘర్షణకు కారణంగా నిలుస్తుంది... పలాస రిలీజైన తర్వాత 2020లో నరకాసుర మూవీని స్టార్ట్‌చేశాం.. ఏడాదిలో సినిమా కంప్లీట్ చేయాలనుకున్నాం. అయితే ఇది పెద్ద స్కేల్‌సినిమా. నాజర్, చరణ్‌రాజ్, శ్రీమాన్ చాలా మంచి ప్యాడింగ్ ఆర్టిస్టులున్నారు. కథపరంగా చత్తీస్‌ఘడ్, ఒడిసా, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో షూటింగ్ చేశాం... మధ్యలో రెండుసార్లుకోవిడ్ వేవ్స్ వచ్చాయి. దీంతో ఆర్టిస్టుల కాంబినేషన్స్‌కు డేట్స్ కుదరలేదు.. ఏడాది అనుకున్న మూవీ షూటింగ్‌కు రెండున్నర సంవత్సరాల కాలం పట్టింది.. నేను ఈ క్యారెక్టర్ కోసం చేసుకున్న గెటప్ వల్ల మరో ప్రాజెక్టు చేయలేకపోయాను.. మా డైరెక్టర్‌గారికి యాక్సిడెంట్ అయి చేయి కోల్పోవటం కూడ డిలేకు కారణం అయ్యింది. అయితే నరకాసుర కంప్లీట్ చేసే దశలో ఆపరేషన్ రావణ్, శశివదనే అనే రెండు సినిమాల్లో నటించాను.. ఆ రెండు సినిమాలు ఇపుడు పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉన్నాయి. ఇందులో నరకాసురుడికి సంబంధించిన అంశాలేమీ ఉండవు.. టీజర్ లో చూపించినట్టు రాక్షసుల్ని చంపాలంటే మనం అంతకంటే చెడ్డగా ఉండాలి. అనే పోలిక తీసుకుని టైటిల్‌పెట్టాం.. గత మూడు నెలలుగా ప్రతి వారం మూడు, నాలుగు సినిమాలు రిలీజ్ అవుతూనే ఉన్నాయి. ఈనెల 3న మా సినిమా రిలీజ్‌కు మంచి డేట్ అనుకున్నాం.. ఎందుకంటే దసరా సినిమాల సందడి కాస్త తగ్గింది.. అలాగే పెద్ద సినిమాలేవీ ఈ వారం రిలీజ్ కావటం లేదు. నరకాసురలో ఒక లాంగ్ యాక్షన్ సీక్వెన్స్ ఉంటుంది. మధ్యప్రదేశ్‌లో 20 రోజులపాటు ఆ యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేశాం.. అక్కడ చలిఎక్కువ., పైగా రాత్రిపూట వర్షంలో ఆ ఫైట్‌సీన్ చేయాల్సి వచ్చింది..అపుడు కష్టం అన్పించినా, స్క్రీన్ మీద అవుట్‌పుట్ చూశాక హ్యాపీగా ఫీలయ్యాం... ఈసినిమాకు పుష్ప మూవీకి ఎలాంటి పోలిక ఉండదు. సినిమా పుష్ప కంటే ముందే షూట్ బిగిన్ అయ్యింది. ఇందులో స్మగ్లింగ్ లాంటివి ఉండవు.. కాఫీ ఎస్టేట్‌లోనేను లారీడ్రైవర్‌గా పనిచేస్తా... మంచి మాస్ హీరోగా పేరు తెచ్చుకోవాలని ఉంది.. ఎందుకంటే పలాస మూవీలోనేనుచేసిన యాక్షన్ సీన్స్ చూసుకున్నపుడు ఫైట్స్ బాగా చేశాను అన్పించింది. నటుడిగా మంచి పేరు తెచ్చుకోవాలని ఉంది.. పలాస సినిమాలోనాలుగు వేరియేషన్స్ ఉన్న క్యారెక్టర్‌లోబాగా నటించాను అనే పేరొచ్చింది.. ఆ పేరు కాపాడుకుంటూ సినమాలు చేస్తా... పాటలు, ఫైట్స్ ఫార్మాట్‌లో వెళ్లను.. ఈసినిమాలో పాటలు, ఫైట్స్ కథలో భాగంగా వస్తుంటాయి.. నరకాసుర సినిమా చేస్తున్నపుడు మరిక్నొ ప్రాజెక్టులు వచ్చాయి. కానీ నేను ఈ గెటప్ వల్ల చేయలేకపోయా... పొలిమేర1 కూడ నేనే చేయాలినసంది.. అయితే ఆ ప్రాజెక్ట్సు చేయలేకపోయినందుకు బాధ లేదు.. మాసినిమా హిట్ అవుతుందని నమ్మకంతో ఉన్నాం.. సినిమా మేకింగ్ ఆలస్యం అవటం వల్ల బడ్జెట్ పెరిగింది.. అయితే మా ప్రొడ్యూసర్లు పూర్తి సపోర్ట్‌చేశారు. సినిమా అవుట్‌పుట్ వల్లే మేమంతా నమ్మకంగా ఉన్నాం.. శశివదనే, ఆపరేషన్ రావణ్ పోస్ట్‌ప్రొడక్షన్స్ జరుగుతున్నాయి... శశివదనే డిసెంబర్‌లో రిలీజ్ అనుకుంటున్నాం.. ప్రస్తుతం కథలు వింటున్నాను.. రెండు ప్రాజక్టులు కన్ఫర్మ్ అయ్యాయి.



# నేటి నుంచి కొత్త షెడ్యూల్



పుష్ప ది రైజ్ చిత్రంతో జాతీయ అవార్డు అందుకుని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సెన్సే షన్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే.. ఈచిత్రం సాధించిన విజయం తర్వాత బన్నీ పుష్ప2 ది రూల్ చిత్రం చేస్తున్న సంగతి విదితమే.. ఈచిత్రానికి సంబంధించిన షూటంగ్ పై తాజాగా ఒక క్లారిటీ వచ్చింది. గురువారం నుంచి ఈ సినిమాకు సంబంధించిన కొత్త షెడ్యూల్ స్టార్ట్ కానుంది.. హైదరాబాద్‌లో స్టార్ట్ అవ్వనున్న ఈ షెడ్యూల్‌లో పూర్తిస్థాయి యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ ఉంటుందని తెలిసింది..అల్లు అర్జున్ ప్రస్తుతం వరుణ్‌తేజ్, లావణ్య త్రిపాఠి వెడ్డింగ్ కోసం ఇటలీకి వెళ్లారు. పెళ్లి తర్వాత బన్నీ రిటర్న్‌కానున్నారు. ఈచిత్రంలో రష్మిక మందన్న హీరోయినగా నటించింది.. ఫాహద్ ఫజిల్, ధనంజయ, అనసూయ భరద్వాజ్, సునీల్ తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# సంక్రాంతికి రవితేజ 'ఈగిల్'



మాస్ మహారాజా రవితేజ వరుస సినిమాలతో బిజీగాఉన్నారు.. తాజా గా టైగర్ నాగేశ్వరరావు చిత్రం విడుదలైంది..కాగా వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో ఉండబోతున్నారు. ఈగిల్ చిత్రంతో ఆయన ప్రేక్షకులను అలరించటానికి రెడీ అయ్యారు.. అనుకున్న టైమ్‌కే అంటే సంక్రాం తి సందర్భంగా వచ్చే ఏడాది జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.. ఇదే విషయాన్ని మరోసారి మేకర్స్ వెల్లడించారు. కార్తీక్ ఘట్టమనేని ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈచిత్రంలోకావ్య థాపర్, నవదీప్, శ్రీనివాస అవసరాల, మధుబాల తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం అభిమానుల్లో భారీ అంచాలను నెలకొల్పుతోంది.

# వైష్ణవ్‌తేజ్, శ్రీలీల 'ఆదికేశవ'

మెగా హీరోపంజా వైష్ణవ్‌తేజ్, యువ సంచలనం శ్రీలీల జంటగా నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఆదికేశవ'.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. మ్యాడ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సితార సంస్థ నుంచి వస్తున్న చిత్రమిది.. శ్రీకర స్టూడియోస్ ఈచిత్రాన్ని సమర్పిస్తోంది.. శ్రీకాంత్ ఎన్ రెడ్డి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతునాననరు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ఆకట్టుకుని ,ఈ చిత్రంపై భారీ అంచనాలు పెంచాయి.. అలాగే జీవి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. త్వరలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. .తాజాగా చిత్ర దర్శకుడు శ్రీకాంత్ ఎన్.రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. ప్రస్తు తం క్రికెట్‌వరల్డ్ కప్ జరుగుతోంది.. ఈ వరల్డ్ కప్‌లో భారత్ వరుస విజయాలతో దూసుకుపోతోంది.. భారత్ విజేతగా నిలుస్తుందనే అంచనాలున్నాయి.. ఈ వరల్డ్‌కప్ ప్రభావం సినిమాలపై పడుతుంది.. ముఖ్యం గా భారత్ మ్యాచ్‌లు ఉన్న సమయంలో థియేటర్ల దగ్గర సందడి వాతావరణం కన్పించటం లేదు.. అందుకే నవంబర్ 10న విడుదల కావాల్సిన ఆదికేశవను నవంబర్ 24 తేదీకి వాయిదా వేయాలని నిర్ణయించామని నిర్మాత నాగవంశీ తెలిపారు.. ఈసినిమాపై చాలా నమ్మకంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ సినిమా కచ్చితంగా అందరినీ అలరిస్తుందని తెలిపారు. చిత్ర దర్శకుడు శ్రీకాంత్‌ఎన్ కూడ ఈచిత్రంపై ఎంతో నమ్మకాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ ప్రేక్షకులతోపాటు యూత్, మాస్ ఆడియెన్స్‌ను కూడా ఈసినిమా అలరిస్తుందని తెలిపారు. ఉప్పెన వంటి బ్లాక్ బస్టర్‌తో అరంగేట్రం చేసిన పంజా వైష్ణవ్ తేజ్ విభిన్న సినిమాలు, పాత్రలతోవైవిధ్యాన్ని చూపిస్తున్నారు. ఇపుడు ఆదికేశవ అనే మాస్ యాక్షన్ సినిమాతో రాబోతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత, మలయాళ నటుడు జోజు జార్జ్, అపర్ణా దాస్ ఈసినిమాతో తెలుగు సినీరంగ ప్రవేశం చేస్తున్నారు. నవీన్ మాలి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.



# నా సొంత సినిమా లాంటిది: హీరో అడివి శేష్

మా ఊరి పొలిమేర చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతున్న చిత్రం మా ఊరి పొలిమేర2.. డాక్టర్ అనిల్ విశ్వనాథ్ దర్శకుడు. సత్యం రాజేష్, కామాక్షి భాస్కర్ల , బాలాదిత్య, రాకేందు మౌళి ముఖ్యపాత్రల్లో నటించారు. ఈచిత్రానికి గౌరికృష్ణ నిర్మాత. నవంబర్ 3న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఈచిత్రాన్ని ప్రముఖ పంపిణీదారుడు వంశీ నందపాటి ప్రపంచ వ్యాప్తంగా విడుదలచేస్తున్నారు. తాజాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈవేడుకకు ప్రముఖ హీరో అడివి శేష్‌తోపాటు ప్రముఖ నిర్మాత ఎస్కేఎన్ పాల్గొన్నారు. ఈచిత్రంలో ముఖ్యపాత్రలో నటించిన దర్శకుడు కరుణకుమార్‌తో పాటు గాయకుడు పెంచలదాస్, యూనిట్ సభ్యులు హాజరయ్యారు. అడివి శేష్ మాట్లాడుతూ, నా ఫస్ట్ సక్సెస్ క్షణంకు వర్క్‌చేసిన టీం అంతా ఈ టీంలో ఉన్నారని తెలిపారు.. ముఖ్యంగా ఈచిత్ర దర్శకుడు అనిల్ నాకు మంచి



స్నేహితుడు అనిచెప్పారు.. అతి ప్రతిభ నాకు తెలుసు అని, ఈ రోజు అతను ఓ బ్లాక్‌బస్టర్ సినిమా తీసి దానికి సీక్వెల్‌గా తీయటం ఆనందంగా ఉందన్నారు.. ఇది నా సొంత సినిమా లాంటిదన్నారు.. ఈచిత్రానికి ఎంతోమంది ప్రతిభావంతులు పనిచేశారని అన్నారు.. తప్పకుండా మంచి విజయం అందుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. నిర్మాత గౌరి కృష్ణ మాట్లాడుతూ, దర్శకుడు ఈకథను ఎంతో అద్భుతంగా తీశారన్నారు. ఈసినిమా కంప్లీట్ చేయటానికి సత్యం రాకేష్ సహకారం మరువలేనిదన్నారు. సినిమా టీం అంతా ఎంతోకష్టపడి చేశారన్నారు. ఈచిత్రం ఇవాళ గ్రాండ్‌గా విడుదల కానుండటానికి కారణం వంశీ నందపాటి అన్నారు. తప్పకుండా ఘనవిజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు కామాక్షి భాస్కర్ల మాట్లాడుతూ, ఈసినిమాకు హీరోయిన్‌తో పాటు దర్శకత్వం శాఖలోపనిచేసే అవకాశం ఇచ్చినందుకు దర్శకుడు విశ్వనాథ్‌కు థాంక్స్ అన్నారు. ఈసినిమా విడుదల తర్వాత ప్రతి ఒక్కరికీ మంచి గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు..

# వేలమంది మహిళలకు ఆత్మరక్షణ విద్య



వినలేని, మాట్లాడలేని ఒక అమ్మాయిపై అత్యాచారం జరిగిందని తెలిసి విలవిల్లాడారామె. ఇటువంటివాటికి ఎందురు తిరగాలంటే ఆత్మరక్షణ విద్య ఒక్కటే సరైనదనుకున్నారు. వేలమంది మహిళలకు ఆత్మరక్షణ విద్యని అందించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా జాతీయస్థాయి పురస్కారాన్ని అందుకున్నారు రాజస్థాన్‌కు చెందిన ఆశారాణి సుమన్..

రాజస్థాన్‌లోని అల్వార్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆశారాణి హిందీ అధ్యాపకురాలు. ఆ ఒడికి సమీపంలో ఓ బదిర అమ్మాయిపై అత్యాచారం జరిగిందని తెలిసి ఎంతో బాధపడ్డారామె. 'ఆ సంఘటన నన్నుఎన్నో రోజులు వెంటాడింది. ఆడపిల్లలకు రక్షణ కల్పించడానికి నావంతు ఏదైనా చేయాలనుకున్నా' అంటారామె.

**అవగాహన....** 'ఆ అత్యాచార ఘటన తర్వాత తల్లిదండ్రులు ఆడపిల్లలని బడికి పంపడానికి భయపడేవారు. చాలామంది మాన్పించేశారు. ఇక ఇలా కాదని నేను కాలేజీలో నేర్చుకున్న ఆత్మరక్షణ కళను తిరిగి గుర్తు చేసుకున్నా సాధన చేశాను. ఈ విద్యను పిల్లలకు నేర్పుతానని పై అధికారులకు నా ఆలోచన చెప్పాను. వాళ్లు ఒప్పుకోవడంతోపాటు రాజస్థాన్ పోలీసు అకాడమీలో సెల్ఫ్‌డిఫెన్స్‌లో ట్రెనింగ్ కూడా ఇప్పించారు. అలా ఈ విద్యను మొదట 10 మందికి నేర్పించా. వారు మిగతా పిల్లలకు నేర్పేలా శిక్షణ ఇచ్చాను. ఆపద వస్తే తమని తాము, అలాగే చుట్టుపక్కలవారినెలా రక్షించుకోవాలో అవగాహనకలిగించడం మొదలుపెట్టా. ఎవరైనా దాడి చేస్తే ఎలా స్పందించాలి, ఎలా ఆత్మరక్షణ చేసుకోవాలనేది చెప్పేదాన్ని. అందరికీ నాపై భరోసా వచ్చింది. శిక్షణ తీసుకొనే పిల్లల సంఖ్య పెరిగింది దీంతోపాటు ఇంటింటికీ వెళ్లి డ్రాప్ అవుట్ అయిన పిల్లలను బడికి పంపాలని తల్లిదండ్రులకు నచ్చచెప్పే దాన్ని. దీనిపై మరింత అవగాహన పెంచడం కోసం స్థానిక అధికారుల సాయంతో వీధి నాటకాలు వేసేదాన్ని. రెండేళ్లకు విద్యార్థినులు తిరిగి బడి బాట పట్టారంటారు ఆశారాణి.

**ఆ సంఘటన....** అల్వార్‌లోని తనగాజీలో 2018లో చోటు చేసుకొన్న ఓ సంఘటన మహిళలందరినీ భయభ్రాంతులకు గురి చేసింది. ఓ వివాహితపై ఆమె భర్త ఎదుటే కొందరు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఇది నా ఆలోచనను మరింత విస్తృతమయ్యేలా చేసింది. అప్పటివరకు విద్యార్థినులకు మాత్రమే ఆత్మరక్షణ అనుకున్న నేను మహిళలకూ దీన్ని నేర్పించాలనిపించింది. గ్రామాల్లో వర్క్‌షాపులు నిర్వహించడం ప్రారంభించా. మహిళలందరినీ సమీకరించి ఆత్మరక్షణ ఎంత ముఖ్యమో చెప్పేదాన్ని. అవగాహన కలిగించడంతో



నావద్దకు శిక్షణకు రావడం ప్రారంభించారు. జిల్లాలోనే కాకుండా రాష్ట్రమంతా పర్యటించా. నావద్ద ట్రెనింగ్ తీసుకొన్న కొందరు శిక్షకులుగా మారి మరికొందరికి నేర్పేలా చేశా. బదిర, అంధ బాలికలకు కూడా ప్రత్యేక శిక్షణ నిర్వహిస్తున్నా. ఇప్పటివరకు 50వేలమందికిపైగా శిక్షణనిచ్చా. ఈ కృషికి తాజాగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయని అవార్డుతో సత్కరించి గౌరవించడంతో నా బాధ్యత మరింత పెరిగింది. అఘాయిత్యాలకు ఎదురు తిరిగి పోరాడే తత్వాన్ని అందరిలోనూ నింపడానికి ప్రయత్నిస్తున్నానంటున్న ఆశారాణి కృషి స్ఫూర్తిదాయకం. ❑

# అవి లేకపోతేనేం ..

అలంకరణ కిట్ అంతా ఉంటే కానీ మేకప్ వేసుకోవడం, తగిన జాగ్రత్తలు తీసుకోవడం సాధ్యం కాదని అనుకుంటాం. కానీ, అవి అందుబాటులో లేనప్పుడు ప్రత్యామ్నాయంగా ఇవి ఉపయోగపడతాయి.



- అలంకరణ తొలగించుకోవడానికి క్లెన్సర్ అందుబాటులో లేనప్పుడు కాసిన్ని పాలతోనూ ముఖాన్ని శుభ్రపరుచుకోవచ్చు.
- ఐలైనర్‌కి ప్రత్యామ్నాయంగా మస్కారాని వాడుకోవచ్చు. సన్నని బ్రష్‌ని మస్కారా బాటిల్‌లో ముంచి లైనర్‌గా వాడుకోవచ్చు.
- ఫౌండేషన్ లేనప్పుడు కన్సీలర్‌ను ఉపయోగించండి. హైలైటర్ అయిపోయిందా ఏం కంగారక్కర్లేదు ఐషాడోతో గీసేయండి.
- బ్లష్‌కి బదులుగా లిప్‌స్టిక్‌ని వాడొచ్చు. గులాబీ రంగుని ఎంచుకుని అక్కడక్కడా చుక్కలా పెట్టి కుచ్చుత రాస్తే సరి. చెక్కిళ్లె భలే అందంగా మెరిసిపోతాయి.
- పెర్ఫ్యూమ్ పరిమళంఎక్కువ సేపునిలిచి ఉండాలంటే ఆ ప్రాంతంలో కాసా వ్యాజలీన్ రాసి చల్లితే సరి. ❑

# గర్భాశయం ఆరోగ్యంగా ఉండాలంటే..

పునరుత్పత్తి వ్యవస్థలో గర్భాశయం ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. సంతానం కోరుకొనే తల్లులు గర్భాశయం బలంగా ఉండటానికి ఎటువంటి ఆహారం తీసుకోవాలో చూద్దాం..

- ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారం గర్భాశయాన్ని బలంగా ఉంచుతుంది. ఆహారంలోని వ్యర్థాలని బయటకు నెట్టి అంతరగత వాపులు రాకుండా చూస్తుంది.
- కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉండే కూరగాయల్ని తినాలి. ఇవి గర్భాశయంలో ఫైబ్రాయిడ్స్ ఏర్పడకుండా కాపాడతాయి.
- విటమిన్ సి ఉండే పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి బయోఫ్లేవనాయిడ్స్‌ను పెంచే గర్భాశయంలో కణుతులు ఏర్పడకుండా రక్షిస్తాయి. రోగనిరోధక శక్తినీ పెంచుతాయి.
- విటమిన్ డి, కాల్షియం అధికంగా ఉండే పాలు, పెరుగు ఉత్పత్తులను ఎక్కువగా తీసుకోవాలి. గ్రీన్‌టీ తాగినా మంచిదే.
- గుమ్మడి, అవిసె, నువ్వులు వంటి గింజలను ఉదయాన్నే తీసుకుంటే వీటిలో ఉండే ఒమేగా-3, ఫ్యాటీ ఆమ్లాలు గర్భాశయ ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. ❑



# కెంపులు, పచ్చలు అందెలలో..

దుస్తులకు తగ్గ నగలను తప్పనిసరిగా అమర్చుకుంటోందీ తరం! అందియలు మాత్రం సాదాసీదాగా ఉంటే ఏం మెచ్చుతుంది? వారికోసమే వచ్చాయీ పట్టీలు. బంగారు వర్ణంలో. పచ్చలు, కెంపులు సహా భిన్న రాళ్లు, ముత్యాలూ జోడించుకొని భలేగున్నాయి కదూ!కొన్ని పంచలోహాలతో వస్తోంటే.. మరికొన్ని వెండికే బంగారు నీరు అద్దుకొని దొరుకుతున్నాయి. వేడుకలకు సరిజోడిగా అనిపిస్తోన్న వీటిలో మీ ఎంపికేది?


















# మిర్చి పచ్చడి

మిర్చి పచ్చడే మరోలా.. రోటి పచ్చడి పేరుచెబితే చాలు మనందరికీ నోరూరుతుంది. కదూ ! వంకాయ, దోసకాయ లాంటి పచ్చళ్ళు ఇష్టంగా తింటాం. ఇక పచ్చిమిర్చి గురించి చెప్పాల్సిందేముంది. చాలా వచ్చేస్తున్నాయి. కానీ మిర్చితో చేస్తే ఆ మంట నసాళానికి అంటుతుంది. అంత ఘాటు తట్టుకోలేం. కొంచెం తగ్గాలంటే ఇలా ప్రయత్నించండి. కరివేపాకు చిక్కటి పుల్లమజ్జిగ, తాలింపు దినుసులు, నూనె ఉంటే సరిపోతుంది. కడాయిలో నూనె కొద్దిగా కాగాక పచ్చిమిర్చి వేసి వెంటనే మగ్గనీయాలి. సన్న సెగ మీద మజ్జిగను ఇంకనివ్వాలి. పొయ్యి కట్టేసి, చల్లారాక నానపెట్టిన చింతపండు, ఉప్పు, వెల్లుల్లి రెబ్బలు జతచేసిగ్రైండ్ చేసి, తాలింపు వేస్తే సరి ఘుమఘుమలాడే మజ్జిగ మిర్చి పచ్చడి సిద్ధం. మజ్జిగ మరగడం వల్ల ప్రత్యేక మైన రుచి వస్తుంది. కారం కూడా తగ్గుతుంది. ఇది అన్నం దోశ, చపాతీ, పనుగులు ఎందులోకైనా బాగుంటుంది. ❑



# వివేకంతో ఉద్వేగాల అదుపు సాధ్యం !

**ప్రశ్న** : ఒక్కోసారి తెలివైన వ్యక్తులు కూడా మూర్ఖంగా ప్రవరిస్తారనిపిస్తుంది. వివేకం నశించి పశువుల్లా ప్రవర్తిస్తారు అనడంలో సందేహం లేదు. నా స్నేహితురాలి ప్రవర్తన చూసిన తరువాత ఈ భావం కలిగింది. అంటే అందరు అనికాదు అనుకోండి. ఇది కొందరికే వర్తించినప్పటికి వారెందుకు అలా ప్రవర్తిస్తారన్నది తల బద్దలు కొట్టుకున్నా అర్థం కావడం లేదు. నాతో పాటు బిటెక్ చదివిన నా స్నేహితురాలు నెలక్రితం పెళ్ళయి పిల్లలు ఉన్న ఒక వ్యక్తితోపాటు వెళ్లిపోయింది. రెండు రోజుల తరువాత పోలీసులను కలిసి తమకు రక్షణ కల్పించమని కోరింది. తాము మేజర్లమని, తమకు ఇష్టమైనట్టుకలిసి జీవించే హక్కుఉందని పేర్కొంది. సుప్రీంకోర్టు కూడా సహజీవనం తప్పుకాదని తీర్పు చెప్పిందని వివరించింది. తాము ఎవరి హక్కులకు భంగం కలిగించడంలేదని వాదించింది. తాను ఇష్టపడిన వ్యక్తికి ఇదివరకే పెళ్ళయి పిల్లలు ఉన్న విషయం తెలిపింది. అయితే అతను తన భార్య పిల్లలకు ఎలాంటి ద్రోహం చేయరని హామీఇచ్చింది. అతని నుంచి తాను డబ్బు, సంపద, నగలు, ఇతర ప్రయోజనాలు ఆశించడంలేదని చెప్పింది. కేవలం రూపాయి ఖర్చులేని ప్రేమను మాత్రం కోరుకుంటున్నాని తెలిపింది. అతను కూడా అన్ని తెలిసే తనతో కలిసిఉన్నాడని చెప్పింది. పెళ్లయిన వ్యక్తి భార్య ఉండగా రెండవపెళ్లి చేసుకుంటే తప్పుకాని సహజీవనం చేస్తే తప్పుకాదు కదా అంటూ ప్రశ్నలు వేసింది. అయితే తన తల్లిదండ్రులు తమ స్వేచ్ఛకు భంగం కలిగించడానికి చూస్తున్నారని, ఆయన ప్రాణానికి హాని తలపెట్టారని ఫిర్యాదులో పేర్కొన్నది. కాబట్టి తమ స్వేచ్ఛ, ప్రాణం, హక్కులకు రక్షణకల్పించాలని కోరింది. తమకు తన తండ్రి, తల్లి అన్న, వదిన మేనమామ తదితరుల నుంచి హాని ఉందని తెలిపింది. దీనితో పోలీసులు ఇరు వర్గాల వారిని అంటే నా స్నేహితులరాలు, ఆమె ప్రియుని భార్య కుటుంబసభ్యులను స్టేషన్‌కు పిలిపించారు. అందరితో మాట్లాడి గొడవలు పడకుండా ఉండమని చెప్పి పంపారు. కొద్ది రోజుల తరువాత నిర్ణయం తీసుకుందామని చెప్పి ఆమెను తల్లితండ్రులతో ఇంటికి పంపారు. అయితే నేను రహస్యంగా ఆమె ప్రియునితో మాట్లాడితే కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలు బయటపెట్టారు. ఆమె తన భార్యతో కలిసి చదువుకున్నదని, ఆ చనువుతో అప్పుడప్పుడు తమ ఇంటికి వస్తుంటుందని తెలిపారు. ఆమె తనను బలవంతం చేసి లొంగదీసుకున్నదని చెప్పారు. తాను కాదంటే ఆత్మహత్య చేసుకుంటానని, చేసుకునే ముందు తమ పేరు రాసిపెట్టి ప్రాణాలు విడుస్తానని బ్లాక్‌మెయిల్ చేసిందని తెలిపారు. ఆమె మనసు ఎలాగైనా మార్చి తననుకూడా ఈ సమస్యనుంచి బయటవేయమని కోరారు. నా స్నేహితురాలి వయస్సు 25 ఏళ్ళు. ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నది. చాలా స్టైలుగా ఉంటుంది. అత్యాధునికంగా కనిపిస్తుంది. మేకప్ లేకుండా ఎప్పుడూ బయటికి రాదు. జీవితంలో ఎంతో ఉన్నతి సాధించాలని అంటుంటుంది. ఎప్పటికైనా కోట్లు ఉన్న కంపెనీ సిఇఒ కావాలన్నదే లక్ష్యం అంటుంది. అంత ఉన్నతమైన లక్ష్యం ఉన్న ఆమె ఎందుకు ఇలా దిగజారి ప్రవర్తిస్తున్నదో అర్థం కావడం లేదు. ఆమెను మార్చడానికి వీలవుతుందా? ఉంటే మార్గం చెప్పండి.

- ఒక సోదరి, బెంగళూరు.



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు



**జవాబు** : అమ్మా మీరు చాల మంచి ప్రశ్నవేశారు. కొందరు ఎందుకు వివేక రహితంగా దిగజారి ప్రవర్తిస్తారు అన్నది అనేక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. అయితే అన్నింటి కంటే మనసు ముఖ్యం అలాగే మనసును ప్రభావితం చేసే హార్మోన్లు ప్రభావం కీలకం అలాగే దృక్పథం విలువలు ప్రధానం. కొన్ని పరిస్థితుల వల్ల మనుషులు కోర్కెలకు లొంగి పోతుంటారు. విలువలపై ఉద్వేగాలు విజయం సాధిస్తాయి. ఆదశలో మనిషికి పశువులకు తేడా లేకుండా పోతుంది. పశువులు జంతువులు ఇతర ప్రాణుల లక్షణాలు, మనషుల లక్షణాలకు సారూప్రత ఉంది. వాటిలాగే మనకు ఆకలి, దప్పిక, భయము, జాగ్రత్తలు ఉంటాయి. ఇతర జీవరాశులకు లేని బుద్ధి, వివేకం మనుషులకు ఉంటుంది. అది పెంపకం, పరిసరాలు, పరిస్థితులను బట్టి అభివృద్ధి చెందుతుంది. కొందరు భావించినట్టు చట్టాలు, కోర్టు తీర్పుల వల్ల ఇలా జరుగుతుందని భావించడం కూడ పొరపాటు. అలాగే మీడియా ప్రభావం వల్ల యువత చెడిపోతున్నారని చెప్పడం కూడా సహేతుకం కాదు. అలా అని నాటి ప్రభావాన్ని కాదన లేము బలహీనమైన మనసు లేదు ఉద్వేగ లోపాలు ఉన్నవారి మీద చట్టాలు, మీడియా ప్రేరకాలుగా పనిచేయవచ్చు. ఇది మరింత అర్థం కావాలంటే రామాయణంలో శూర్పణఖ ప్రవర్తన చూస్తే అర్థం అవుతుంది. ఆ రోజుల్లో ఇలాంటి చట్టాలు, మీడియా లేకపోయినా ఆమె ఎలా ప్రవర్తించిందో మనకు తెలుసు అలాగే తపోనిష్ఠా గరిష్టుడైన ఆమె అన్న రావణుడు సీతను అపహరించి సర్వనాశనం అయ్యాడు. కాబట్టి అప్పటికి ఇప్పటికి ఆలోచనలు, హార్మోన్లు మనిషిని పాడుచేస్తామయన్నది అర్థం అవుతుంది. పశువులు ఎదకు వచ్చినపుడు పగ్గాలు తెంచుకుని పారిపోతాయి. అంటే హార్మోన్ల ప్రభావం ఎలా ఉంటుందో అర్థం చేసుకోండి. కాబట్టి మీ స్నేహితురాలు విపరీతకోర్కెలు, ఉద్వేగ లోపాలవల్ల అలా ప్రవర్తిస్తున్నదన్న విషయం అర్థం చేసుకోండి. ఆమెలో వివేకం పెంచగలిగితే ఆలోచనలను అదుపుచేయవచ్చు. కాబట్టి సైకాలజిస్టును కలిసికౌన్సెలింగ్ చేయిస్తే ఆమెలో తప్పక మార్పు వస్తుంది. ఇంకేదైనా శృంగార పరమైన రుగ్మతలు ఉంటే చికిత్స అవసరం కావచ్చు.❑

వ్యథ

# నేనందంగా లేనా?



**భగవంతుడు అందగాడే.** వర్ణింపాలని అందం ఆయనది. సాయిబాబా అందగాడే. కాని ఎవరు అనగలరు? నేను చాలా అందంగా ఉన్నాను కదూ! అన్నారు సాయి ఒకసారి రేగేతో, ఆయనవి అనేక అనుభవాలున్నాయి సాయితో.

బివి నరసింహస్వామి గారితో తనకు 1915 'రామనవమి నాడు కలిగిన అనుభవాలను ఒకటి, రెండు వివరించారు.

సామాన్యంగా భక్తులు సాయినాథునకు దక్షిణ సమర్పిస్తారు. వస్త్రాలను సమర్పిస్తారు. గ్రంథాలను సమర్పిస్తారు. సాయికి ఇష్టమైతే వస్త్రాలను గాని, ధనాన్నిగాని తనకు ఇవ్వని వారికి కూడా ఇస్తారు. అదే మహా ప్రసాదం.

1915 శ్రీరామనవమి మార్చి 25వ తేదీన జరిగింది. రేగే తన ఊరి నుంచి వస్తే ఒక జర్నీ పట్టు శాలువ కొన్నాడు సాయికి సమర్పించాలని అది 5 అడుగుల చతరస్రాకారంగా 8 అం.జరీ అంచుతో నాజాకుగా ఉన్నది. దానిని మడత పెట్టగాఅది 6 అంగ. ఇన్ టూ 6 అం. ఇన్ టూ 1 అం. అంత అయినది. గుప్పెట్లో ఇమిడి పోయేటంత నాజాకుగా ఉన్నది. దానిని సాయియే ధరించాలని ఆయన ఆకాంక్ష. అలా ధరిస్తే తన ప్రేమను సాయి గుర్తించినట్లుగా ఉంటుంది అనుకున్నాడు. ఆనాడు ఎందరో వస్త్రాలను సాయికి సమర్పించుకున్నారు. రేగే తాను తెచ్చిన శాలువను సాయికి కప్పకుండా, ఎవరికి కనిపించకుండా, సాయి కూర్చునే గద్దె కింద పెట్టాడు. దీనిని సాయి ఎప్పు చూచేటట్లు? ఎప్పు ధరించేటట్లు? అనే ఆలోచనే రేగేకు రాలేదు. సాయి తన కానుకను ధరించి స్వీకరించాలి. అదే అతని ప్రగాఢ కోరిక. భక్తులందరూ సమర్పించిన వస్త్రాలను సాయి తిరిగి వారికే ఇచ్చి వేసాడు. బాబా లేచి నిలబడి పరుపును (గద్దెను) దులపండి అని అజ్ఞాపించాడు. ఆ పరుపు కింద పొట్లాం కనపడింది. దానిని సాయి తీసుకొని ఇది ఎవరిది? దీనిని ఎవ్వరకీ ఇవ్వను. ఇది నాది అని భుజాలపై కప్పుకున్నాడు శాలువను. రేగే వంక చూచి దీనిని కప్పుకుంటే నేను అందంగా ఉన్నాను కదూ అని అడిగారు. భగవంతుని అందాన్ని ఇనుమడింపచేసేది భక్తుల ప్రేమయే. ఈ సంఘటన చాలు -భక్తుని ప్రేమను సాయి ఎలా గౌరవిస్తాడో? ఆ మార్చి 25 సంఘటనవలె, సాయి ప్రేమను మనం పొందుదుము గాకా !



- యం.పి.సాయినాథ్


ఆధ్యాత్మికం

# వాంఖడేలో ఘనంగా సచిన్ విగ్రహావిష్కరణ

### హాజరైన సిఎం ఏక్‌నాథ్‌షిండే, శరద్‌పవార్, జైషా



**ముంబై:** భారత క్రికెటర్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. ముంబైలోని వాంఖేడే స్టేడియంలో సచిన్‌టెండూల్కలర్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, బిసిసిఐ సెక్రటరీ జైషా, బిసిసిఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, ఎన్‌సిపి ఛీఫ్ శరద్‌పవార్, ఎంసిఏ అధ్యక్షులు అమోల్ కాలేలు హాజరయ్యారు. అలాగే సచిన్ టెండూల్కర్ భార్య అంజలి, కూతురు సారా కూడా ఈప్రత్యేక కార్యక్రమానికి వచ్చారు. సచిన్ హోమ్‌గ్రౌండ్స్‌లో ఆయన విగ్రహం ఏర్పాటు చేయడంపై అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సచిన్ తన అద్భుతమైన కెరీర్లో ఎక్కువ క్రికెట్‌ను వాంఖడేలోనే ఆడారు. 2011 ప్రపంచకప్ టైటిల్‌ను కూడా ఇదే గ్రౌండ్‌లో చేతబట్టారు. అంతర్జాతీయ క్రికెట్‌లో వంద సెంచరీలు చేసిన తొలి ఏకైక ప్లేయర్ గుర్తింపు పొందిన సచిన్ టెండూల్కర్ 1989లో 16ఏళ్ల వయస్సులో టీమిండియా తరపున అంతర్జాతీయ క్రికెట్‌కు అరగ్రేటం చేశారు. 24ఏళ్లపాటు భారత్‌కు ఎన్నో విజయాలను అందించి లెక్కకు మించిన రికార్డులు సాధించాడు. 2013లో ఆయన అంతర్జాతీయ క్రికెట్ నుంచి సచిన్ రిటైర్మెంట్ అయ్యారు.



**నా మొదటిరంజీ మ్యాచ్ ఇక్కడే ఆడా : సచిన్**

విగ్రహావిష్కరణ సందర్భంగా సచిన్ మాట్లాడుతూ వాంఖేడే స్టేడియంలో నావిగ్రహం నిర్మించడం పెద్దవిషయం.దీనిపై నేను చాలా సంతోషంగా ఉన్నాను.1988లో ఒక్కడే నామొదటిరంజీ మ్యాచ్ ఆడాను. నేను ప్రొఫెషనల్ ప్లేయర్‌గా మారడానికి ముందు ఇక్కడే కోచ్ అచ్రేకర్ సార్‌నన్ను మందలించారు. ఆతర్వాత ఇక్కడినుంచే నాకంటూ ఓగుర్తింపు తెచుకోగలిగాను. ఇది నాకు చాలా ప్రత్యేక మైన ప్రదేశం. ఈస్థలంతో నాకు చాలా జ్ఞాపకాలు ఉన్నాయనిసచిన్ పేర్కొన్నారు.

# న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన దక్షిణాఫ్రికా

### 190 పరుగుల తేడాతో ఘనవిజయం

### పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలోకి దూసుకెళ్లిన సౌతాఫ్రికా




**పూణే:** వన్డేప్రంచకప్‌లో దక్షిణాఫ్రికా జైత్రయాత్ర కొనసాగుతుంది. పూణేవేదికగా బుధవారం న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 190 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 50ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 357 పరుగులు చేసింది. ఈభారీలక్ష్య చేధనలో సఫారీల దాటికి కివీస్ కనీస ప్రతిఘటన చూడా చేయకుండా 35.3 ఓవర్లలో 167 పరుగులకే కుప్పకూలింది. గ్లెన్ ఫిలిప్స్ (60: 50బంతుల్లోన్ల 4ఫోర్లు, 4సిక్సులు)ఒక్కడే పోరాడాడు. విల్‌యంగ్ (33), డారిల్ మిచెల్ (24) పరగులు చేశాడు. మిగతా ప్లేయర్లు సింగిల్ డిజిట్ స్కోర్‌కే పరిమితమయ్యారు. డేవాన్ కాన్వే (2), రచిన్ రవీంద్ర (9), టామ్ లేథమ్ (4), మిచెల్ శాంట్నర్ (7), జేమ్స్ నీషమ్ (0) తీవ్ర నిరాశపర్చారు. సౌతాఫ్రికా బౌలర్లలో కేశవ్ మహారాజ్ 4, మార్కో జాన్సన్ 3, గెరాల్డ్ కోయెట్జీ 2, కగిసో రబాడ ఒక వికెట్ పడగొట్టారు. ఈభారీ విజయంతో సౌతాఫ్రికా పాయింట్ల పట్టికలో భారత్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానంలోకి దూసుకెళ్ళింది. సౌతాఫ్రికా బ్యాటర్లలో ఓపెనర్ క్వింటన్ డికాక్ (114: 116 బంతుల్లో 10ఫోర్లు, 3సిక్సులు) మరో సారిచెలరేగాడు.

ఈప్రపంచకప్‌లో అతడికిది నాలుగో సెంచరీ. వాండర్ డసెన్ (133: 118 బంతుల్లో 9ఫోర్లు, 5సిక్సులు)కూడా సెంచరీ చేశాడు. ఓపెనర్ తెంబా బావుమా (24) పరుగులు చేయగా ..చివర్లో డేవిడ్ మిల్లర్ (53: 30బంతుల్లో 2ఫోర్లు, 4సిక్స్‌లు )మెరుపు ఇన్నింగ్ ఆడి ఆఫ్ సెంచరీ సాధించాడు. కివీస్ బౌలర్లలో టీమ్ సౌథీ 2, ట్రెంట్ బౌల్ట, నీషమ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

# ఆల్ ఇండియా సబ్ జూనియర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్



బ్యాట్‌మెంటన్ ఆడుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు

**విజయవాడ, నవంబర్ 1, ప్రభాతువార్త:** విజయ వాడ దండముడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడి యంలో యోనెక్స్ సన్‌రైజ్ ఆల్ ఇండియా సబ్ జూనియర్స్ బ్యాడ్‌మింటన్ టోర్నమెంట్‌ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి లాం చనంగా బుధవారం ప్రారంభించారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలరోజుల పాటు క్రీడాసంబరాలు జరగనున్నా యన్నారు. అందులో భాగంగా నవంబర్ 1 నుండి 8వ తేదీ వరకు జరిగే యోనెక్స్ సన్‌రైజ్ ఆల్ ఇండియా టోర్నమెంట్‌లో పలురాష్ట్రాల నుండి అనేక మంది క్రీడాకారులకు అన్ని సదుపాయాలతో పూర్తి ఏర్పాట్లు చేశామని ఈ టోర్నమెంటకి 3200ల క్రడాకారులు పాల్గొనడం ఆనందంగా వుందన్నారు. మా ప్రభుత్వం వచ్చినప్పటి నుండి క్రీడలకి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఇటువంటి క్రీడల పోటీల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికి తీయవచ్చునన్నారు. జాతీయ సాయిలో పథకాలు సాదించవచ్చునన్నారు. అనంతరం బ్యాట్‌మింటన్ రాష్ట్ర అధ్యక్షుడు ద్వారకనాద్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో క్రీడారంగ అభివృద్దిలో ముందుకు వెళ్తుందన్నారు. ఎప్పుడు ఆసోసియేషన్ మాత్రమే క్రీడా పోటీలు నిర్వహిస్తుందని, ఈ సారి నేరుగా ప్రభుత్వమే క్రీడా పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందంగా వుందన్నారు. రానున్న రోజులలో ఏపి దేశంలోనే తోలి స్ధానంలో నిలుస్తుందన్నారు. వెసిపి ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసు, మల్లాదివిష్ణు'లు మాట్లాడుతూ దేశం, ప్రపంచంలో జరిగే క్రీడల్లో మన దేశం, మన రాష్ట్రం సాధించిన మేడల్స్ క్రీడాకారుల అభివృద్ధికి మన రాష్ట్రం ఎంత కృషి చేస్తుందో అర్ధమౌతోందన్నారు. కార్యక్రమంలో దేవినేని అవినాష్, పరస శ్రీనివాసు, ఎం.వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




న్యూఢిల్లీలో ఆసియా పారా ఒలింపిక్ విజేతలతో బుధవారం ప్రధాని మోడీ

# కెనడాలో సత్తాచాటిన తెలుగు తేజాలు

**హైదరాబాద్,నవంబర్ 1,ప్రభాతవార్త:** కెనడా దేశంలోని కాల్గరీలో గతనెల 16నుంచి 22వరకు జరిగిన ప్రపంచ కరాటే కిక్‌బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో తెలుగు రాష్ట్రాలకు చెందిన యువత సత్తాచాటారు. భూపతిరాజు, అన్మిష్‌వర్మ బంగారు పథకం కైవసం చేసుకోగా నగరానికి చెందిన భవ్య, అక్షర, శ్రీవాత్స వలు రజక పథకాలు సాధించి తమ ప్రతిభ చాటారు. టోర్నిముగించుకుని హైదరాబాద్ వచ్చిన అనంతరం బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అన్మిష్‌వర్మ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలోదేశకీర్తిని చాటడం, కెనడా వేదికగా భారత జెండాను రెపరెపలాడేలా చేసినందుకు ఎన లేని సంతోషంగా ఉందన్నారు. తల్లిదండ్రుల సహకారం, ప్రోత్సాహంతోనే ఈవిజయాలు సాధించగలిగామని ఇంటర్ చదువుతున్న విద్యార్థిని భవ్య అన్నారు.

# నేడు శ్రీలంకతో భారత్ ఢీ

### మధ్యాహ్నం 2గంటలకు మ్యాచ్ ప్రారంభం

**ముంబై:** ప్రపంచకప్‌లో రోహిత్‌సేన జైత్రయాత్ర కొనసాగుతుంది. ఇప్పటివరకు ఆడిన 6మ్యాచ్‌లలో అన్నింటిని విజయాలు సాధించిన భారతజట్టు ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్థాన్ ,పాకిస్థాన్ ,బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఇంగ్లాండ్ జట్లను ఓడించి ఇప్పుడు లంకపై పోరుకు సిద్ధమైంది. మరోవైపు అఫ్ఘనిస్థాన్‌పై ఓడిన శ్రీలంక జట్టు మళ్ళీ గెలుపు బాట పట్టేందుకు యత్నిస్తుంది. ముంబైలోని వాంఖేడే స్టేడియంలో గురువారం మధ్యాహ్నం 2గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. కాగా 2011 వరల్డ్‌కప్‌లో ఇదే మైదానంలో శ్రీలంక జట్టును ఓడిచిన వరల్డ్‌కప్ గెలుచుకుంది. అయితే లంక జట్టు 12ఏళ్ల క్రితం ఉన్నంత పటిష్టంగా ఇప్పుడు లేదు. అందుకే ఈ మ్యాచ్‌లోనూ టీంఇండియా ఫేవరేట్‌గా బరిలోకి దిగనుంది.

# వాణిజ్యం

# రికార్డుస్థాయిలో యుపిఐ పేమెంట్స్..

**న్యూఢిల్లీ, నవంబరు 1:** భారత దేశంలో డిజిటల్ చెల్లింపుల విధానాన్ని యుపిఐ పూర్తిగా మార్చేసింది. మారుమూల ప్రాంతాల్లో కూడా ప్రజలకు ఈ సాంకేతికత అత్యంత చేరువ అయింది. దీంతో చాలా మంది భౌతిక కరెన్సీ వినియోగానికి దూరమవుతున్నారు. అక్టోబరు నెలలో దేశవ్యాప్తంగా మొత్తం 1,141 కోట్ల యుపిఐ ట్రాన్సాక్షన్లు జరిగాయనివెల్లడైంది. వీటిద్వారా మొత్తంగా రూ.17.16 లక్షల కోట్ల విలువైన డబ్బు చేతులు మారిందని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. యుపిఐ చెల్లింపుల సంఖ్య 1,000 కోట్లను దాటడం ఇది వరుసగా మూడో నెల. సెప్టెంబరులో 1,056 కోట్ల ట్రాన్సాక్షన్ల ద్వారా రూ.15.8 లక్షల కోట్లు చేతులు మారగా, ఆగస్టులో 1,024 కోట్ల ట్రాన్సాక్షన్ల ద్వారా రూ.15.18 లక్షల కోట్ల విలువైన చెల్లింపులు దేశంలో జరిగాయి. వ్యాపారులు, కస్టమర్ల స్థాయిల్లో పెరిగిన డిజిటల్ స్వీకరణ కారణంగా యుపిఐ విలువ, వాల్యూమ్‌లు గరిష్ట స్థాయిలకు చేరుకున్నాయి. థర్డ్-పార్టీ యుపిఐ-ఆధారిత చెల్లింపు యాప్‌లు అందిస్తున్న రివార్డులు, ప్రోత్సాహకాల ప్రోగ్రామ్‌లు యుపిఐ ద్వారా మరిన్ని లావాదేవీలను చేయించేలా ఫిన్‌టెక్ కంపెనీలు ప్రోత్సహిస్తున్నాయి. 2023లో యుపిఐ ప్లాట్ ఫారమ్ మొత్తం 8,376కోట్ల లావాదేవీలను రూ.139 లక్షల కోట్లతో ప్రాసెస్ చేసింది. ఎన్‌పిసిఐ ఒక నెలలో దాదాపు 30 బిలియన్ల లావాదేవీలు లేదా రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో రోజుకు ఒక బిలియన్ లావాదేవీలను నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2027 నాటికి యుపిఐ లావాదేవీలు రోజుకు 100 కోట్ల లావాదేవీల మార్కును చేరుకోవచ్చని ఒక నివేదిక వెల్లడించింది. ఇది యుపిఐని రిటైల్ డిజిటల్ చెల్లింపుల ల్యాండ్ స్కేప్‌లో ఆధిపత్యం చెలాయించేలా చేస్తుందని తెలుస్తోంది.




# ప్రత్యక్ష విదేశీ 'లిస్టింగ్'కు ప్రభుత్వం ఆమోదం

**న్యూఢిల్లీ, నవంబరు 1:** భారత కంపెనీలు విదేశీ ఎక్చేంజీల్లో ప్రత్యక్షంగా లిస్ట్ కావడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించింది. కొన్ని షరతులకు లోబడి అనుమతులు ఇస్తున్నట్లు నోటిఫికేషన్ జారీచేసింది. ఈ మేరకు కంపెనీల చట్టం 2020లో మార్పులు చేసినట్లు తెలిపింది. 2023 అక్టోబరు 30 నుంచి ఇవి అమల్లోకి వచ్చినట్లు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

ప్రస్తుతం దేశీయ కంపెనీలు 'అమెరికన్ డిపాజిటరీ రిసీట్స్', 'గ్లోబల్ డిపాజిటరీ రిసీట్స్' ద్వారా విదేశీ ఎక్చేంజీల్లో లిస్ట్ అవుతున్నాయి. అయితే విదేశీ ఎక్చేంజీల్లో దేశీయ కంపెనీల లిస్టింగ్‌కు సంబంధించిన నియమ నిబంధనలను ప్రభుత్వం ఇంకా నోటిఫై చేయాల్సి ఉంది.




లిస్టింగ్‌కు సంబంధించిన నిబంధనల రూపకల్పనతో పాటు అర్హత ప్రమాణాలు ఇతరత్రా అంశాలపై మంత్రిత్వ శాఖ కసరత్తు చేస్తోందని అక్టోబరు 18న ఓ సీనియర్ ప్రభుత్వాధికారి వెల్లడించారు. అలాగే ప్రపంచ మార్కెట్ల నుంచి మూలధనాన్ని సమకూర్చుకునేలా దేశీయ కంపెనీలు విదేశీ ఎక్చేంజీల్లో నేరుగా లిస్ట్ అయ్యేందుకు అనుమతివ్వాలనినిర్ణయించినట్లు జులై 28న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. వాస్తవానికి కేంద్రం ఈఅంశాన్ని 2020లో కొవిడ్ ఉపశమన చర్యల్లో భాగంగా ప్రకటించింది. అహ్మదాబాద్ గిఫ్ట్ సిటీలోని 'ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్'లో లిస్ట్ అయ్యేందుకు దేశీయ కంపెనీలను తొలుత అనుమతించాలనేది ప్రణాళిక అని జులై 28న ఓ సీనియర్ ప్రభుత్వాధికారి తెలిపారు. తర్వాత నిర్దేశిత 8 నుంచి 9 విదేశీ పరిధుల్లో లిస్ట్ అయ్యేందుకు ఆమోదం తెలిపాలని యోచించినట్లు పేర్కొన్నారు. విదేశీ లిస్టింగ్‌కు సంబంధించి పటిష్టమైన అక్రమ నగదు చలామణి నియంత్రణలతో కూడిన ఫ్రేమ్‌వర్క్‌ను సెబి గతంలోనేప్రతిపాదించింది. ఎన్‌వైఎస్ఇ, నాస్డాక్, ఎల్ఎస్ఇ, హాంకాంగ్, జపాన్, దక్షిణ కొరియా, ఫ్రాన్స్, జర్మనీ, స్విట్జర్లాండ్, కెనడాలో లిస్టింగ్‌ను సెబి సిఫార్సు చేసింది.


# అంబుజా సిమెంట్స్ లాభం రూ.729.96 కోట్లు

**ముంబై, నవంబరు 1:** సిమెంట్ వ్యాపారంలో అదానీ గ్రూప్ ప్రవేశించిన విషయం విదితమే. ఈ క్రమంలో కంపెనీ తాను కొనుగోలుచేసిన అంబుజా సిమెంట్స్ లాభాలు భారీగా పెరిగాయి. అదానీకి చెందిన అంబుజా సిమెంట్స్ రెండవ త్రైమాసికంలో ఏకంగా రూ.729.96కోట్ల నికర లాభాన్ని నమోదుచేసింది. ఈ క్రమంలో కంపెనీలాభం యేడాది ప్రాతిపదికన 750.99 శాతం పెరిగింది. గత యేడాది ఇదే కాలంలో కంపెనీ నికర లాభం రూ.93.18 కోట్లనుంచి 9 రెట్లు పెరగడం విశేషం.సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.7,423.95 కోట్లుగా నివేదించబడింది. ప్రధానంగా ఆదాయాలు పెరగడంతో పాటు ఖర్చులను తగ్గించుకోవడం బలమైన లాభాలకు కారణంగా నిలిచింది. ప్రీమియం సిమెంట్ ఉత్పత్తులకు బలమైన డిమాండ్‌తో పాటు కార్యాచరణ నైపుణ్యం, సరఫరా గొలుసు నిర్వహణ, సేల్స్ అండ్ మార్కెటింగ్ ఎక్సలెన్స్ వ్యాపార పనితీరును మెరుగుపరచడంలో కీలకంగా నిలిచాయని అంబుజా సిమెంట్స్, హోల్ టైమ్ డైరెక్టర్ అండ్ సిఇఒ అజయ్ కపూర్ పేర్కొన్నారు. ప్రస్తుతం కంపెనీ దేశవ్యాప్తంగా కొత్త ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేసే పనిలో నిమగ్నమై ఉంది. కంపెనీ తన కమ్యూనిటీలకు ప్రయోజనం చేకూర్చడానికి, కార్బన్ పాదముద్రను తగ్గించడానికి స్థిరంగా చర్యలు తీసుకుంటోంది.



# నెలలో 10 రోజులు ఆఫీసుకు రావాల్సిందే: ఇన్ఫోసిస్

**ముంబై, నవంబరు 1:** దేశంలోని అగ్ర ఐటి సేవల కంపెనీగా కొనసాగుతున్న ఇన్ఫోసిస్ తాజాగా కీలక ప్రకటన చేసింది. కంపెనీలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ ఆఫర్‌ను రద్దు చేయడం చాలా మంది టెక్కీలకు నిరాశకు గురిచేస్తోంది. ఎంట్రీ నుంచి మిడిల్ లెవెల్ ఉద్యోగులు నెలలో 10 రోజుల పాటు తప్పకుండా ఆఫీసుల నుంచి పనిచేయాల్సి ఉంటుందని కంపెనీ ప్రకటించింది. ఉద్యోగులను తిరిగి ఆఫీసులకు తీసుకొచ్చే క్రమంలో కంపెనీ హైబ్రిడ్ విధానంలోకి ప్రవేశించిందని తెలుస్తోంది. ఇన్ఫోసిస్‌లోని వైస్ ప్రెసిడెంట్‌లలో ఒకరు ఎంపిక చేసిన వర్టికల్స్‌లోని ఉద్యోగులను, ప్రత్యేకంగా బ్యాండ్ 5, 6లోని ఉద్యోగులను నెలకు కనీసం 10 రోజులు ఆఫీసుల నుంచి పని చేయాలని కోరారు. నవంబరు 20, 2023 నుంచి ఈ విధానాన్ని కంపెనీ అమలు చేయాలని చేస్తోంది. ప్రస్తుతం ఐటి సేవల రంగంలో వ్యాపారం చేస్తున్న కంపెనీలను తాజాగా ఇన్ఫోసిస్ ఫాలో అవుతుంది. దిగ్గజ కంపెనీలైన విప్రో, క్యాప్‌జెమిని, ఎల్‌టిమైండ్‌ట్రీ, టిసిఎస్ వంటి కంపెనీలు ఇప్పటికే ఉద్యోగులను క్రమపద్ధతిలో కార్యాలయానికి తిరిగి వచ్చేలా ప్రోత్సహిస్తున్నాయి. అతిపెద్ద టెక్ కంపెనీగా ఉన్న టిసిఎస్‌ఏకంగా వారంలో 5రోజుల పాటు ఉద్యోగులు ఆఫీసుల నుంచి పనిచేయాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈ క్రమంలోనే రెండవ అతిపెద్ద టెక్ కంపెనీ ఇన్ఫోసిస్ ఇదే బాటను ఎంచుకుంది.




# క్షీణించిన స్టాక్ సూచీలు

**ముంబై, నవంబరు 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిసాయి. వడ్డీ రేట్ల పెంపుపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ బుధవారం రాత్రి తమ నిర్ణయాన్ని వెల్లడించే క్రమంలో సూచీలు అప్రమత్తంగా వ్యవహారించాయి. చివరికి సెన్సెక్స్ 283.60 పాయింట్లు క్షీణించి 63,591.33 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 90.45 పాయింట్లు నష్టపోయి 18,989.15 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, టాటాస్టీల్, నెస్లే ఇండియా, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్, ఎన్‌టిపిసి, ఎల్అండ్‌టి, ఇన్ఫోసిస్, యాక్సిస్‌బ్యాంకు, టిసిఎస్, కోటక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




# జిఎస్‌టి వసూళ్లు రూ.1.72 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, నవంబరు 1:** దేశంలో మరోసారి జిఎస్‌టి వసూళ్లు భారీగా నమోదయ్యాయి. అక్టోబరు నెలకుగాను రూ.1.72 లక్షల కోట్లు వసూలయ్యాయి. జిఎస్‌టి అమల్లోకి వచ్చిన తర్వాత ఈ యేడాది ఏప్రిల్‌లో నమోదైన 1.87 లక్షల కోట్లు అత్యధికం కాగా, తాజా వసూళ్లు రెండో అత్యధికంగా నిలిచాయి. గతేడాది రూ.1.66 లక్షల కోట్లతో పోలిస్తే వసూళ్లు 13 శాతం మేర పెరిగాయి. అక్టోబరు నెల మొత్తం వసూళ్లలో సిజిఎస్‌టి రూపంలో 30,062 కోట్లు, ఎస్‌జిఎస్‌టి రూ.38,171 కోట్లు సమకూరినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఐజిఎస్‌టి రూపంలో రూ.91,315 కోట్లు రాగా, రూ.12,456 కోట్లు సెస్సుల రూపంలో వచ్చినట్లు వెల్లడించింది. ఐజిఎస్‌టి సెటిల్‌మెంట్ అనంతరం అక్టోబర్ నెలకు కేంద్రానికి రూ.72,934 కోట్లు, రాష్ట్రాలకు రూ.74,785 కోట్ల ఆదాయం సమకూరినట్లు పేర్కొంది. జిఎస్‌టి వసూళ్లలో తెలుగు రాష్ట్రాలైన ఎపి, తెలంగాణ రెండంకెల వృద్ధిని నమోదు చేశాయి. గతేడాది ఇదే సమయంలో తెలంగాణ సిజిఎస్‌టి వసూళ్లు రూ.9,538 కోట్లు కాగా, ఈ యేడాది రూ.11,377 కోట్లకు పెరిగాయి. అంటే 19 శాతం వృద్ధి నమోదైంది. సెటిల్‌మెంట్ అనంతరం రూ.23,478కోట్లు ఆదాయం వచ్చింది. ఆంధ్రప్రదేశ్ వసూళ్లు రూ.7,347 కోట్ల నుంచి 11శాతం వృద్ధితో రూ.8,1217 కోట్లకు పెరిగాయి. సెటిల్‌మెంట్ అనంతరం రూ.18,488కోట్లు ఆదాయం సమకూరింది. సెటిల్‌మెంట్ అనంతరం మహారాష్ట్రకు అత్యధికంగా రూ.84,712కోట్ల ఆదాయం వచ్చింది.




# కమర్షియల్ గ్యాస్ ధరలు పెంపు

**ముంబై, నవంబరు 1:** ప్రతి నెల మొదటి తారీఖున దేశంలోని చమురు కంపెనీలు తమ గ్యాస్ ధరలను మారుస్తుంటాయి. ఈ క్రమంలో బుధవారం వినియోగదారులపై కంపెనీలు ధరల బాంబును పేల్చాయి.



నవంబర్ నెలలో దీపావళికి ముందరే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను రూ.103 పెంచుతున్నట్లు కంపెనీలు ప్రకటించాయి. అయితే పెంచిన ధరలు నవంబర్ 1, 2023 నుంచి అమల్లోకి వచ్చాయి. దేశంలోని వివిధ నగరాల్లో మారిన కమర్షియల్ సిలిండర్ ధరలను పరిశీలిస్తే, రాజధాని ఢిల్లీలో రూ.1,833గా ఉండగా, గతంలో ఇది రూ.1,731గా ఉంది. అలాగే ముంబైలో రూ.1,684 నుంచి రూ.1,785.50కి పెరిగింది. కోల్‌కతాలో రూ.1,839.50 నుంచి రూ.1,943కి, చెన్నైలో రూ.1,999.50కు చేరుకున్నాయి. ఇక హైదరాబాద్‌లో తాజా ధరలను పరిశీలిస్తే, రూ.2,053.50 వద్ద విక్రయాలు కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో గృహ వినియోగదారులు ఉపయోగించే 14.2 కేజీల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధరలను చమురు కంపెనీలు ఎలాంటి మార్పు లేకుండా కొనసాగిస్తున్నాయి. వాస్తవానికి దేశంలో అనేక రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడిన వేళ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత నెలలో వీటి ధరలను భారీగా తగ్గించాయి. అయితే ఎన్నికల తర్వాత మళ్లీ రేట్లను పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.